






బంతి బంతికీ.. బెట్టింగ్

రేటింగ్ ప్రకారం పందేలు..

మ్యాచ్ ప్రారంభం కాకముందే బాగా ఆడే టీమ్‌లను బట్టి బెట్టింగ్ యాప్‌ల్లో రేటింగ్ పెడతారు. యాప్‌లో చూపించే రేటింగ్ ప్రకారం పందేలు కాస్తారు. ఒక ఓవర్‌లో ఇన్ని పరు గులు తీయలేరు.. తీస్తారు, ఫలానా బ్యాట్స్‌మన్ ఎన్ని పరుగులు తీస్తాడు. ఎన్ని ఓవర్లలో ఎంత స్కోర్ చేస్తాడు.. ఇలా ఫ్యాన్సీలు ఆడుకునే అవకాశం ఇస్తారు. దీంతో మ్యాచ్ ఆరంభం నుంచి ముగిసే వరకు ప్రతి దానిపై పందేలకు జూదరులు సిద్ధమవుతున్నారు.

- యువతే లక్ష్యంగా మాఫియా సిద్ధం
- నేటి నుంచి ఐపీఎల్ క్రికెట్ మ్యాచ్‌లు
- ఆన్‌లైన్‌లో బహిరంగంగానే.. ప్రత్యేక యాప్‌లు
- జీవితాలను నాశనం చేస్తోన్న బెట్టింగ్‌లు
- గతంలో నరసరావుపేటలో ముగ్గురు బలవన్మరణం
- మే 25 వరకు పిల్లల విషయంలో అప్రమత్తంగా ఉండాలని సూచనలు

(నరసరావుపేట, ఆంధ్రజ్యోతి)

ఐపీఎల్‌కు క్రికెట్ క్రీడాకారులు సన్నద్ధమవుతుండగా.. పోటీలకు నిర్వాహకులు ఏర్పాట్లు చేస్తుండగా.. తమ అభిమాన క్రీడాకారుడి మెరుపులను చూసి పైమరిచేందుకు అభిమానులు ఎదురు చూస్తుండగా.. బెట్టింగ్‌లకు బుకీలు, పంటర్లు సిద్ధమవుతున్నారు. శనివారం నుంచి ఐపీఎల్ పోటీలు ప్రారంభం కానున్నాయి. దీంతో యువతే లక్ష్యంగా గుంటూరు, పల్నాడు, బాపట్ల జిల్లాల్లో బెట్టింగ్‌ల మాఫియా ఏర్పాట్లు చేసుకుంటోంది. ప్రతీ బాల్‌కు బెట్టింగ్ నిర్వహించేందుకు ల్యాప్‌టాప్‌లు, మొబైల్ ఫోన్లను సిద్ధం చేసుకుంటున్నది. ఈ సారైనా డబ్బు సంపాదించాలని అత్యాసతో జూదరులు సమాయత్తమవుతున్నారు. సాంకేతికతను మాఫియా అందిపుచ్చుకుని బెట్టింగ్‌లను నిర్వహించేందుకు సిద్ధమైంది. బెట్టింగ్ విధానం లోనూ మార్పులు వచ్చాయి. ఆన్‌లైన్‌లో ప్రత్యేకంగా క్రికెట్ కోసం యాప్‌లు వచ్చాయి. దీంతో ఫోన్ ద్వారా నేరుగా బెట్టింగ్‌లు సాగుతున్నాయి. బెట్టింగ్ నిర్వహించేవారు సదరు యాప్స్ వివరాలు ముందుగా తెలియజేస్తారు. పందేలు కాసేవారి నుంచి ముందుగా కొంత నగదును యూపీఐ విధానంలో అడ్వాన్స్‌గా వసూలు చేస్తారు. నగదు ఎవరికి పంపుతున్నారో తెలియకుండా మాఫియా జాగ్రత్తలు తీసుకుంటోంది. యాప్‌లు నిర్వహించేది ఎవరు.. వారు ఎక్కడ ఉంటారన్న సమాచారం కూడా బయటకు రానివ్వరు. నగదు జమయ్యాక మ్యాచ్ ప్రారంభం నుంచి చివరి వరకు బెట్టింగ్‌కు అవకాశం కల్పిస్తారు.

పిల్లల్ని కాపాడండని తల్లిదండ్రుల వినతి

ఐపీఎల్ మ్యాచ్‌ల ప్రారంభమవుతున్న నేపథ్యంలో బెట్టింగ్‌ల నుంచి తమ పిల్లలను కాపాడాలని కోరుతూ పలువురు తల్లిదండ్రులు ఎస్పీ కంచి శ్రీనివాస రావుకు వినతిపత్రం అందజేశారు. గతంలో లేఖలు రాసినా పోలీసు అధికారులు చర్యలు తీసుకోలేదని ఆ వినతిపత్రంలో పేర్కొన్నారు. వైసీపీ ప్రభుత్వ హయాంలో బెట్టింగ్‌లు నిర్వహించే వ్యక్తులకు కొందరు పోలీసు అధికారులు సహకరించారని కూడా తెలిపారు. రొంపిచర్ల మండలానికి చెందిన ఇద్దరు బుకీల నుంచి తమ పిల్లలను రక్షించాలని వేడుకున్నారు. పోలీసు శాఖ బెట్టింగ్‌ల విషయంలో ఏవిధంగా స్పందిస్తుందో చూడాలి. గత సీజన్‌లో రొంపిచర్ల మండలం అలవాలకు చెందిన ఓ యువకుడు బెట్టింగ్‌లతో నష్టపోయి రైలు కిందపడి ఆత్మహత్య చేసుకున్నాడు. ఇదే మండలానికి చెందిన మరో యువకుడు, నరసరావుపేట ప్రకాష్‌నగర్‌కు చెందిన మరో యువకుడు కూడా ఆత్మహత్య చేసుకున్నారు. బెట్టింగ్‌లతో యువకులు బలవన్మరణం చెందుతున్నా వీటిని అరికట్టడంలో పోలీసు శాఖ స్పందించడంలేదన్న విమర్శలున్నాయి.

ఆసక్తితో.. అప్పుల ఊబిలో యువత

క్రికెట్ పందేల వైపు యువతే ఎక్కువగా ఆసక్తి చూపుతోంది. కళాశాల విద్యార్థులు మొబైల్ యాప్ ద్వారా అత్యధికంగా పందేలు కాస్తున్నారు. మొబైల్‌లు, ల్యాప్‌టాప్‌లు, బంగారు చైన్లు, బైకులు, కార్లు కుదవ పెట్టి అప్పులు తీసుకుని పందేలు కాస్తున్నారు. చివరకు జీవితాలనే నాశనం చేసుకుంటున్నారు. పిల్లలపై తల్లిదండ్రులు నిరంతరం పర్యవేక్షిస్తూ బెట్టింగ్ మాయలో చిక్కుకోకుండా చూడాలని పలువురు సూచిస్తున్నారు. మ్యాచ్‌లు జరుగుతున్నప్పుడు ఫోన్లతో పిల్లలు ఏమి చేస్తున్నారో గమనించాలని, విలువైన వస్తువులు కనిపించకపోయినా, ఒత్తిడికి, ఆందోళనకు గురవుతున్నా పెద్దలు అప్రమత్తమవ్వాలని హెచ్చరిస్తున్నారు. ఏదిఏమైనా మే 25 వరకు తల్లిదండ్రులు జాగ్రత్తగా ఉండాలంటున్నారు.

కొత్త పుంతలు..

బెట్టింగ్‌లు కొత్త పుంతలు తొక్కుతున్నాయి. గతంలో ఓ ప్రాంతంలో ఉండి నగదును తీసుకుని నేరుగా ఒకరితో ఒకరు పందేలు కట్టేవారు. ఆ పరిస్థితులు ఇప్పుడు లేవు. పంటర్లు, బుకీలు హోటళ్ల, లాడ్జీల్లో గదులను అద్దెకు తీసుకుని మ్యాచ్‌ల గెలుపు ఓటములపై పందేలు కాసేవారు. ఈ ఓవర్‌లో ఇన్ని పరుగులు వస్తాయి.. ఏ బ్యాట్స్‌మన్ ఎంత స్కోరు చేస్తాడు.. ఈ బాల్‌కు ఎన్ని పరుగులు వస్తాయి.. తదితరాలపై నగదు కలుపుకుని పందేలు కాసేవారు. అయితే సాంకేతికత అందుబాటులోకి వచ్చిన తర్వాత ఇలాంటి పందేలు తగ్గిపోయాయి. సెల్‌ఫోన్‌లోనే బెట్టింగ్‌లు కాయడం.. నగదు మార్పిడి జరిగిపోతోంది. ఎవరు ఎవరికి నగదు పంపిస్తారు.. ఎవరు బెట్టింగ్ నిర్వహిస్తారు.. అన్న విషయాలు బహిర్గతం కాకుండా అంతా జరిగిపోతుంటోంది. ఈ పరిస్థితుల్లో శనివారం నుంచి ప్రారంభమై మే 25 వరకు జరిగే ఐపీఎల్ మ్యాచ్‌ల్లో బెట్టింగ్‌లతో నష్టపోయి ఎంతోమంది వీధిన పడనున్నారు.



డెకాయ్ కస్టమర్లతో.. ఆపరేషన్ గరుడ

- మందుల దుకాణాల్లో అధికారుల తనిఖీలు
- డాక్టర్ చీటీ లేకుండా మందుల విక్రయాలపై కేసులు

గుంటూరు మెడికల్, మార్చి 21 (ఆంధ్రజ్యోతి): గుంటూరు, పల్నాడు, బాపట్ల జిల్లాలో శుక్రవారం విజిలెన్స్, పోలీసు శాఖలతో కలసి ఔషధ నియంత్రణ శాఖ అధికారులు రిటైల్ మందుల దుకాణాలపై విస్తృత స్థాయిలో తనిఖీలు జరిపారు. ఎప్పటిలా జరిపే మొక్కుబడి తనిఖీల్లా కాకుండా ఈ దఫా.. ముందస్తుగా మఫ్టీలో ఉన్న పోలీసులను డెకాయ్ కస్ట మ ర్లుగా (సాధారణ వినియోగదారుడుగా) దుకాణాలకు పంపారు. వీరికి సదరు దుకాణదారుడు డాక్టర్ చీటీ లేకుండా.. మత్తు బిళ్లలు, యాంటీబయోటిక్ మందులు విక్రయించడంతో.. సదరు పోలీసులనే సాక్షులుగా పెట్టి కేసులు నమోదు చేశారు. డీజీపీ హరీష్ కుమార్ గుప్తా ఆదేశాల మేరకు ఆపరేషన్ గరుడ పేరుతో మందుల దుకాణాలపై దాడులు, ఆకస్మిక తనిఖీలు జరిపినట్లు అధికారులు తెలిపారు. మత్తు మందులకు యువత బానిసలుగా మారుతున్నట్లు ఆరోపణలు రావడం, పలువురు రిటైల్ డ్రగ్గిస్టులు ఈ చట్టవి రుద్ధంగా విక్రయిస్తున్నట్లు ఆరోపణలు రావడంతో ఈ తనిఖీలు చేపట్టామన్నారు. గుంటూరులో మూడు, పల్నాడులో రెండు, బాపట్లలో రెండు మందుల షాపులపై కేసులు నమోదు చేసినట్లు గుంటూరు జిల్లా విజిలెన్స్ ఎస్పీ దువ్వారపు సూర్యశ్రావణ్‌కుమార్ తెలిపారు. గుంటూరులో జరిగిన తనిఖీల్లో సీఐలు చంద్రశేఖర్, శివాజీ తదితరులు పాల్గొన్నారు. నరసరావుపేట బరం పేటలోని భవ్య శ్రీ మెడికల్ షాప్ గోడౌన్లో అనుమ తులు లేకుండా భారీ స్థాయిలో ఔషధాలు నిల్వ ఉంచినట్లు గుర్తించిన అధికారులు వాటిని సీజ్ చేసినట్లు సమాచారం. ఈ తనిఖీల్లో నరసరా వుపేట రూరల్ సీఐ పీ రామకృష్ణ, డ్రగ్ ఇన్స్పెక్టర్లు మంగమ్మ, పద్మ, విజిలెన్స్ ఏఈ శివనారాయణ, ఎఫ్ఆర్‌వో సైదులు పాల్గొ న్నారు. మత్తు బిళ్లలు, మత్తు ఇంజక్షన్ల ఘటనలు వెలుగుచూసిన నేపథ్యంలో రాష్ట్రవ్యాప్తంగా మందుల దుకాణాల్లో అధికారులు తనిఖీలు చేపట్టారు. ఈ క్రమంలో బాపట్లలో అధికారుల తనిఖీలతో కొంతమంది షాపులు మూసివేశారు.

ఈ దాడుల్లో ఈగల్ టీమ్ హెడ్ విక్టర్, సీఐ కోటేశ్వర రావు, పట్టణ సీఐ ఆర్. రాంబాబు, విజిలెన్స్ అధికారి ఆదినారాయణచౌదరి, డ్రగ్ ఇన్‌స్పెక్టర్ వి. సాంబశివరావు పాల్గొన్నారు.



గుంటూరులో ఓ దుకాణంలో తనిఖీలు చేస్తున్న విజిలెన్స్ అధికారులు

భలే చౌక బేరం..



రంజాన్ వేళలు
ఇఫ్తార్ : 6.24 (శనివారం సాయంత్రం)
సహరి : 4.54 ఆదివారం ఉదయం)

ఉచిత బియ్యానికి.. రూ.12
రేషన్ బదులు లబ్ధిదారులకు నగదు

- జిల్లాలో యథేచ్ఛగా మాఫియా దందా
- నగదు బదిలీ కేంద్రాలుగా ఎండీయూలు
- పోటీ పడి మరీ బొక్కేస్తున్న అక్రమార్కులు
- పాలక పార్టీ నేతల అండతో బరితెగిస్తున్నారు
- గుంటూరులో బియ్యం సేకరణకు సిండికేట్ వేలం
- పల్నాడు జిల్లాలో రేషన్ డీలర్లే దళారుల అవతారం
- బాపట్ల జిల్లాలో నెలవారీ కప్పం.. దర్జాగా అక్రమార్జన

ప్రభుత్వం ఉచితంగా ఇచ్చే బియ్యానికి విలువ పెరుగుతోంది. బియ్యం సేకరణలో పోటీ పెరగడం.. మాఫియా రంగ ప్రవేశంతో పేదలకు వచ్చే రేషన్‌లో బియ్యం అందడంలేదు. బియ్యం బదులు నగదు చేతిలో పెట్టేస్తున్నారు. గతంలో రేషన్ బియ్యం తీసుకుని దానిని తినలేక అమ్ముకునే వారు. కానీ గత కొంతకాలంగా అసలు బియ్యం ఇవ్వకుండానే లబ్ధిదారులకు నేరుగా నగదు ఇచ్చేస్తున్నారు. బియ్యాన్ని రేషన్ రాబందులు తన్నుకుపోతున్నాయి. రేషన్ షాపులకు వచ్చిన బియ్యం ఆ షాపుల్లోనే మాయం చేసేస్తున్నారు. కొందరు అధికారు లకు.. అధికార పార్టీ నేతలకు నెలవారీ మామూళ్లు ఇస్తున్నా రన్న ఆరోపణలున్నాయి. రేషన్ పంపిణీపై అధికారుల పర్య వేక్షణ పూర్తిగా కొరవడింది. నెలవారీ తనిఖీలు నిర్వహిం చడాన్ని కూడా వారు విస్మరించారు. ఐదేళ్లు వైసీపీ నేతల కనుసన్నల్లో జరిగినట్లుగానే ప్రస్తుత అధికార పార్టీ నేతలు బియ్యం దందాను కొనసాగిస్తున్నారు. అధికార పార్టీ నేతలు కొందరు బియ్యం అక్రమ వ్యాపారాన్ని ఆదాయ వనరుగా మార్చుకున్నారన్న ఆరోపణలు వెల్లు వెత్తుతున్నాయి.

గుంటూరు, తెనాలి, మార్చి 21 (ఆంధ్రజ్యోతి): పేదల ఇళ్లలో ఉడకాల్సిన రేషన్ బియ్యం.. పెద్దలకు రూ.కోట్లు కురిపిస్తోంది. రూ.కోట్ల ఆదాయం కనిపిస్తుండటంతో అక్రమార్కులు సిండికేట్‌గా మారి ఎక్కడికక్కడ బియ్యాన్ని సేకరించి తరలించి సొమ్ము చేసుకుంటున్నారు. గత ఐదేళ్లలో ఊహించని రీతిలో పట్టణాల నుంచి గ్రామాల వరకు పాకిన బియ్యం మాఫియా పేదల బియ్యాన్ని మింగేస్తోంది. ఈ క్రమంలో అధికారులు అక్రమాలను అడ్డుకోకుండా మామూళ్లతో మాయ చేస్తున్నారు. ప్రాంతాల వారీగా బియ్యం దందాను వ్యవస్థీకృతం చేయడంలో వైసీపీ నేతలకు ఏ మాత్రం తీసిపోని రీతిలో ప్రస్తుత పాలకపార్టీ నాయకుల తీరు ఉందన్న ఆరోపణలు వస్తున్నాయి. ఈ దందాలో ఎవరైనా బయటి వ్యక్తులు ప్రవేశిస్తే నేతలే అధికారులకు ఫిర్యాదు చేసి వారిని కట్టడి చేస్తున్నారు. కొందరు నేతలు రేషన్ బియ్యాన్ని ఆదాయ వనరుగా మార్చేసుకున్నారన్న విమర్శలు వస్తున్నాయి. దీంతో గుంటూరు, పల్నాడు, బాపట్ల జిల్లాల నుంచి ప్రతీ నెలా వేలాది క్వింటాళ్ల రేషన్ బియ్యం నల్ల బజారుకు తరలిపోతోంది. బియ్యం కోటాకు బదులుగా ఎండీయూ వాహన దారులు కిలోకు రూ.12 వరకు లెక్క గట్టి మరీ కార్డుదారులకు నగదు ఇస్తున్నారు.

అధికారం అండ.. మాఫియా బరితెగింపు..

అధికార పార్టీ నేతల అండదండలతో బియ్యం అక్రమ వ్యాపారం విరాజిల్లుతోంది. కార్డు దారులకు ప్రభుత్వం సరఫరా చేసే బియ్యం నిల్వల్లో సగం వరకు బ్లాక్ మార్కెట్‌కు తరలిపోతున్నదంటే ఆశ్చర్యం కాదు. గుంటూరుకు చెందిన ఇద్దరు మాఫియా పెద్దలు మొత్తం గుంటూరు జిల్లాలోని రేషన్ మాఫియానంతటినీ శాశిస్తున్నారన్న విషయం సర్వత్రా విదితమే. తెనాలిలో వైసీపీ ఎంపీటీసీ ఎండీయూ వాహన ఆపరేటర్ ముసుగులో బియ్యాన్ని నలబజారుకు తరలిస్తూ ఇటీవల పట్టుబడటం అక్రమార్కుల బరితెగింపునకు నిదర్శనంగా కనిపిస్తోంది. తెనాలి ప్రాంతంలో రైస్ మిల్లుల్లో రేషన్ బియ్యాన్ని (మిగతా 8వ పేజీలో)

రేషన్ బియ్యానికి.. వేలం

పేదలకు ఇవ్వాల్సిన రేషన్ బియ్యం కోసం గుంటూరులో మాఫియా బరితెగిస్తోంది. రేషన్ దుకాణాల వారీగా లక్ష్యాలు నిర్దేశించి మరీ బియ్యాన్ని కొల్లగొట్టేస్తోంది. ఈ క్రమంలో నియోజకవర్గాల వారీగా బియ్యం సేకరణకు వేలం కూడా నిర్వహించారు. ఇదంతా ఎక్కడో కాదు పౌర సరఫరాల శాఖ మంత్రి మనోహర్ సొంత జిల్లాలోనే జరుగుతుందంటే ఆశ్చర్యం కాదు. గతంలో మాఫియా డాన్‌గా చెలామణి అయిన అనిల్ అనే వ్యక్తి రేషన్ షాపులపై తిరుగులేని ఆధిప త్యాన్ని చెలాయించాడు. సిండికేట్ల మధ్య తలెత్తిన పోటీలో తాజాగా మరో వర్గం తెరమీదకి వచ్చింది. ఆ వర్గం ప్రతి నిధిగా కస్తూరి తెరమీదకి వచ్చింది. పాతడాన్.. కొత్తడాన్ల మధ్య పోటీతో బియ్యం దోపిడీ పెరిగింది. ఈ పోటీని నివారించేందుకు రేషన్ సిండికేట్ ఇటీవల వేలం నిర్వహించింది. గుంటూరు తూర్పు నియోజకవర్గాన్ని పాత డాన్, పశ్చిమ నియోజకవర్గాన్ని కొత్త డాన్ పా డుకున్నారు. కోట్లు పెట్టి పాడుకున్నామని టార్గెట్లు పెట్టి వారు బియ్యం దోపిడీకి పాల్పడుతున్నారు. సగటున ఒక్కో షాపునకు 10 టన్నులు (200 బస్తాలు) బియ్యం వస్తుండగా అందులో సగం బస్తాలు తమకు ఇచ్చేలా వారు పట్టుబిగిస్తున్నారు. పాతడాన్ చేతిలో 40 రేషన్ షాపులు, 7 ఎండీయూ వాహనాలు ఉండడంతో దోపిడీ సులువైపోయింది. కొత్త డాన్ పోటీపడి ఎండీయూ ఆపరేటర్లు, డీలర్లపై ఒత్తిడి చేస్తున్నా డు. తెనాలి ప్రాంతంలో గతంలో ఉన్న కీలక వ్యక్తులు పక్కకు వెళ్లిపోతే ఇటీవలే పుట్టుకువచ్చిన మరికొందరు బియ్యం తరలింపును కొనసాగిస్తూనే ఉన్నారు.

తాత్కాలిక మేయర్‌గా.. సజీల బాధ్యతల స్వీకారం

- అభినందనలు తెలిపిన పలువురు
- 25న ప్రత్యేక కౌన్సిల్ సమావేశం

గుంటూరు కార్పొరేషన్, గుంటూరు, మార్చి 21 (ఆంధ్రజ్యోతి): తాత్కాలిక మేయర్‌గా షేక్ సజీల మేయర్ చాంబర్‌లో శుక్రవారం బాధ్యతలు స్వీకరించారు. ఈ నెల 15న కావటి శివనాగమనోహర్‌నాయుడు మేయర్ పదవికి రాజీనామా చేసిన విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో డిప్యూటీ మేయర్‌గా ఉన్న షేక్ సజీలాను నూతన మేయర్ ఎన్నిక జరిగే వరకు ఇన్‌చార్జి మేయర్‌గా బాధ్యతలు తీసుకోవాలని ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. ఇందుకు అనుగుణంగా ఆమె శుక్రవారం బాధ్యతలు చేపట్టారు. తొలుత నగర పాలక సంస్థకు వచ్చిన ఆమె కమిషనర్ చాంబర్‌కు వెళ్లి కమిషనర్ పులి శ్రీనివాసులుతో కలిసి మేయర్ చాంబర్‌లోకి అడుగుపెట్టి బాధ్యతలు చేపట్టారు. ఈ సందర్భంగా గుంటూరు తూర్పు, పశ్చిమ ఎమ్మెల్యేలు ఎండీ నసీర్‌అహ్మద్, గళ్లా మాధవి, ఏపీఐడీసీ చైర్మన్ డేగల ప్రభాకర్, ఏపీ ఎల్‌ఐడీసీ చైర్మన్ పిల్లి మాణిక్యాలరావు, ఏపీటీఎస్ చైర్మన్ మన్నవ మోహనకృష్ణ, టీడీపీ ఫ్లోర్ లీడర్ కోవెలమూడి రవీంద్ర, వివిధ డివిజన్ల కార్పొరేటర్లు తదితరులు ఆమెకు అభినందనలు తెలిపారు. అనంతరం సజీల మాట్లాడుతూ నగరంలో పారిశుధ్యం, తాగునీటి సరఫరా, వీధి దీపాలతోపాటు అభివృద్ధి పనులను ప్రజాప్ర తినిధులు, అధికారుల సహకారంతో చేపడతామన్నారు. ప్రజలకు నిత్యం అందుబాటులో ఉంటామన్నారు. గత మేయర్ కావటి మనోహర్‌నాయుడి రాజీనామా ఆమోదం కోసం ఈ నెల 25న అత్యవసర సమావేశం జరుగుతుందని కమిషనర్ శ్రీనివాసులు తెలిపారు.



తాత్కాలిక మేయర్‌గా బాధ్యతలు స్వీకరిస్తున్న షేక్ సజీల పక్కన ఎమ్మెల్యేలు మాధవి, నసీర్ అహ్మద్, కమిషనర్ పులి శ్రీనివాసులు, కోవెలమూడి నాని

భంగపడిన బాలవజ్ర బాబు

మేయర్ పదవికి కావటి మనోహర్‌నాయుడు రాజీనామా చేసిన వెంటనే తాత్కాలిక మేయర్ పదవిని ఆశిస్తూ మరో డిప్యూటీ మేయర్ వనమా బాలవజ్రబాబు తీవ్ర పయత్నాలు చేశారు. సజీల కంటే రెండు నెలలు ముందు తాను డిప్యూటీ మేయర్‌గా నియమితులైనందున సీనియర్ ప్రాతిపదికన తాత్కాలిక మేయర్ పదవి చేపట్టే అవకాశం తనకే ఇవ్వాలని నగరపాలక సంస్థ అధికారులను కలిసి డిమాండ్ చేశారు. తనకు అవకాశం ఇవ్వని పక్షంలో కోర్టుకు వెళతానని కూడా బెదిరించినట్టు తెలిసింది. ప్రభుత్వం సూచించిన వారికే తాత్కాలిక మేయర్ బాధ్యతలు అప్పగిస్తామని కమిషనర్ తేల్చిచెప్పారు. అయితే ప్రభుత్వం తాత్కాలిక మేయర్ పదవిని సజీలకే ఇస్తూ ఉత్తర్వులు జారీ చేసింది. దీంతో బాలవజ్రబాబుకు చుక్కెదురైంది.



నిందితుడి వివరాలను తెలుపుతున్న డీఎస్పీ జనార్ధనరావు పక్కన సీఐ రమేష్‌బాబు, ఎస్ఐ ప్రకాశరావు తదితరులు

విజయబాబుపై పీడీ యాక్ట్

- డీఎస్పీ జనార్ధనరావు

తెనాలి, మారీసుపేట, మార్చి 21 (ఆంధ్రజ్యోతి): తెనాలిలో పలు కేసులలో వున్న స్థానిక యడ్లలింగయ్య కాలనీకి చెందిన తలవరస విజయబాబుపై పీడీ యాక్ట్ పెట్టినట్టు డీఎస్పీ బి జనార్ధనరావు తెలిపారు. శుక్రవారం పట్టణ త్రీటౌన్ పోలీస్ స్టేషన్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో డీఎస్పీ జనార్ధనరావు మాట్లాడుతూ, నిందితుడు తన నేరప్రవృత్తిని మార్చుకోకుండా చట్టవ్యతిరేక కార్యకలాపాలలో పాల్గొనడంతో ముందస్తుగా అదుపులోకి తీసుకున్నామన్నారు. విజయబాబుపై త్రీటౌన్ పోలీస్ స్టేషన్‌లో 14 కేసులు, వన్‌టౌన్ పోలీస్ స్టేషన్‌లో మరొక కేసు ఉందని వివరించారు. నిందితుడిని జిల్లా కలెక్టర్, మెజిస్ట్రేట్ ఎదుట హాజరు పర్చగా ఆరు నెలలు రిమాండ్ విధించారని డీఎస్పీ తెలిపారు. నిందితుడిని రాజమండ్రి సెంట్రల్ జైలుకు తరలిస్తున్నట్టు చెప్పారు. కార్యక్రమంలో సీఐ ఎస్ రమేష్‌బాబు, ఎస్ఐ ఎన్ ప్రకాశరావు పాల్గొన్నారు.

29న జిల్లా పరిషత్ సర్వసభ్య సమావేశం

గుంటూరు సిటీ, మార్చి 21 (ఆంధ్రజ్యోతి): ఉమ్మడి గుంటూరు జిల్లా పరిషత్ సర్వసభ్య సమావేశం ఈ నెల 29న జరగనుంది. ఈ నెల 15వ తేదీన సమావేశాన్ని వైసీపీ జడ్పీటీసీలు బాయ్‌కాట్ చేసిన సంగతి తెలిసిందే. అందువల్ల కోరం లేకపోవడంతో ఛైర్‌పర్సన్ కత్తెర హెనీ క్రిస్టినా సమావేశాన్ని వాయిదా వేశారు. అందువల్ల జడ్పీ వార్షిక బడ్జెట్ ఆమోదానికి నోచుకోలేదు. ఈ నేపథ్యంలో తిరిగి 29న సమావేశం ఏర్పాటు చేశారు.

రాజధానిలో నైపుణ్యం కలిగిన వాళ్లకు మంచి డిమాండ్

సీఆర్‌డీఏ కమిషనర్ కన్నబాబు



సమీక్ష నిర్వహిస్తున్న స్పెషలాఫీసర్ కే కన్నబాబు

గుంటూరు, మార్చి 21 (ఆంధ్రజ్యోతి): అమరావతి రాజధాని పరిధిలో భారీగా నిర్మాణాలు, అభివృద్ధి కార్యక్రమాలు జరగనున్న దృష్ట్యా అందుకు తగ్గ నైపుణ్యం కలిగిన వారి అవసరం ఎంతో ఉందని జిల్లా స్పెషలాఫీసర్, సీఆర్‌డీఏ కమిషనర్ కే కన్నబాబు అన్నారు. నైపుణ్యాభివృద్ధి సంస్థ(ఎస్‌డీసీ) ద్వారా నిరుద్యోగులకు అవసరమైన శిక్షణనిచ్చి సిద్ధం చేయాలన్నారు. స్కిల్ ఉంటే తప్పక ఎక్కువ వేతనంతో కూడిన ఉద్యోగం, ఉపాధి లభిస్తుందని స్పష్టం చేశారు. ఇటీవలే జిల్లా ప్రత్యేకాధికారిగా నియమితుడైన కన్నబాబు శుక్రవారం సాయంత్రం గుంటూరు నగరానికి వచ్చి కలెక్టరేట్‌లోని వీడియో కాన్ఫరెన్స్ హాల్‌లో జిల్లా కలెక్టర్ ఎస్ నాగలక్ష్మి, నగరపాలక సంస్థ కమిషనర్ పులి శ్రీనివాసులుతో కలసి జిల్లా అధికారులతో సమావేశం నిర్వహించారు. వివిధ శాఖలలో అమలు జరుగుతున్న కార్యక్రమాల పురోగతి, ప్రణాళికలపై సంబంధిత అధికారులతో సమీక్ష నిర్వహించారు.

స్పెషలాఫీసర్ కన్నబాబు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న పెన్షన్ల పంపిణీని ఎలాంటి రిమార్కులు లేకుండా సమయానికి అందించాలని సూచించారు. ప్రతి నెల మూడవ శనివారం నిర్వహించే స్వర్ణ ఆంధ్ర- స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమాన్ని జిల్లాలో పకడ్బందీగా అధికారులందరు సమన్వయంతో అమలు చేయాలని తెలిపారు. ఇందులో భాగంగా హోమ్ కంపోస్టింగ్‌పై ప్రజలకు అవగాహన కలిగించేందుకు మున్సిపల్ అధికారులు ప్రోత్సహించాలన్నారు. ఇందుకు గాను ఒక ప్రత్యేకమైన డ్రైవ్‌ను నిర్వహించాలన్నారు. దీపం పథకం-2 ద్వారా ప్రజలకు ఉచితంగా అందిస్తున్న గ్యాస్ బండ వివరాలను సివిల్ సప్లయిస్ అధికారిని అడిగి తెలుసుకున్నారు. పల్లె పండుగ కార్యక్రమం ద్వారా గ్రామీణ ప్రాంతాల్లో ఏర్పాటు చేసిన రోడ్లు, డ్రెయిన్ల వివరాలను డ్వామా పీడీ శంకర్ వివరించారు. హౌసింగ్, వ్యవసాయం, ఉద్యానవనం, మత్స్య, పశు సంవర్ధకం, పరిశ్రమల శాఖలలో చేపడుతున్న కార్యక్రమాలను సమీక్షిస్తూ ఆయా శాఖలకు కేటాయించిన లక్ష్యాలను అధిగమించేందుకు కృషి చేయాలన్నారు.

జిల్లాలో చేపడుతున్న గుంతల రహిత రోడ్ల నిర్మాణం పురోగతిపై ఆర్ అండ్ బి ఎస్‌ఈ శ్రీనివాస మూర్తి వివరిస్తూ దాదాపు 98 శాతం పనులు పూర్తి అయ్యాయని వివరించారు. ప్రజా సమస్యల పరిష్కార వేదిక (పీజీఆర్‌ఎస్) ప్రతి సోమవారం జిల్లా, మండల కేంద్రాలు, మున్సిపాలిటీలలో నిర్వహిస్తూ ప్రజల నుండి వినతులు స్వీకరించి పరిష్కరించడం జరుగుతున్నదని స్పెషల్ డిప్యూటీ కలెక్టర్, నోడల్ అధికారి గంగరాజు ప్రత్యేక అధికారికి వివరించారు. డివిజన్, జిల్లా రాష్ట్ర స్థాయిలలో పీజీఆర్‌ఎస్‌లో అందిన పిటీషన్ల పరిష్కారంపై ఆడిట్ టీములు ఏర్పాటు చేసి మానిటర్ చేయడం జరుగుతున్నదని వివరించారు. అనంతరం జిల్లాలో చేపట్టవలసిన, జరుగుతున్న మేజర్ ప్రాజెక్ట్ పనులపై సమీక్ష జరిగింది. శంకర్ విలాస్ వద్ద ఆర్‌ఓబి బ్రిడ్జ్ నిర్మాణానికి సంబంధించి వున్న చిన్నపాటి అవరోధాలను పూర్తి చేసి ఈ నెలాఖరు లోపు పరిష్కరించి నిర్మాణ పనులను చేపట్టడం జరుగుతుందని ఆర్ అండ్ బి ఎస్‌ఈ ప్రత్యేక అధికారికి ఈ సందర్భంగా వివరించారు.

శ్రీరామా రూరల్ ప్రధానోపాధ్యాయురాలికి సమన్విత అవార్డు



ఉమారాణి

కొల్లూరు, మార్చి 21 (ఆంధ్రజ్యోతి) : సమన్విత 2025 అవార్డుకు శ్రీరామా రూరల్ విద్యా సంస్థ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు ఉమారాణి ఎంపికయ్యారు. ఢిల్లీలోని డాక్టర్ అంబేద్కర్ ఇంటర్నేషనల్ సెంటర్‌లో ఆదివారం నిర్వహించనున్న ఈ అవార్డు ప్రదాన కార్యక్రమానికి భారతదేశంలో వివిధ రంగాలలో పని చేస్తున్న 9 మంది సమన్విత 2025 ప్రభావశీలులైన మహిళలుగా ఈ అవార్డును అందుకోనున్నారు. సెంటర్ ఫర్ సివిల్ సొసైటీ అనే ప్రభుత్వేతర సంస్థ నిర్వహిస్తున్న ఈ కార్యక్రమానికి పార్లమెంట్ సభ్యురాలు కమల్‌జిత్ సెహ్రావత్ ముఖ్య అతిథిగా హాజరై అవార్డు ప్రదానం చేయనున్నారు. అవార్డుకు ఎంపికైన ఉమారాణి 1986 నుంచి శ్రీరామాలో గణిత ఉపాధ్యాయురాలిగా, ప్రధానోపాధ్యాయురాలిగా పని చేస్తున్నారు. ఈమె శ్రీరామా పూర్వ విద్యార్థి కావడం విశేషం. గడిచిన నాలుగు దశాబ్ధాలుగా ఎన్నో వేల మంది విద్యార్థులను తీర్చిదిద్దిన ఆమెకు ఈ అవార్డు దక్కడంపై విద్యా సంస్థ విద్యార్థులు, ఉపాధ్యాయులు అభినందనలు తెలిపారు.

నరసరావుపేట పురపాలక సంఘ కార్యాలయము

ఆర్.ఓ.సి.నెం.340/2025/ఎ1 తేది. 21.03.2025.

బహిరంగ వేలం ప్రకటన

నరసరావుపేట పురపాలక సంఘమునకు సంబంధించి 2025-26 ఆర్థిక సంవత్సరమునకు అనగా ది. 01-04-2025 నుండి ది. 31-03-2026 వరకు దినసరి కూరగాయల మార్కెట్ (హోల్‌సేల్ & రిటైల్), సంద్రి మార్కెట్, చేపలు & మాంసం మార్కెట్, కబేళా - 1 మరియు కబేళా-2 మార్కెట్‌లలో ఆశీలు వసూలు చేసుకొను హక్కునకు గజిట్ షరతులకు లోబడి ది. 29-03-2025 శనివారం ఉదయం గం॥ 11.00 పురపాలక సంఘ కార్యాలయ ఆవరణలో శ్రీయుత కమీషనర్ వారిచే గాని వారి అనుమతి పొందిన అధికారిచే గాని బహిరంగ వేలము నిర్వహించబడును.

సం/- కమీషనర్, నరసరావుపేట పురపాలక సంఘం

ఆర్చరీ ఛాంపియన్ షిప్ ప్రారంభం

పెదకాకాని, మార్చి 21 (ఆంధ్రజ్యోతి): ఏపీ ఆర్చరీ అకాడమీ ఆధ్వర్యంలో యూనివర్సిటీలో నిర్వహిస్తున్న లెనిన్ ఓల్గా మెమోరియల్ అండర్ 13, అండర్ 10 ఆర్చరీ చాంపియన్‌షిప్ పోటీలు శుక్రవారం యూనివర్సిటీలో ప్రారంభమయ్యాయి. ప్రారంభోత్సవ సభకు ఏఎన్‌యూ వీసీ ఆచార్య కె గంగాధరరావు ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా వీసీ మాట్లాడుతూ ఆర్చరీ పోటీలకు ఏఎన్‌యూ వేదిక కావడం ఆనందదాయకమన్నారు. భవిష్యత్‌లో ఆర్చరీ విలువిద్యకు యూనివర్సిటీ పూర్తి సహకారం అందిస్తుందన్నారు. ఈ పోటీలో పాల్గొన్న క్రీడాకారులు మంచి ప్రదర్శనను ఇవ్వడం ద్వారా తమ ప్రతిభను మెరుగుపరుచుకోవాలని సూచించారు. ఏఎన్‌యూ రెక్టార్ ఆచార్య కె రత్నషీలామణి ప్రసంగిస్తూ క్రీడారంగ అభివృద్ధికి యూనివర్సిటీలో ప్రత్యేక చర్యలు చేపడుతున్నామన్నారు. రిజిస్ట్రార్ ఆచార్య జి సింహాచలం మాట్లాడుతూ ఆర్చరీ క్రీడను రానున్న రోజుల్లో ఏఎన్‌యూలో ప్రత్యేకంగా ప్రోత్సహిస్తామన్నారు. ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయ ఫిజికల్ ఎడ్యుకేషన్ డైరెక్టర్ ఆచార్య పీపీఎస్ పాల్ కుమార్, తదితరులు పాల్గొన్నారు. ఈ ఛాంపియన్‌షిప్‌లో దేశ వ్యాప్తంగా పలు రాష్ట్రాల నుంచి అండర్ 13 విభాగంలో 700 మంది బాలబాలికలు పాల్గొంటున్నారు.



పోటీలను ప్రారంభిస్తున్న ఇన్‌చార్జి వీసీ ఆచార్య కే గంగాధరరావు

మన్నెయ్యను కోర్టులో హాజరుపరిచిన పోలీసులు

మాచర్లటౌన్, మార్చి 21 (ఆంధ్రజ్యోతి): పల్నాడు జిల్లా దుర్గి మండలం జంగమహేశ్వరపాడుకు చెందిన వైసీపీ నేత ఊరబండి మన్నెయ్యను పోలీసులు మాచర్ల జూనియర్ సివిల్ జడ్జి కోర్టులో శుక్రవారం హాజరుపరిచారు. గతేడాది మే 8వ తేదీన జంగమహేశ్వరపాడులో నాటుబాంబుల కేసులో మన్నెయ్య నిందితుడు. ఇప్పటికే పలు కేసుల్లో నిందితుడు కావడంతో పీడీ యాక్ట్ అమలు కావడంతో మన్నెయ్య రాజమండ్రి సెంట్రల్ జైలులో రిమాండ్ ఖైదీగా ఉన్నాడు. ఈ కేసులో వాయిదా నిమిత్తం పోలీసులు రాజమండ్రి జైలు నుంచి తీసుకొచ్చి మాచర్ల కోర్టులో హాజరుపరిచారు. న్యాయమూర్తి పి ప్రశాంత్ వచ్చే నెల 4వ తేదీకి వాయిదా వేశారు. కాగా కుటుంబసభ్యులతో మాట్లాడేందుకు అనుమతి ఇవ్వాలని మన్నెయ్య తరపు న్యాయవాది రామానాయక్ పిటీషన్ వేయగా న్యాయమూర్తి ప్రశాంత్ ఐదు నిమిషాలు మాట్లాడుకునేందుకు అనుమతినిచ్చారు. అనంతరం మన్నెయ్యను పోలీసు ఎస్కార్ట్‌తో దుర్గి ఎస్ఐ సుధీర్‌కుమార్ రాజమండ్రికి తరలించారు.

ప్యాసింజర్ రైళ్ల పునరుద్ధరణ

గుంటూరు, మార్చి 21 (ఆంధ్రజ్యోతి): మరమ్మతులు కారణంగా రద్దు చేసిన పలు ప్యాసింజర్ రైళ్లని శనివారం నుంచి పునరుద్ధరిస్తున్నట్లు గుంటూరు డీఆర్‌ఎం ఎం రామకృష్ణ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. కాచీగూడ - మిర్యాలగూడ - కాచీగూడ ప్యాసింజర్ రైళ్లను శుక్రవారమే పునరుద్ధరించామన్నారు. శనివారం నుంచి నడికుడి - మిర్యాలగూడ - నడికుడి, విజయవాడ - గుంటూరు - విజయవాడ రైళ్లను పట్టాలెక్కిస్తామని చెప్పారు. ఈ విషయాన్ని ప్రయాణీకులు గమనించాలని విజ్ఞప్తి చేశారు.

పురపాలక సంఘ కార్యాలయం, బాపట్ల.

ఆర్.ఓ.సి.నెం.205/2022/ఎ1 తేది : 21.03.2025.

బహిరంగ వేలము ప్రకటన

బాపట్ల పురపాలక సంఘ యాజమాన్య ఆధీనంలో గల ఈ దిగువ తెలిపిన మార్కెట్లకు 2025 –2026 సం. అనగా **ది.01.04.2025వ తేది నుండి ది.31.03.2026** అర్ధరాత్రి వరకు దినసరి రుసుము (ఆశీలు) వసూలు చేసుకొను హక్కు నిమిత్తం **ది.25.03.2025**న మంగళవారం **ఉదయం గం.11.00లకు** పురపాలక సంఘ కార్యాలయములో కమీషనరు గారిచే కాని, లేదా వారి అనుమతి పొందిన అధికారిచే కాని బహిరంగ వేలం నిర్వహింపబడును. వేలములో పాల్గొను పాటదారులు ఈ దిగువసుదహరింపబడిన ధరావత్తు చెల్లించి ధృవపత్రములు తప్పనిసరిగా దాఖలు చేయవలెను.

వ.నెం.	వేలం పాట వివరములు	వేలం ధరవత్తు	సాల్వెన్సీ వివరములు
1.	కూరగాయల సంద్రి మార్కెట్ మరియు మునిసిపల్ సరిహద్దులలోని రోడ్డు మార్జిన్‌లలో రుసుము వసూలు చేసుకొనుట	రూ.3,50,000/-లు	రూ.12,00,000/-లు విలువ గల సాల్వెన్సీ సర్టిఫికేట్ మరియు 15సం.ల ఇ.సి. దాఖలు పర్చవలెను.
2.	కూరగాయల మార్కెట్ లోపలి స్టాల్స్ 1 నుండి 76 వరకు రోజువారి అద్దెలు వసూలు చేసుకొనుట.	రూ.1,50,000/-లు	రూ. 10,00,000/-లు విలువ గల సాల్వెన్సీ సర్టిఫికేట్ మరియు 15 సం.ల ఇ.సి. దాఖలు పర్చవలెను.
3.	మాంసం మార్కెట్ మరియు జంతు వధశాల ఆశీలు వసూలు చేసుకొనుట.	రూ. 50,000/-లు	రూ.4,00,000/-లు విలువ గల సాల్వెన్సీ సర్టిఫికేట్ మరియు 15 సం.ల ఇ.సి. దాఖలు పర్చవలెను.
4.	చేపల మార్కెట్ ఆశీలు వసూలు చేసుకొనుట.	రూ.35,000/-లు	2,50,000/- లు విలువ గల సాల్వెన్సీ సర్టిఫికేట్ మరియు 15 సం.ల ఇ.సి.దాఖలు పర్చవలెను

పై తెలిపిన గుత్తలలో దేనినైనా, ఎట్టి కారణము తెలుపక నిలుపుదల చేయుట గాని, వాయిదా వేయుట గాని, తిరస్కరించుటకు గాని కమీషనరు గారికి పూర్తి అధికారము కలదు. సాల్వెన్సీ సర్టిఫికేటున్ను సంబంధిత మున్సిపల్ కమీషనరు/యమ్.పి.డి.ఓ/యమ్.ఆర్.ఓ., లచే ధృవీకరించబడవలెను.

ఇతర వివరములను కార్యాలయము పని చేయు వేళలలో సంబంధిత సెక్షన్ వారిని సంప్రదించి తెలుసుకొనవచ్చును.

నోట్:- 1) ధరావత్తు మొత్తమును మున్సిపల్ కమీషనర్, బాపట్ల వారి పేర డిమాండ్ డ్రాఫ్ట్ రూపములో దాఖలు చేయవలెను.
2) వేలము పాట దక్కించుకున్న వారు తప్పనిసరిగా గెజిట్లో నిర్ణయించబడిన స్క్రీపింగ్ ఛార్జీలను నెలవారి కిస్తీలతో చెల్లించవలెను.

సం/- **కమీషనరు**, బాపట్ల పురపాలక సంఘం

ఉమ్మడి జిల్లా వక్ఫ్ అధికారిగా మొహమ్మద్ హుస్సేన్

గుంటూరు, మార్చి 21 (ఆంధ్రజ్యోతి): ఉమ్మడి గుంటూరు జిల్లా వక్ఫ్ అధికారిగా మొహమ్మద్ హుస్సేన్‌ని రాష్ట్ర వక్ఫ్‌బోర్డు సీఈవో నియమించారు. ఉమ్మడి గుంటూరుతో పాటు ప్రకాశం, ఎస్‌పీఎస్‌ఆర్ నెల్లూరు జిల్లాలకు కూడా ఆయన్నే బోర్డు నియమించింది. ఈ మేరకు శుక్రవారం సాయంత్రం ఉత్తర్వులు వెలువడ్డాయి.

గంజాయి కేసులో రౌడీషీటర్‌కు 8 నెలల శిక్ష

గుంటూరు, మార్చి 21 (ఆంధ్రజ్యోతి): గంజాయి కేసులో రౌడీషీటర్‌కు ఎక్సైజ్, ప్రొహిబిషన్ ప్రత్యేక జ్యుడీషియల్ మేజిస్ట్రేట్ కోర్టు న్యాయమూర్తి జస్టిస్ జి స్పందన ఎనిమిది నెలల కఠిన కారాగార శిక్ష విధిస్తూ శుక్ర వారం తీర్పు చెప్పారు. కేసు వివరాలలోకి వెళితే...2017జనవరి 22న తేదీన సాయంత్రం 07:00 గంటలకు రౌడీషీటర్ పాదర్తి రమేష్ ఎస్‌విఎన్ కాలనీలోని ఎన్‌టీఆర్ విగ్రహం వద్ద గంజాయి విక్రయిస్తుండగా పోలీసులు అరెస్ట్ చేసి అతని నుంచి 250 గ్రాముల గంజాయి స్వాధీనం చేసుకున్నారు. పట్టాభిపురం పోలీసుల కేసు దర్యాప్తులో నిందితుడు గంజాయి విక్రయాన్ని ఆదాయ వనరుగా చేసుకొని జీవిస్తున్నాడని తెలిసింది. నిందితుడు పాదర్తి రమేష్‌పై పట్టాభిపురం పోలీస్ స్టేషన్‌లో రౌడీషీట్ కూడా నమోదు కావడంతో అతనిని రిమాండ్‌కు తరలించారు. నిందితుడి మీద అప్పటికే పట్టాభిపురం పోలీస్‌స్టేషన్లో నమోదైన మోసం కేసులో గుంటూరు జిల్లా జైలు లో శిక్ష అనుభవిస్తుండగా అతడిని జైలు నుంచి నేరుగా కోర్టులో హాజరు పరిచారు. ఈ కేసులో రమేష్‌ను దోషిగా నిర్ధారించి, నిందితుడికి న్యాయమూర్తి స్పందన ఎనిమిది నెలల పాటు కఠిన జైలు శిక్ష విధించారు.

తీరంలో సీఐఎస్‌ఎఫ్ సైకిల్ ర్యాలీ

చెరుకుపల్లి, మార్చి 21 (ఆంధ్రజ్యోతి): సీఐఎస్‌ఎఫ్ 56వ వార్షికోత్సవం సందర్భంగా దేశవ్యాప్తంగా తీరప్రాంతాలలోని మత్స్యకారులకు అవగాహన కల్పించడానికి సైక్లోథాన్-2025పేరుతో సైకిల్ ర్యాలీ నిర్వహిస్తున్నట్లు డిప్యూటీ కమాండెంట్ ఫ్రిషబ్ తెలిపారు. శుక్రవారం ఈ బృందం చెరుకుపల్లిలోని ఆర్యవైశ్య కల్యాణమండపంలో విశ్రాంతి కోసం ఆగారు. ఈ సందర్భంగా నిర్వహించిన విలేకరుల సమావేశంలో సీఐఎస్‌ఎఫ్ డిప్యూటీ కమాండెంట్ ఫ్రిషబ్ మాట్లాడుతూ తమ ఈ సైకిల్ యాత్ర కేంద్ర హోంమంత్రి అమిత్ షా సూచనతో ఈ నెల 7వ తేదీన ప్రారంభమయ్యిందని ఈనెల 31న కన్యాకుమారి చేరడంతో ముగుస్తుందని చెప్పారు. ఈ యాత్ర రెండురూట్లలలో జరుగుతుందని తూర్పుతీరప్రాంతంలో ఒక బృందం, పశ్చిమ తీరప్రాంతంలో ఒకబృందం యాత్ర చేస్తుందని చెప్పారు. ఈ యాత్ర ముఖ్యఉద్దేశం తీరప్రాంత గ్రామాలలోని మత్స్యకారులకు గత విధుల గురించి వివరిస్తామన్నారు. ముఖ్యంగా డ్రగ్స్ నార్కోటిక్స్, తీవ్రవాదుల రవాణా గురించి వివరించామన్నారు. తీరప్రాంతంలో ఎవరైనా అనుమానితులు కనబడితే దగ్గరలో ఉన్న కోస్టుగార్డ్‌కిగాని, పోలీస్‌స్టేషన్‌గాని తెలియజేయాలన్నారు. ఆంధ్రప్రదేశ్‌లోని ప్రజల నుంచి తమ సైకిల్‌యాత్రకు అపూర్వమైన మద్దతు లభిస్తుందని దానికి ఆంధ్రప్రదేశ్ ప్రజలకు ధన్యవాదాలు తెలియజేస్తున్నామని చెప్పారు.



సీఐఎస్‌ఎఫ్ బృందంతో డిప్యూటీ కమాండెంట్ ఫ్రిషబ్



ఉద్యోగావకాశాలు

→ **Wanted Teachers for all Subjects** for a New School. Visit our office in housing board beside saibaba temple. H. No: 89-4-508, Guntur. 9494805749. AJG-204389

→ గుంటూరు అడ్వకేట్ ఆఫీస్ నందు పనిచేయుటకు అనుభవం కలిగిన కంప్యూటర్ ఆపరేటర్లు కావలెను ఆకర్షణీయమైన జీతం కలదు. ఇంటర్వ్యూ సమయం 11 నుంచి సాయంత్రం 6:00 వరకు. సంప్ర॥ 9553749435, 95152 59047. RK-2053

→ **Wanted Marketing Executives,** Echo Technicians (male) - 1 to 5 Experience for a renowned 100 Bedded Hospital in Guntur, Call or Whats App Resumes on 94882 23333 Walk-in Interview 21st to 30th March,10am to 5pm. AJG-210573

WANTED D.T.P OPERATOR

→ పేజ్‌మేకర్, ఫోటోషాప్, మ్యాథ్‌టైప్ నందు అనుభవం గల లేడీ డిటిపి ఆపరేటర్ కావలెను. మారుతినగర్, ఏలూరు రోడ్, విజయవాడ. సంప్ర: సెల్ నెం.97030 07042 AJB- 209429

గోల్డ్ ఫైనాన్స్

బంగారం కొనబడును

→ బంగారం కొనబడును, బ్యాంకులలో, ఇతర ప్రైవేట్ సంస్థలలో తాకట్టులో ఉన్న మీ బంగారం మా డబ్బుతో విడిపించి అధిక ధరకు తీసుకుంటాం. (స్పాట్ క్యాష్) సంప్ర : 88024 89999 AJB-209327

అమ్మకము

→ గుంటూరు అమరావతి రోడ్డు, గోరంట్ల అంజలీ 1 అప్రూవల్ వెంచర్ నందు పడమర ఉత్తరం 40 ft రోడ్డులో 138 గజాలలో 2BHK G+1 అమ్మకానికి కలదు. సంప్ర॥ 72888 44999. AJG-210515

రియల్ ఎస్టేట్

→ గుంటూరు జిల్లాలో శ్రీభ్రమరాంబపురం కాలనీ & జనచైతన్య ప్లాట్స్ & UDA అప్రూవ్ ప్లాట్స్ & పొలములు. అ/కొ. స్పాట్ రిజిస్ట్రేషన్. మన్నెం లతీష్ గౌడ్. Ph : 9848986831. SJAA-372

PLOT FOR SALE

→ గుంటూరు పెదపలకలూరులోని మౌర్య వెంచర్‌లో హాస్పటల్ ప్రక్కన 2 & 3 ప్లాటు 768 చదరపు గజాల తూర్పు, ఉత్తరం & పడమర ప్లాటు అమ్మబడును. మరియు డెవలప్‌మెంట్‌కి ఇవ్వబడును. Ph: 9440108851. RK-2056

సర్వీసెస్

→ ఎస్ రిచ్ కన్‌స్ట్రక్షన్ & ఇంటీరియర్స్ : తక్కువ రేటు - మన్నికైన నిర్మాణం - అద్భుతమైన ఎలివేషన్ - అదిరిపోయే ఇంటీరియర్స్. మీ కలల ఇంటిని, నిర్మాణ మరియు ఇంటీరియర్స్ రంగంలో 16 సం॥ల పైగా అనుభవం కలిగిన ఇంజనీర్ నిపుణులచే నిర్మించుకోండి. మెటీరియల్ కాంట్రాక్టుతో, ఇంటి నిర్మాణం & ఇంటీరియర్ చేయబడును. Ph: 9676991122. AJG-210521

CHANGE OF NAME

CHANGE OF SUR NAME

→ I, CHINTALA AKKARAO (Old Name), S/o CHINTHALA VASANTHARAO, R/o. Door No. 2-108, Gudivada Village, Tenali Mandal, Guntur District - 522307, Andhra Pradesh. Hence, I have changed my sur name to CHINTHALA AKKARAO (New Name) S/o CHINTHALA VASANTHARAO. Hereafter my sur name is known as CHINTHALA AKKARAO AJG-210246

ఆంధ్రజ్యోతిలో క్లాసిఫైడ్ ప్రకటనల కొరకు
ఈ క్రింది నెంబరును సంప్రదించగలరు
99854 03281
సమయం :
ఉ॥ 10:00 గం॥ల నుండి
సా॥ 06:00 గం॥ల వరకు
(సోమవారం నుండి శనివారం వరకు)

పాఠకులకు ముఖ్య గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో నిజానిజాలు క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు ప్రకటించిన లేదా ప్రచురించిన క్లెయిమ్‌లతో ఆంధ్రజ్యోతి సంస్థకు ఏవిధమైన సంబంధం లేదు. ప్రకటనలకు సంబంధించి పాఠకులు బ్యాంక్ అకౌంట్ల ద్వారా/ ఇతరత్రా నమ్మించబడిన /క్లెయిమ్స్‌కు, చట్ట వ్యతిరేక మోసాలకు ప్రకటనదారునితో జరుపబడు లావాదేవీలకు ఆంధ్రజ్యోతి సంస్థ/ యాజమాన్యం ఎటువంటి బాధ్యత వహించదు. పాఠకులు ఈ విషయాన్ని ముఖ్యంగా గమనించగలరు.

మేనేజర్ - ఏడీవిటి

సదా మీ సేవలో



అచిరకాలంలోనే అశేష ప్రజాదరణ చూరగొన్న **ఆంధ్రజ్యోతి**కి చందాదారులుగా చేరాలనుకుంటున్నారా!

ఈ ఫోన్ నెంబర్లకు ఫోన్ చేసి చెపితే చాలు మా సిబ్బంది తక్షణం మీకు పత్రిక అందే ఏర్పాటు చేస్తారు. అంతేకాదు. పత్రిక పంపిణీలో మీరు ఏమైనా అసౌకర్యం ఎదుర్కొంటున్న యెడల నిస్సంకోచంగా ఫోన్ చేసి చెప్పవచ్చు. మా సిబ్బంది సదా మీ సేవకు సిద్ధంగా ఉంటారు

గుంటూరు 1 టౌన్	- 97036 18725
గుంటూరు 2 టౌన్	- 99854 01056
తెనాలి	- 99854 11202
నరసరావుపేట	- 99854 11206
బాపట్ల	- 99663 35084
పిడుగురాళ్ళ	- 93909 05725
మంగళగిరి	- 93986 73618
అమరావతి	- 95027 86195
పొన్నూరు	- 97042 99094
రేపల్లె	- 99854 12254
చిలకలూరిపేట	- 98852 71281
వినుకొండ	- 99662 50266
మాచర్ల	- 88861 19952
సత్తెనపల్లి	- 91103 23914
ప్రత్తిపాడు	- 63004 34285

సర్క్యులేషన్ మేనేజర్ : 99854 11214

ఇట్లు: బ్రాంచ్ మేనేజర్

बैंक ऑफ़ इंडिया BOI బ్యాంక్ ఆఫ్ ఇండియా

అసెట్ రికవరీ శాఖ

10-1-1199/2, PTI బిల్డింగ్, 3వ అంతస్తు, A.C. గార్డ్స్, హైదరాబాద్-500004. ఫోన్: 7981022210, 9505544515.
ఇ-మెయిల్ : AssetRecoveryBranch.Telangana@bankofindia.co.in

SARFAESI చట్టం, 2002 మరియు అందులో రూపొందించబడిన నియామాల (రూల్ 8(6) నిబంధన చూడగలరు) క్రింద స్థిరాస్తుల అమ్మకం కొరకు ప్రకటన

SARFAESI చట్టం, 2002 మరియు అందులో రూపొందించబడిన నియమాల క్రింద ఈ అమ్మకం ప్రకటన జారీ చేయడానికి మరియు అమ్మకం యొక్క అన్ని హక్కులను వినియోగించుకొనుటకు బ్యాంక్ ఆఫ్ ఇండియా అధీకృత అధికారి అయిన దిగువ సంతకందారు పూర్తి హక్కులు కలిగి ఉన్నారు. **బ్యాంక్ ఆఫ్ ఇండియా** సెక్యూర్డ్ క్రెడిటార్‌కు తనఖాపెట్టిన/చార్జ్ చేసిన, బ్యాంక్ ఆఫ్ ఇండియా అధీకృత అధికారిచే నిర్మాణాత్మక / భౌతిక స్వాధీనం చేసుకొనబడినట్టి దిగువ వివరించబడిన స్థిరాస్తులు దిగువ వివరించబడిన రుణగ్రహీతలు మరియు హామీదారుల నుండి బ్యాంక్ ఆఫ్ ఇండియా సెక్యూర్డ్ క్రెడిటార్‌కు చెల్లించవలసిన దిగువ వివరించబడిన బకాయిలను రాబట్టుకొనుటకు "ఎక్కడ ఎలా ఉన్నది అలా", "అక్కడ ఏమున్నదో అది" మరియు "అక్కడ ఉన్నది ఉన్నట్లు" ప్రాతిపదికన **25.04.2025** తేదీన ఇ-వేలం ద్వారా విక్రయించబడునని మీకు / రుణగ్రహీతలకు / హామీదారులకు / తనఖాదారులకు ఇందుమూలంగా నోటీసు ఇవ్వడమైనది.

1) సాధారణ ప్రజానీకం మరియు ఆసక్తిగల కొనుగోలుదారులు ఏదేని ఆస్తి కొనుగోలుకు సంబంధించి బిడ్‌లో పాల్గొనుటకు ఏదేని విచారణ కొరకు మరియు ఇందుకు సంబంధించి అన్ని ఇతర విషయాల కొరకు (నియమ నిబంధనలో తెలిపిన విధంగా వారి ఆన్‌లైన్ బిడ్ దాఖలు చేయుట మినహా) లేదా ఏదేని విచారణ వివరాలు పొందుటకు పైన తెలిపిన శాఖను సంప్రదించవలసినదిగా సూచించబడుచున్నారు. 2) మూడవ పార్టీలకు చెల్లించవలసిన ఏదేని దాని కొరకు లేదా ఇందుకు సంబంధించి ఏదేని మూడవ పార్టీతో కాగోరు కొనుగోలుదారులు, సాధారణ ప్రజానీకం ఏవేని వ్యవహారాలు జరిపితే దానికి బ్యాంక్ ఎలాంటి బాధ్యత వహించదు/ జవాబుదారీ కాదు అని సాధారణ ప్రజానీకం/ ఆసక్తిగల కొనుగోలుదారులను హెచ్చరించడమైనది. అది వారి సొంత బాధ్యత మరియు వ్యయ ప్రయాసలపై నిర్వహించుకొనవచ్చును. 3) బిడ్డింగ్ ప్రాసెసింగ్ కోట్ చేసిన వారి అంతిమ బిడ్ మొత్తాన్ని మాత్రమే బ్యాంకుకు ఆస్తి యొక్క కృతార్థ బిడ్డరుచే మొత్తం చెల్లించబడాలని తెలియజేయడమైనది (నియమ నిబంధనల ప్రకారం) + వర్తించు పన్నులు (అమ్మకం సర్టిఫికెట్ నమోదు నిమిత్తం స్టాంపు డ్యూటీ, చార్జీలు/ఫీజులు బిడ్డరుచే విడిగా చెల్లించబడాలి. 4) ఏదేని యస్ఆర్ఓ వద్ద ఆస్తి రిజిస్ట్రేషన్‌కు సంబంధించి బ్యాంక్‌కు తెలియరాని ఏదేని నిషేధం ఉన్నదేమోనని ఆస్తి నమోదు గురించి తమకుతాము కొనుగోలుదారులు సంతృప్తి చెందవలెను. 5) కాగోరు బిడ్డర్లు బిడ్ దాఖలు చేసే ముందు ఆస్తిపై ఏవేని చట్టబద్ధమైన / ప్రభుత్వ / మునిసిపాలిటీ క్లెయిమ్‌లు అనగా ఆస్తి పన్ను, ఎలక్ట్రిసిటీ, వాటర్, వెల్ఫేర్ అసోసియేషన్ నిర్వహణ బకాయిలు లేదా ఏవేని ఇతర బకాయిలు మొదలగు వాటి గురించి వివరాలు పొందవలెను మరియు తమకుతాము సంతృప్తి చెందవలెను. 6) సదరు ఇ-వేలం ఆస్తి / ఆస్తులకు సంబంధించి భవిష్యత్‌లో ఏవేని వ్యాజ్యాలు ఎదురయ్యే విషయంలో సదరు వేలం అట్టి వ్యాజ్యం ఫలితానికి లోబడి ఉంటుందని కాగోరు బిడ్డర్లు గమనించవలెను. 7) కాగోరు బిడ్డర్లు బిడ్ దాఖలు చేసే ముందు సరియైన / స్వతంత్ర విచారణ చేసుకోవలెను.

అమ్మకం తేది & సమయం : 25.04.2025 న ఉ. 11.00 గం.ల నుండి సా. 5.00 గం. వరకు (అమ్మకం ముగిసే వరకు బహుళ విస్తరణలతో)

క్ర.సం.	రుణగ్రహీతలు మరియు హామీదారుల వివరాలు మరియు మిగులు బకాయి
1.	మెస్సర్స్ చాంద్ జివెల్స్, 8-2-686/9/5 (బి), పార్క్‌వ్యూ ఎన్‌క్లేవ్, రోడ్డు నం.12, బంజారాహిల్స్, హైదరాబాద్ - 500034; శ్రీ షేక్ సుభాని, 8-2-686/9/5 (బి), పార్క్‌వ్యూ ఎన్‌క్లేవ్, రోడ్డు నం.12, బంజారాహిల్స్, హైదరాబాద్ - 500034; శ్రీ చాంద్ షేక్, 8-2-686/9/5 (బి), పార్క్‌వ్యూ ఎన్‌క్లేవ్, రోడ్డు నం.12, బంజారాహిల్స్, హైదరాబాద్ - 500034. **మొత్తం బకాయి:** క్యాష్ క్రెడిట్ మరియు టర్మ్ లోన్ ఫెసిలిటీస్‌కు సంబంధించి **రూ.1,55,06,378.85** ప్లస్ 28.06.2016 నుండి కాంట్రాక్చువల్ రేటు వంతున వడ్డీతో పాటు వ్యయాలు, ఖర్చులు మొ.వి. ఏదైనా తిరిగి చెల్లించబడిన పాక్షిక మొత్తం తగ్గించి.
	స్థిరాస్తి వివరణ: శ్రీమతి షేక్ జానీబీ, శ్రీమతి షేక్ జానీబీ మరణం తరువాత, ఆమె కుమారుడు శ్రీ సుభాని షేక్ పేరున గల ఆంధ్రప్రదేశ్, గుంటూరు టౌన్, మండలం మరియు జిల్లా, రాఘవనగర్ వద్దగల సర్వే నం.455/2 (పాత సర్వే నం.455), అసెస్‌మెంట్ నం.16349లోని ఇ.నం.6-9-96 (కొత్త నం.54-5-1504) వద్దగల 102 చ.గజాలు లేదా 85.28 చ.మీటర్ల విస్తీర్ణం గల భూమి మరియు అందులో నిర్మించబడిన భవనంతో పాటు కట్టడాలు, నిర్మాణాలు, సర్వీసులు మరియు సదుపాయాలు యావత్తు మరియు **సరిహద్దులు: ఉత్తరం:** నవభారత్ కాలని, **దక్షిణం:** రోడ్డు, **తూర్పు:** ఇ.నం.15-11-103, **పశ్చిమం:** ఇ.నం.54-5-1503; **సేల్ డీడ్ నం.11696/1984 తేది 24.09.1984;** ఎస్ఆర్ఓ: గుంటూరు (ఆర్.ఓ.); ఎంఓడి నం.**15425/2014** తేది **18.11.2014;** ఎస్ఆర్ఓ: గుంటూరు (ఆర్.ఓ.); స్వాధీనం: భౌతిక
	రిజర్వు ధర : 44.10 లక్షలు; బయానా (EMD) : 4.41 లక్షలు; బిడ్ పెరుగుదల మొత్తం : 0.50 లక్షలు
2.	**M/s పుత్రజయ హోటల్స్ & రిసార్ట్స్ ప్రైవేట్ లిమిటెడ్,** ఇం.నం. 2-11-1/3సి, స్తంభాలగరువు, గుంటూరు, ఆంధ్రప్రదేశ్-522006, **M/s పుత్రజయ హోటల్స్ & రిసార్ట్స్ ప్రైవేట్ లిమిటెడ్,** యూనిట్ హోటల్ గ్రీన్ స్టార్, సాయినగర్, బెంజ్ సర్కిల్ సమీపాన, విజయవాడ, ఆంధ్రప్రదేశ్-520010, **శ్రీ బాలగాని బోసు బాబు, తండ్రి శ్రీ బాలగాని వెంకటేశ్వర్లు,** డైరెక్టర్ మరియు హామీదారు, డోర్ నం.30-8-3, బాలగాని భవన్, అన్నదాన సమాజం రోడ్, దుర్గా అగ్రహారం రోడ్, కృష్ణా జిల్లా, విజయవాడ, ఆంధ్రప్రదేశ్-520002. **శ్రీమతి అల వెంకటేశ్వరమ్మ, భర్త శ్రీ అల బొల్లయ్య (స్వర్గీయ),** డైరెక్టర్ మరియు హామీదారు, డోర్ నం.1-126, పొత్తూరు, గుంటూరు జిల్లా, ఆంధ్రప్రదేశ్-522005, **శ్రీ వాకా వెంకటేశ్వరరావు తండ్రి శ్రీ వాకా సాంబయ్య,** డైరెక్టర్ & సిఇఓ, డోర్ నం.74-24-30ఎ, కాకతీయ బజార్, అశోక్ నగర్, పటమట, కృష్ణా జిల్లా, విజయవాడ, ఆంధ్రప్రదేశ్-520007. **శ్రీ చిలక చంద్రమౌళి, తండ్రి శ్రీ సిహెచ్. వెంకటేశ్వర్లు,** హామీదారు, ఫ్లాట్ నం.సి-1, బిస్మి అపార్ట్‌మెంట్స్, 1వ క్రాస్ రోడ్, జెకెసి కాలేజ్ రోడ్, గుజ్జనగుండ్ల, గుంటూరు జిల్లా, ఆంధ్రప్రదేశ్-522006. **శ్రీమతి అల వెంకటేశ్వరమ్మ, భర్త శ్రీ అల బొల్లయ్య (స్వర్గీయ),** (స్వర్గీయ శ్రీ అల బొల్లయ్య న్యాయవారసులు), డోర్ నం. 1-126, పొత్తూరు, గుంటూరు జిల్లా, ఆంధ్రప్రదేశ్-522005. **కుమారి అల మోహిత గంగ రాజు తండ్రి అల బొల్లయ్య,** (స్వర్గీయ అల బొల్లయ్య న్యాయవారసులు) డోర్ నం.1-126, పొత్తూరు, గుంటూరు జిల్లా, ఆంధ్రప్రదేశ్-522005. **శ్రీ అల వంశీ త్రినాథ్, తండ్రి అల బొల్లయ్య** (స్వర్గీయ శ్రీ అల బొల్లయ్య న్యాయవారసులు) డోర్ నం.1-126, పొత్తూరు, గుంటూరు జిల్లా, ఆంధ్రప్రదేశ్-522005. **కుమారి అల స్నేహ ప్రియ తండ్రి అల బొల్లయ్య** (స్వర్గీయ శ్రీ అల బొల్లయ్య న్యాయవారసులు) డోర్ నం.1-126, పొత్తూరు, గుంటూరు జిల్లా, ఆంధ్రప్రదేశ్-522005. క్యాష్ క్రెడిట్ మరియు టర్మ్ లోన్ సౌకర్యాలకు సంబంధించి **రూ. 2,41,93,712.50** ప్లస్ 30.12.2020 నుండి కాంట్రాక్చువల్ రేట్ వంతున వడ్డీ మరియు ఏదైనా చెల్లించిన మొత్తం తగ్గించుకుని వ్యయాలు, ఖర్చులు బకాయిగా ఉన్నాయి.
	స్థిరాస్తి వివరణ:(శ్రీ అల బొల్లయ్య (స్వర్గీయ) పేరున కలిగిన ఆంధ్రప్రదేశ్, గుంటూరు జిల్లా, నల్లపాడు ఎస్ఆర్ఓ, పొత్తూరు గ్రామపంచాయతీ, డి.నం. 1-85/1 సమీపాన, ఆర్ఎస్ నం. 116-బి-1బి, 117-ఎ & 117-బి1 వద్ద గల 6417.84 చ.గజాలు లేదా 5366.13 చ.మీటర్ల విస్తీర్ణం కలిగిన భూమి ఆస్తి యావత్తు. **సరిహద్దులు: ఉత్తరం:** ఇతరుల ఆస్తి, **దక్షిణం:** వాగు, **తూర్పు:** శ్రీమతి వేల్పూరి మస్తానమ్మ ఆస్తి, **పశ్చిమం:** శ్రీ విమల సాంబశివరావు ఆస్తి, **డాక్యుమెంట్ నం. 4434/2017 తేది 27.07.2017 ఎస్ఆర్ఓ : నల్లపాడు, ఎంఓడి: 3729/2019 తేది 12.06.2019,** ఎస్ఆర్ఓ నల్లపాడు: స్వాధీనం: భౌతిక
	రిజర్వు ధర : 248.63 లక్షలు; బయానా : 2.4863 లక్షలు; బిడ్ పెరుగుదల మొత్తం : 0.25 లక్షలు

నియమ నిబంధనలు: 1) ఆస్తి వివరాలు చూడడానికి **https://baanknet.com** దర్శించండి. 2) వెబ్‌సైట్ **https://baanknet.com** ద్వారా 'ఆన్‌లైన్ ఎలక్ట్రానిక్ బిడ్డింగ్' ప్రక్రియ ద్వారా మాత్రమే వేలం అమ్మకం / బిడ్డింగ్ ఉంటుంది. 3) కాగోరు బిడ్డర్లు పోర్టల్ **https://baanknet.com/eauction-psb/bidder-registration** లో తమ పేర్లను వన్‌టైమ్ రిజిస్టర్ చేసుకొని యూజర్ ఐడి మరియు పాస్‌వర్డ్ పొందవలెను. సదరు పోర్టల్‌లో ఆన్‌లైన్ ఇ-వేలంలో పాల్గొనుటకు వారు అప్పుడు అనుమతించబడతారు. బయానా వారి వాలెట్‌కు డిపాజిట్ చేయబడాలి. 4) ఏ సమయంలోనైనా కనీసం మొదటి బిడ్ పెంపుదల మొత్తం కంటే మీ బిడ్ మొత్తం రిజర్వు ధర కంటే ఎక్కువగా ఉండాలి మరియు బిడ్లు పై తెలిపిన పోర్టల్ ద్వారా ఆన్‌లైన్ విధానంలో దాఖలు చేయాలి మరియు బిడ్డరు ఇ-వేలంలో పాల్గొనుటకు బయానా కొరకు వారి వాలెట్‌లో తగిన బ్యాలెన్స్‌ను కలిగియుండవలెను. 5) కాగోరు బిడ్డర్లు ఇ-వేలంలో పాల్గొనుట మరియు నమోదు కొరకు చెల్లుబాటగు ఇ-మెయిల్ చిరునామా & మొబైల్ నం. కలిగి ఉండవలెను. 6) బిడ్డర్లు ఇ-వేలం అమ్మకంలో పాల్గొనుట మరియు వారి బిడ్లు దాఖలు చేయుటకు ముందు ఇ-వేలం అమ్మకపు సవివర నియమ నిబంధనల కొరకు మా వెబ్‌సైట్ **https://www.bankofindia.co.in/Tender** దర్శించవలసిందిగా సూచించబడుతున్నారు. 7) సెక్యూర్డ్ క్రెడిటార్ బ్యాంక్ ఆఫ్ ఇండియా వెబ్‌సైట్ **https://www.bankofindia.co.in/** లో ఏర్పాటు చేయబడిన నియమ నిబంధనలకు లోబడి అమ్మకం ఉంటుంది. 8) సంబంధిత శాఖ యొక్క ముందస్తు అనుమతితో ఆస్తిని తనిఖీ చేసుకొనవచ్చును. సంప్రదించాల్సిన వారి వివరాలు పైన పొందుపర్చబడినవి. 9) అమ్మకం క్రింద కొనుగోలుదారులకు ఏవేని భూములను డీమార్కేట్ చేయడానికి బ్యాంకు బాధ్యత వహించదు.

గమనిక: విజయవంతమైన బిడ్డర్లు బయానాతో కలుపుకొని అమ్మకం ధరలో 25 శాతాన్ని అమ్మకం యొక్క అదే రోజున లేదా మరుసటి పని రోజుకు మించకుండా చెల్లించవలెను మరియు అమ్మకం ధరలో మిగిలిన మొత్తాన్ని వారికి అమ్మకం తెలియజేయబడిన యొక్క అంగీకారం / నిర్ధారణ నుండి 15 రోజులలోగా చెల్లించవలెను. పైన పేర్కొన్న నిర్దేశిత గడువులోగా మొత్తంలో 25% మొత్తాన్ని లేదా మిగతా మొత్తాన్ని చెల్లించడంలో విఫలమైనచో, అమ్మకం రద్దు చేయబడును మరియు ఈ బిడ్‌కు సంబంధించి బిడ్డర్లచే డిపాజిట్ చేయబడిన మొత్తం బిడ్డర్లకు ఎలాంటి తదుపరి నోటీసు లేకుండా జప్తు చేసుకోబడును. ఈ విషయంలో బిడ్డర్ల ఆస్తి సంబంధించి లేదా అందులో భాగానికి అన్ని క్లెయిమ్‌లు వదులుకోవలసి ఉంటుంది. తదుపరిగా ఆస్తి విక్రయించబడును మరియు విజయవంతమైన బిడ్డర్‌కు ఎలాంటి వడ్డీ చెల్లించబడదు మరియు తదుపరిగా ఎట్టి పరిస్థితులలోను బిడ్డర్లచే వడ్డీ చెల్లింపు కొరకు ఎలాంటి క్లెయిం చేయబడదు.

తేది: 22.03.2025, ప్రదేశం : హైదరాబాద్ సం/- అధీకృత అధికారి, బ్యాంక్ ఆఫ్ ఇండియా

బీసీలకు వెన్నుదన్నుగా ఆదరణ-3 పథకం

● టీడీపీ బీసీ విభాగం జిల్లా అధ్యక్షుడు వేములకొండ

గుంటూరు, మార్చి 21(ఆంధ్రజ్యోతి): బీసీలకు వెన్నుదన్నుగా ఉండే ఆదరణ-3 పథకాన్ని జిల్లాలో ప్రవేశపెట్టడం హర్షణీయమని టీడీపీ బీసీ విభాగం జిల్లా అధ్యక్షుడు వేములకొండ శ్రీనివాస్ అన్నారు. జిల్లా బీసీ వెల్ఫేర్ అధికారి కే.మయూరి ఆధ్వర్యంలో శుక్రవారం నిర్వహించిన అవగాహనా కార్యక్రమంలో ఆయన పాల్గొని పలు సలహాలు, సూచనలు అందజేశారు. ఆయన మాట్లాడుతూ కూటమి పాలనలో బీసీలంతా సంతోషంగా ఉన్నారన్నారు. కుల వృత్తులు చేసుకునే బీసీలకు చేయూతగా ఉండే ఆదరణ పథకాన్ని మొట్టమొదటిసారిగా చంద్రబాబు ప్రవేశపెట్టారు. బీసీలకు ఆధునిక పనిముట్లు ఇస్తే వారు నైపుణ్యంలో మరింత అభివృద్ధి చెందుతారన్నారు. గతంలో కుల వృత్తులను బట్టి రూ.10 వేల నుంచి 30 వేల ఖరీదు చేసే ఆధునిక పనిముట్లను అందజేశారని చెప్పారు.



ఆదరణ-3 అవగాహన కార్యక్రమంలో పాల్గొన్న బీసీ నేతలు

వర్గీకరణతోనే సామాజిక న్యాయం!

● ఏపీ లిడ్ క్యాప్ చైర్మన్ పిల్లి మాణిక్యరావు

గుంటూరు, మార్చి 21(ఆంధ్రజ్యోతి) : ఎస్సీ వర్గీకరణకు శాసనసభలో ఆమోదం తెలిపి సామాజిక న్యాయానికి చట్టబద్ధత కల్పించిన ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడికి ఏపీ లిడ్ క్యాప్ చైర్మన్ పిల్లి మాణిక్యరావు శుక్రవారం ఒక ప్రకటనలో కృతజ్ఞతలు తెలిపారు. అనివార్యంగా ఉన్న కుల వ్యవస్థలో అన్ని కులాలకు ప్రాధాన్యం, హక్కులు, అవకాశాలు కల్పనకు కృషి చేసేది ఒక్క తెలుగుదేశం పార్టీ మాత్రమేనని ఆయన అన్నారు. ఎస్సీ వర్గీకరణకు మొదట్లో ఆర్డినెన్స్ తీసుకొచ్చినా, 2000 సంవత్సరం నుంచి 2004 వరకు అమలు చేసినా, నేడు సుప్రీంకోర్టు సూచన మేరకు రాష్ట్రంలో ఈ సమస్యకు శాశ్వత పరిష్కారం చూపించడం చంద్రబాబుకే సాధ్యమైందన్నారు. వర్గీకరణతోనే నిజమైన సామాజిక న్యాయం సాధ్యమని చెప్పిన అంబేడ్కర్ మాటనే బాటగా భావించిన ప్రభుత్వం వర్గీకరణకు పచ్చ జెండా ఊపిందన్నారు.

రోగుల ఫిర్యాదులను పరిష్కరిస్తాం

● డాక్టర్ శనక్కాయల ఉమాశంకర్

గుంటూరు మెడికల్, మార్చి 21 (ఆంధ్రజ్యోతి): గుంటూరు ప్రభుత్వ సమగ్రాస్పత్రి అత్యవసర వైద్య విభాగం క్యాజువాల్టీ సమీపంలో ఏర్పాటు చేసిన ఫిర్యాదుల బాక్స్‌ను శుక్రవారం వైద్యాధికారుల సమక్షంలో తెరిచారు. బీజేపీ గుంటూరు తూర్పు నియోజకవర్గ కన్వీనర్, ఆసుపత్రి అభివృద్ధి సంఘం సభ్యుడు డాక్టర్ శనక్కాయల ఉమాశంకర్‌తో పాటు ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ ఎస్ఎస్‌వి రమణ తదితరులు పాల్గొన్నారు. డాక్టర్ ఉమాశంకర్ మాట్లాడుతూ రోగులకు ఆసుపత్రిలో ఏమైనా సమస్యలు ఉంటే తమ ఫిర్యాదులను ఈ బాక్స్‌లో వేయాలని సూచించారు. తమకు అందిన ఫిర్యాదులను పరిశీలించి రోగులకు తగిన న్యాయం చేస్తామని ఆయన వెల్లడించారు.



ఫిర్యాదుల బాక్స్‌ను పరిశీలిస్తున్న ఉమాశంకర్, రమణ

దేశాభివృద్ధిలో యువత పాత్ర కీలకం

● ఎమ్మెల్సీ ఆలపాటి రాజేంద్ర ప్రసాద్

గుంటూరు (విద్య), మార్చి 21 (ఆంధ్రజ్యోతి) : దేశం అభివృద్ధిలో ముందుకు వెళ్లాలంటే యువత పాత్ర చాలా కీలకంగా ఉంటుందని, ఎమ్మెల్సీ ఆలపాటి రాజేంద్రప్రసాద్ అన్నారు. స్థానిక టీజేపీఎస్ కళాశాలలో శుక్రవారం వికసిత్ భారత్ యూత్ పార్లమెంట్ జిల్లా స్థాయి పోటీల సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. ఆలపాటి రాజేంద్ర ప్రసాద్ మాట్లాడుతూ యువత అన్ని రంగాల్లో ప్రగతి సాధించాలని విజ్ఞప్తి చేశారు. బీజేపీ నాయకుడు వి.జయ ప్రకాష్ నారాయణ మాట్లాడుతూ ఓకే దేశం ఓకే ఆలోచన అనే నినాదమే వికసిత్ భారత్ అని చెప్పారు. వర్సిటీ ఎన్ఎస్ఎస్ కోఆర్డినేటర్ ప్రొఫెసర్ వి.దివ్య తేజో మూర్తి ప్రసంగిస్తూ యువత ఆలోచనలకు పదును పెడితే గొప్ప స్థాయికి వెళ్లవచ్చని చెప్పారు. ఈ కార్యక్రమంలో కళాశాల కార్యదర్శి కేవీ బ్రహ్మం, ప్రిన్సిపల్ డాక్టర్ అనిత దేవి, విశ్రాంత ఏఆర్వో ఏ.శేషగిరి, వర్సిటీ అధ్యాపకులు డాక్టర్ బి.ఉదయ ప్రకాశ్, నెహ్రూయువ కేంద్రం కోఆర్డినేటర్ కిరణ్మయి దేవిరెడ్డి, యూత్ పార్లమెంట్ నోడల్ అధికారి డాక్టర్ జేవీ సుధీర్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న ఆలపాటి రాజేంద్రప్రసాద్

వర్సిటీ అంతర్ కళాశాల బేస్ బాల్ విజేత ఆర్‌వీఆర్ అండ్ జేసీ

గుంటూరు (విద్య), మార్చి 21 (ఆంధ్రజ్యోతి): స్థానిక చౌడవరంలోని ఆర్‌వీఆర్ అండ్ జేసీ ఇంజనీరింగ్ కళాశాలలో రెండు రోజుల నుంచి జరుగుతున్న ఆచార్య నాగార్జున యూనివర్సిటీ అంతర్ కళాశాలల బేస్ బాల్ (మెన్) టోర్నమెంట్ పోటీలు శుక్రవారం ఘనంగా ముగిసాయి. ఉత్కంఠభరితమైన మ్యాచ్‌లతో సాగిన ఈ టోర్నమెంట్‌లో ఆర్‌వీఆర్ అండ్ జేసీ ఇంజనీరింగ్ కళాశాల జట్టు విజేతగా నిలిచి, విన్నర్ ట్రోఫీని కైవసం చేసుకుంది. రన్నర్ ట్రోఫీని ఏఎన్‌యూ కాలేజీ ఆఫ్ ఫిజికల్ ఎడ్యుకేషన్ జట్టు గెలుచుకోగా, తృతీయ స్థానంలో ఎంఏఎం పీజీ కాలేజీ, నాల్గొవ స్థానంలో సీఆర్ కాలేజీ జట్లు నిలిచి ట్రోఫీలను అందుకున్నారు. ఈ టోర్నమెంట్‌లో మెరుగైన ప్రదర్శన కనబరిచిన క్రీడాకారులతో ఏఎన్‌యూ సాఫ్ట్‌బాల్ (మెన్) జట్టును సెలెక్షన్ కమిటీ సభ్యులు ఎంపిక చేశారు. విద్యార్థులకు బహుమతులను అధ్యక్ష, కార్యదర్శులు డాక్టర్ రాయపాటి శ్రీనివాస్, రాయపాటి గోపాలకృష్ణ అందజేశారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ డాక్టర్ కొల్లా శ్రీనివాస్, ఆర్ అండ్ డీ డైరెక్టర్ డాక్టర్ కే రవీంద్ర, ఫైనాన్స్ అండ్ అడ్మినిస్ట్రేషన్ డైరెక్టర్ డాక్టర్ ఎన్‌వీ శ్రీనివాసరావు, ఫిజికల్ డైరెక్టర్స్ డాక్టర్ పి.గౌరీశంకర్, డాక్టర్ ఎం.శివరామకృష్ణ, ఆచార్య నాగార్జున యూనివర్సిటీ టోర్నమెంట్ పరిశీలకులు డాక్టర్ సూర్యనారాయణ, ఏఎన్‌యూ సెలెక్షన్ కమిటీ మెంబర్స్ డాక్టర్ పాతూరి శ్రీనివాస్, డాక్టర్ ఎం.బుచ్చిబాబు, డాక్టర్ రాజా మెరిసిన్ బాబు, జే.ప్రేమ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.



విజేతలకు ట్రోఫీ అందజేస్తున్న డాక్టర్ కొల్లా శ్రీనివాస్ తదితరులు

తటాకాన్ని తలపిస్తోన్న బీఆర్ స్టేడియం

● మురుగునీటితో ఇబ్బందులు పడుతోన్న వాకర్స్

● పట్టించుకోని అధికారులు

గుంటూరు, మార్చి 21(ఆంధ్రజ్యోతి): నిత్యం పెద్ద సంఖ్యలో వాకింగ్ చేసే బీఆర్ స్టేడియంలో మురుగునీరు చెరువును తలపిస్తోంది. అధికారుల అలసత్వం, సిబ్బంది నిర్లక్ష్యం వెరసి స్టేడియం లో మురుగునీరు తటాకాలుగా మారింది. కొన్ని రోజులుగా ఇదే సమస్యతో వాకర్స్ తీవ్ర ఇబ్బందులు పడుతోన్నారు. నగరంలో క్రీడలకు కీలకమైన బీఆర్ స్టేడియంలో ఉదయం, సాయంత్రం వేళల్లో పాతగుంటూరుతో పాటు పరిసర ప్రాంతాల నుంచి పెద్ద సంఖ్యలో వాకర్స్ వస్తుంటారు. అటువంటి స్టేడియంలో కనీస సదుపాయాలు కల్పించటంలో అధికారులు విఫలమవుతున్నారన్న విమర్శలు వినిపిస్తున్నాయి. ఎండకు దుమ్ము లేస్తోన్నా పట్టించుకోవటం లేదని, మరోవైపు కొన్ని రోజులుగా నీటితో చెరువులను తలపిస్తున్నా అధికారులు పట్టించుకున్న దాఖలాలు లేవని ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా అధికారులు చెరువులను తలపించే నీటి సమస్యను పరిష్కరించాలని వాకర్స్ కోరుతున్నారు.



బీఆర్ స్టేడియంలో నిలిచిన మురుగునీరు

నగరపాలక సంస్థలో ఘనంగా ఇఫ్తార్ విందు

గుంటూరు కార్పొరేషన్, మార్చి 21(ఆంధ్రజ్యోతి): గుంటూరు నగరపాలక సంస్థ ఆధ్వర్యంలో ప్రధాన కార్యాలయంలో శుక్రవారం ఇఫ్తార్ విందు ఘనంగా జరిగింది. తొలుత మత పెద్దలు దువా (ప్రార్థన) నిర్వహించారు. కమిషనర్ పులి శ్రీనివాసులు మాట్లాడుతూ రంజాన్ పండుగ ప్రతి ఒక్కరి కుటుంబాల్లో ఆనందం నింపాలని కోరుకుంటున్నామన్నారు. తూర్పు నియోజకవర్గ ఎమ్మెల్యే నసీర్ అహ్మద్ మాట్లాడుతూ సంక్రాంతి సంబరాలు, సెమి క్రిస్మస్, ఇఫ్తార్ విందుల నిర్వహణ ద్వారా జీఎంసి ప్రతి ఒక్కరి మనోభావాలను గౌరవిస్తుందన్నారు. రాష్ట్రంలో కూటమి పాలన ప్రజారంజకంగా జరుగుతుందన్నారు. పశ్చిమ నియోజకవర్గ శాసన సభ్యులు గల్లా మాధవి మాట్లాడుతూ శాంతికి, సహనానికి రంజాన్ మాసం ప్రతీక అన్నారు. గత దుష్ట పాలన నుంచి మంచి పాలనలోకి వచ్చామని, నగరపాలక సంస్థ పరిధిలో ప్రతి ప్రాంతం సమగ్రమైన అభివృద్ధి జరిగేలా కృషి చేస్తామని తెలిపారు. కార్యక్రమంలో ఏపీఐడీసీ చైర్మన్ డేగల ప్రభాకర్, ఏపి ఎల్ఐడీసీ చైర్మన్ పిల్లి మాణిక్యాలరావు, ఏపీటీఎస్ చైర్మన్ మన్నవ మోహనకృష్ణ, టీడీపీ ఫ్లోర్ లీడర్ కోవెలమూడి రవీంద్ర, అదనపు కమిషనర్ ఓబులేసు, అధికారులు, వివిధ డివిజన్ల కార్పొరేటర్లు పాల్గొన్నారు.



జీఎంసీలో జరిగిన ప్రత్యేక నమాజులో పాల్గొన్న ఎమ్మెల్యే నసీర్ అహ్మద్, కమిషనర్ తదితరులు



ఇఫ్తార్ విందులో ముస్లింలకు వడ్డిస్తున్న ఎమ్మెల్యే గళ్లా మాధవి

రెండు ఎకరాల స్థలం జీఎంసీకి ఇప్పించండి

● జనార్ధన్‌ను కోరిన ప్రిన్సిపాల్


గుంటూరు మెడికల్, మార్చి 21 (ఆంధ్రజ్యోతి): గుంటూరు వైద్య కళాశాల జింకానా ఆడిటోరియం వెనుక ఖాళీగా ఉన్న రెండు ఎకరాల ప్రభుత్వ స్థలాన్ని జీఎంసీకి కేటాయించాలని టీడీపీ పొలిట్‌బ్యూరో సభ్యుడు టీడీ జనార్ధన్‌ను జీఎంసీ ప్రిన్సిపాల్ డాక్టర్ ఎన్‌వీ సుందరాచారీ కోరారు. శుక్రవారం జనార్ధన్ వైద్య కళాశాలలో పర్యటించి లోపల జరుగుతున్న పలు అభివృద్ధి పనులను పరిశీలించారు. ఆయన వెంట ప్రిన్సిపాల్ డాక్టర్ సుందరాచారీతో పాటు వైస్ ప్రిన్సిపాళ్లు డాక్టర్ శ్రీధర్, డాక్టర్ ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జింకానా ఆడిటోరియం వెనుక ఖాళీగా ఉన్న రెండెకరాల ప్రభుత్వ స్థలం కళాశాలకు కేటాయిస్తే, భవిష్యత్తులో నూతన భవన నిర్మాణాలకు ఉపయోగకరంగా ఉంటుందని డాక్టర్ సుందరాచారీ తెలిపారు. దీనిపై ప్రభుత్వంతో చర్చిస్తానని జనార్ధన్ హామీ ఇచ్చారు. త్వరలో చేపట్టనున్న శంకర్ విలాస్ ఫ్లైఓవర్ బ్రిడ్జి వల్ల జీజీహెచ్‌కు, జీఎంసీకి మధ్య రోడ్డు మార్గం నిలిచిపోతుందని, దీని వల్ల మెడికోలు, పారా మెడికల్ విద్యార్థులు, రోగులు ఇబ్బంది పడతారని ప్రిన్సిపాల్ తెలిపారు. దీనిని దృష్టిలో ఉంచుకొని పోలీస్ ఐబీ బంగ్లా నుంచి ప్రభుత్వాస్పత్రి వరకు సుమారు వంద గజాల వరకు సొరంగ మార్గం నిర్మిస్తే అందరికీ ఉపయుక్తంగా ఉంటుందన్నారు. ఈ ప్రతిపాదనను కూడా ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి అనుమతి లభించేలా కృషి చేస్తానని టీడీ జనార్ధన్ తెలిపారు.



టీడీ జనార్ధన్‌కు ఖాళీ స్థలం గురించి వివరిస్తున్న సుందరాచారీ

వైభవంగా తుమ్మల కళాపీఠం సాహిత్య పురస్కారాల ప్రదానం

గుంటూరు(తూర్పు), మార్చి 21(ఆంధ్రజ్యోతి): స్థానిక బృందావన్ గార్డెన్స్ శ్రీ వేంకటేశ్వర స్వామి దేవస్థానం, అన్నమయ్య కళావేదికపై శుక్రవారం తుమ్మల కళాపీఠం సాహిత్య కార్యక్రమాలు ఘనంగా జరిగాయి. పీఠం అధ్యక్షుడు డాక్టర్ కొండబోలు కృష్ణ ప్రసాద్ సభకు అధ్యక్షత వహించారు. అనంతరం ప్రముఖ సాహితీవేత్త చేసిన డాక్టర్ గోనుగుంట్ల వైదేహి పోతన భాగవతంలోని గజేంద్రమోక్షం కవితా విశేషాలు, మరో సాహితీవేత్త కవి డాక్టర్ బీరం సుందర్‌రావు ఏటుకూరి సాహిత్యంపై ప్రసంగించారు. అనంతరం తుమ్మల కవిత్వంలో సామాజిక చైతన్య స్ఫూర్తి అనే అంశంపై నిర్వహించిన వ్యాసరచన పోటీల్లో విజేతలను నగదు, జ్ఞాపికలతో ఘనంగా సత్కరించారు. కార్యక్రమాన్ని కళాపీఠం కార్యదర్శి డాక్టర్ సూర్యదేవర రవికుమార్ నిర్వహించారు. దేవాలయ పాలకవర్గం అధ్యక్షుడు చిటిపోతు మస్తానయ్య, సంయుక్త కార్యదర్శి ఊటుకూరి నాగేశ్వరరావు, జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమం ప్రారంభించగా, కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా కేంద్ర సాహిత్య అకాడమీ అవార్డు గ్రహీత పెనుగొండ లక్ష్మీనారాయణ హాజరైయ్యారు.



పురస్కార గ్రహీతలతో పెనుగొండ లక్ష్మీనారాయణ, తుమ్మల కళాపీఠం సభ్యులు

చలో పార్లమెంట్‌ను జయప్రదం చేయాలి

గుంటూరు(తూర్పు), మార్చి 21(ఆంధ్రజ్యోతి): ట్రాన్స్‌పోర్ట్ కార్మికుల సమస్యల పరిష్కారం కోసం ఈనెల 24న ఆల్ ఇండియా రోడ్డు ట్రాన్స్‌పోర్ట్ వర్కర్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో చేపట్టిన చలో పార్లమెంట్ కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని ఫెడరేషన్ జిల్లా అధ్యక్షుడు బి.లక్ష్మణరావు పిలుపునిచ్చారు. స్థానిక మార్కెట్ సెంటర్, ఆటో స్టాండ్ వద్ద శుక్రవారం పోస్టర్లను ఆవిష్కరించారు. లక్ష్మణరావు మాట్లాడుతూ కేంద్రంలో ఎన్డీఏ ప్రభుత్వం మూడోసారి అధికారం చేపట్టిన తర్వాత రవాణా రంగంపై పెద్ద ఎత్తున దాడి ప్రారంభించిందని విమర్శించారు. చిన్న తప్పిదాలకు డ్రైవర్లను బాధ్యులు చేయటం, భారీ శిక్షలు, జరిమానాలు రూపొందించడం దారుణమన్నారు. కార్యక్రమంలో కే.శ్రీనివాస్, వెంకట్, జానీ పాల్గొన్నారు.

ప్రభుత్వ ఉద్యోగులకు పెండింగ్ బకాయిల విడుదలపై హర్షం

గుంటూరు(తూర్పు), మార్చి 21(ఆంధ్రజ్యోతి): గత ప్రభుత్వం ఉద్యోగులకు, విశ్రాంతి ఉద్యోగులకు చెల్లించాల్సిన సుమారు రూ.25 వేల కోట్లలో రూ.6,200 కోట్లను విడుదల చేసిన ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడుకు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ఉద్యోగుల సంఘం జిల్లా అధ్యక్షుడు సయ్యద్ చాంద్ బాషా ధన్యవాదాలు తెలిపారు. అంతేగాక ప్రతి నెలా ఉద్యోగులకు పెండింగ్ బకాయిలపై షెడ్యూల్ విడుదల చేయాలని కోరారు. 12వ వేతన సవరణ కమిటీని వెంటనే నియమించాలని కోరారు.

శంకర్‌విలాస్ ఆర్‌వోబీ పై నుంచి జీజీహెచ్‌కు మార్గం ఇవ్వాలి

● కేంద్ర మంత్రి పెమ్మసానికి విజ్ఞప్తి

గుంటూరు, మార్చి 21 (ఆంధ్రజ్యోతి): నూతనంగా నిర్మించబోయే శంకర్‌విలాస్ ఆర్‌వోబీపై అరండల్‌పేట వైపు నుంచి ఎక్కిన తరువాత రైల్వే స్టేషన్ వైపునకు ఒక మార్గం ఏర్పాటు చేయాలని సీనియర్ సిటిజన్, ఎస్‌వీఎన్ కాలనీ నివాసి పీ.సత్యనారాయణ సూచించారు. దీని వలన అటు స్టేషన్‌కి వెళ్లే ప్రయాణికులకు, జీజీహెచ్‌కి వెళ్ళే వారికి ఎంతో ఉపయుక్తంగా ఉంటుందన్నారు. అలానే మరొక మార్గాన్ని ఏసీ కాలేజీ దాటిన తరువాత ఒక లైన్ వంతెన దించితే మహిళ కళాశాల రోడ్డులోకి ప్రయాణించడానికి ఉపయోగకరంగా ఉంటుందన్నారు. మరోక లైన్ మహిళా కళాశాల కూడలి దాటిన వెంటనే దించితే ట్రాఫిక్‌కి చాలా ఉపయుక్తంగా ఉంటుందన్నారు. ఈ మార్పుల వలన శంకర్‌విలాస్ బ్రిడ్జిపైకి ఎక్కితే రైల్వే స్టేషన్/కాలేజీలు/బస్ స్టాండ్ వరకూ ఎలాంటి ఆటంకం లేకుండా వాహనాలు వెళ్లేందుకు ఆస్కారం ఉంటుందన్నారు. ఈ మేరకు ఆయన కేంద్ర మంత్రి డాక్టర్ పెమ్మసాని చంద్రశేఖర్‌కు లేఖ రాశారు.

ప్రభుత్వాస్పత్రిలో సిబ్బందికి ఏకరూప దుస్తులు

గుంటూరు మెడికల్, మార్చి 21 (ఆంధ్రజ్యోతి): ప్రభుత్వ సమగ్రాస్పత్రిలో పని చేసే వైద్య సిబ్బంది, పారా మెడికల్ సిబ్బంది ఇకపై తప్పనిసరిగా ఏకరూప దుస్తులు ధరించేలా అధికారులు చర్యలు తీసుకుంటున్నారు. వైద్యులు, పారా మెడికల్ సిబ్బందితో పాటు కాంట్రాక్ట్, ఔట్ సోర్సింగ్ పద్ధతిలో చాల మంది జీజీహెచ్‌లో విధులు నిర్వహిస్తున్నారు. వీరిని సిబ్బందిగా గుర్తించడం కొన్నిసార్లు అధికారులకు కూడా కష్టంగా ఉంటోంది. దీంతో అన్ని కేడర్‌ల సిబ్బందికి తప్పనిసరిగా ఏక రూప దుస్తులు ధరించేలా అధికారులు చర్యలు చేపట్టారు. ఇప్పటికే ఆయా కేడర్‌లకు ఏవిధమైన దుస్తులు ధరించాలో నిర్దేశించారు. కొద్ది రోజుల్లో ఈ నిబంధనల అమలు చేస్తామని జీజీహెచ్ అధికార వర్గాలు తెలిపాయి.

పోలీసులకు ప్రతిభా పురస్కారాలు

● ఉగాది సందర్భంగా ప్రకటించిన ప్రభుత్వం

● వచ్చే స్వాతంత్ర్య దినోత్సవం నాడు అందజేత

గుంటూరు, మార్చి 21 (ఆంధ్రజ్యోతి) : విధి నిర్వహణలో ప్రతిభ చూపిన పోలీస్ అధికారులు, సిబ్బందికి ప్రభుత్వం ఉగాది పురస్కారాలు ప్రకటించింది. ఆయా పురస్కారాలను వచ్చే స్వాతంత్ర వేడుకలు సందర్భంగా పోలీస్ అధికారులు, సిబ్బందికి అందజేయనున్నారు. జిల్లాలో ఆయా పురస్కారాలకు ఎంపికైన వారు వివరాలు ఇలా ఉన్నాయి. సీఐడీ అదనపు ఎస్పీ చామర్తి జయరామరాజుకు మహోన్నత సేవ పతకం లభించింది. స్పెషల్ బ్రాంచ్ హెడ్ కానిస్టేబుల్ ఎం పిచ్చయ్య. మంగళగిరి ఆరవ బెటాలియన్ అసిస్టెంట్ కమాండెంట్ టీవీ హనుమంతు, ఆరో బెటాలియన్ ఏఆర్ఎస్ఐ సిహెచ్ ఉదయ్ కుమార్‌లకు ఉత్తమసేవా పతకం లభించింది. అదేవిధంగా మంగళగిరిలోని ఆరవ బెటాలియన్ కానిస్టేబుళ్ళు డి శివప్రసాద్, పి విరూపాక్ష రెడ్డిలకు కఠిన సేవా పతకం లభించింది.

ఇదిలా ఉంటే ఏఆర్ అదనపు ఎస్పీ ఏ హనుమంతు, తెనాలి రూరల్ సీఐ బెల్లం శ్రీనివాసరావు, సత్తెనపల్లి రూరల్ సీఐ ఎంవి సుబ్బారావు, మాచర్ల రూరల్ సీఐ షేక్ నఫీజ్ బాషా, తాడేపల్లి ఏఎస్ఐపి వెంకటేశ్వరరెడ్డి, ఏఆర్ హెడ్ కానిస్టేబుల్ పి.మన్నయ్య, ఏఆర్ ఎస్ఐ బి.వెంకటేశ్వరరావు, ఫిరంగిపురం హెడ్ కానిస్టేబుల్ పి.జాన్ ఖాన్, డీసీఆర్‌బీ హెడ్ కానిస్టేబుల్ ఏ.సాంబశివరెడ్డి, ఏఆర్ కానిస్టేబుల్ ఆర్ రాజేంద్రప్రసాద్, కానిస్టేబుల్ ఎం.రామ కోటేశ్వరరావు, స్పెషల్ బ్రాంచ్ కానిస్టేబుల్ సయ్యద్ అబ్దుల్ వహాబ్, ఏపీఎస్పీ ఆరవ బెటాలియన్ హెడ్ కానిస్టేబుల్ ఆర్ అనంత పద్మనాభరాజు, ఏపీఎస్పీ ఆరో బెటాలియన్ ఏఆర్ ఎస్ఐ ఎం.రత్నరాజు, ఏపీఎస్పీ ఆరో బెటాలియన్ హెడ్ కానిస్టేబుల్ ఎం సురేష్ కుమార్, ఏపీఎస్పీ ఆరో బెటాలియన్ ఏఆర్ ఎస్ఐ పి.సుధాకర్, ఏపీఎస్పీ బెటాలియన్ ఏఆర్ఎస్ఐలు సీహెచ్ ప్రసాదరావు, పి.వెంకటేశ్వరరావు, సీఐడీ హెడ్ కానిస్టేబుల్ జంపని నారాయణమూర్తి, తెనాలి అగ్నిమాపక శాఖలో పని చేస్తున్న లీడింగ్ ఫైర్‌మెన్ కే కోటిరెడ్డి తదితరులను ఎంపిక చేశారు.

బ్యాడ్మింటన్ క్రీడాకారునికి ఘన సత్కారం

గుంటూరు(తూర్పు), మార్చి 21(ఆంధ్రజ్యోతి): ఇండోనేషియా ఓపెన్ బ్యాడ్మింటన్‌లో అత్యుత్తమ ప్రదర్శన చూపించిన నగరానికి చెందిన అంతర్జాతీయ బ్యాడ్మింటన్ క్రీడాకారుడు కన్నెగంటి చంద్రగోపినాథ్‌ను ఆయన నివాసంలో కన్నెగంటి హనుమంతు స్పోర్ట్స్ సొసైటీ వారు ఘనంగా సత్కరించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన విశ్రాంత ఎస్పీ సీహెచ్ చక్రపాణి పాల్గొని క్రీడాకారునికి రూ.50వేలు నగదు, జ్ఞాపికను అందజేశారు. కార్యక్రమంలో సొసైటీ సభ్యులు చిమట నాగరాజు, ఎన్ ప్రకాష్, నాగరాజు, సాయిబాబు, తిరుమలశెట్టి శ్రీనివాసరావు పాల్గొన్నారు.



చంద్రగోపినాథ్‌ను సత్కరిస్తున్న విశ్రాంత ఎస్పీ చక్రపాణి తదితరులు

ఆంధ్రజ్యోతి
దినపత్రికలో అన్ని రకముల ప్రకటనలు (అడ్వర్టైజ్‌మెంట్స్) కొరకు
సంప్ర॥ 99854 11213 99854 11225 99854 01877 99854 04047 99854 01614

నెలాఖరుకు నూరు శాతం మినీ గోకులాల నిర్మాణం

● డిప్యూటీ సీఎం పవన్‌కు నివేదించిన కలెక్టర్

గుంటూరు, మార్చి 21 (ఆంధ్రజ్యోతి): జిల్లాలో ఉపాధి హామీ పథకం ద్వారా చేపట్టిన మినీ గోకులాల నిర్మాణ పనులు నిర్దేశిత సమయంలో పూర్తయ్యేలా అవసరమైన అన్ని చర్యలు తీసుకుంటున్నామని ఉప ముఖ్యమంత్రి కొణిదల పవన్ కళ్యాణ్‌కు కలెక్టర్ ఎస్.నాగలక్ష్మి నివేదించారు. డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్, పంచాయతీరాజ్ గ్రామీణ అభివృద్ధి శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ శశి భూషణ్‌తో కలిసి పల్లె పండుగ ద్వారా గ్రామాల్లో మంజూరు చేసిన సీసీ రోడ్ల నిర్మాణాల పురోగతి, ఉపాధి హామీ పథకం ద్వారా చేపట్టిన మినీ గోకులాలు, పంట కుంటల నిర్మాణంపై శుక్రవారం కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష నిర్వహించారు. వీడియో కాన్ఫరెన్స్‌కు కలెక్టరేట్ వీసీ సమావేశ మందిరం నుంచి హాజరైన కలెక్టర్ నాగలక్ష్మి మాట్లాడుతూ జిల్లాలో 390 మినీ గోకులాలు మంజూరయ్యాయని, ప్రస్తుతం వీటిలో 284 నిర్మాణాలు పూర్తి చేయడం జరిగిందన్నారు. మిగిలినవి వివిధ దశల్లో ఉన్నాయని, మార్చి చివరి నాటికి నూరు శాతం నిర్మాణ పనులు పూర్తయ్యేలా నిరంతరం పర్యవేక్షిస్తూ అధికారులకు సలహాలు, సూచనలు అందిస్తున్నామని కలెక్టర్ నాగలక్ష్మి వివరించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో జడ్పీ సీఈవో వి.జ్యోతి బసు, పంచాయతీరాజ్ ఎస్ఈ బ్రహ్మయ్య, డ్వామా పీడీ శంకర్, ఆర్‌డబ్ల్యూఎస్ ఎస్ఈ కళ్యాణ్ చక్రవర్తి పాల్గొన్నారు.



డిప్యూటీ సీఎం నిర్వహించిన వీసీకి హాజరైన కలెక్టరు నాగలక్ష్మి, ఇతర అధికారులు

నగరంలో ఉధృతంగా ప్రత్యేక పారిశుధ్య పనులు చేపట్టాలి

● కమిషనర్ పులి శ్రీనివాసులు

గుంటూరు కార్పొరేషన్, మార్చి 21 (ఆంధ్రజ్యోతి): నగరంలో ఉధృతంగా ప్రత్యేక పారిశుధ్య పనులు చేపట్టామని, నగర ప్రజలు, వ్యాపార సంస్థలు కూడా వ్యర్థాలను రోడ్ల పక్కన, డ్రైన్లలో వేయకుండా సహకరించాలని నగర కమిషనర్ పులి శ్రీనివాసులు కోరారు. శుక్రవారం నగరపాలక సంస్థ కార్యాలయంలో ప్రత్యేక పారిశుధ్య పనుల కోసం కేటాయించిన కార్మికులు, వాహనాలను కమిషనర్ పరిశీలించి, సంబంధిత అధికారులకు తగు ఆదేశాలు జారీ చేశారు. కమిషనర్ మాట్లాడుతూ వార్డుల వారీగా భవన నిర్మాణ వ్యర్థాలు, చెట్ల కొమ్మలు పలు ప్రాంతాల్లో దీర్ఘకాలంగా ఉన్నాయని, అటువంటి వాటిని ప్రత్యేక పారిశుధ్య డ్రైవ్‌లో భాగంగా తొలగిస్తున్నామన్నారు. కార్యక్రమంలో బయాలజిస్ట్ రామారావు, ఎస్ఎస్ లు రాంబాబు, అయూబ్ ఖాన్, ఇంజినీరింగ్ అధికారులు పాల్గొన్నారు.

నగరంలో త్వరలో మోడల్ ఫుడ్ కోర్ట్ ఏర్పాటు

● ఇన్‌చార్జి మేయర్ షేక్ సజీల

గుంటూరు కార్పొరేషన్, మార్చి 21(ఆంధ్రజ్యోతి) : గుంటూరు నగరంలో త్వరలో మోడల్ ఫుడ్ కోర్ట్ ఏర్పాటు చేసేందుకు నగర పాలక సంస్థ ప్రత్యేక చర్యలు తీసుకుంటుందని నగర ఇన్‌చార్జ్ మేయర్ షేక్ సజీల తెలిపారు. నగరంలో ఫుడ్ కోర్ట్ ఏర్పాటు చేసేందుకు నగర కమిషనర్ పులి శ్రీనివాసులు, గుంటూరు పశ్చిమ నియోజకవర్గ ఎమ్మెల్యే గల్లా మాధవితో కలిసి ఆమె బ్రాడీపేట 4/14వ అడ్డరోడ్డు వరకు పర్యటించారు. ఇన్‌చార్జ్ మేయర్ సజీల మాట్లాడుతూ ఫుడ్ కోర్ట్ ఏర్పాటు చేయటం వలన ఎంతోమంది వీధి వ్యాపారులకు ఉపాధి దొరుకుతుందన్నారు. నగర కమిషనర్ పులి శ్రీనివాసులు మాట్లాడుతూ, గుంటూరు నగరంలో విజయవాడ తరహాలో ఫుడ్ కోర్ట్‌ను నగరం లోని బ్రాడీపేట 4/14వ అడ్డరోడ్డులో ఉగాది లేదా శ్రీరామ నవమి నాటికి ఏర్పాటు చేసేందుకు నగర పాలక సంస్థ చర్యలు తీసుకుంటుందన్నారు. ఫుడ్ కోర్ట్‌లు రాత్రి 10 నుంచి తెల్లవారు జాము 3 గంటల వరకు ప్రజలకు అందుబాటులో ఉంటాయని, రుచికరమైన ఆహారం అందించే వారికే అనుమతులుంటాయన్నారు. పశ్చిమ ఎమ్మెల్యే మాధవి మాట్లాడుతూ బ్రాడిపేట 4వ లైన్‌లో విద్యార్థులు ఎక్కువ మంది ఉంటారని, వారికి ఈ ఫుడ్ కోర్ట్ ఎంతో ఉపయోగకరంగా ఉంటుందన్నారు. అలాగే వీధి వ్యాపారులకు ఉపాధి దొరుకుతుందన్నారు.



బ్రాడీపేటలో పర్యటిస్తున్న ఇన్‌చార్జి మేయర్ షేక్ సజీల, పక్కన కమిషనర్, ఎమ్మెల్యే మాధవి తదితరులు

పది పరీక్ష కేంద్రాల్లో డీఈవో తనిఖీలు

గుంటూరు(విద్య), మార్చి 21(ఆంధ్రజ్యోతి) : జిల్లాలో పదవ తరగతి పరీక్షలు ప్రశాంతంగా కొనసాగుతున్నాయి. డీఈవో సీవీ రేణుక శుక్రవారం పరీక్ష కేంద్రాలను విస్తృతంగా తనిఖీ చేశారు. పరీక్షలకు 27,449 మంది విద్యార్థులకుగాను 27,309 మంది హాజరయ్యారని డీఈవో తెలిపారు. అదేవిధంగా దూర విద్య పది పరీక్షలకు 1058 మందికిగాను 923 మంది హాజరయ్యారని వివరించారు. డీఈవో రేణుక ఏడు కేంద్రాల్లో, ఫ్లయింగ్ స్క్వాడ్ సిబ్బంది 56 కేంద్రాలు, పది పరీక్షల ప్రత్యేక అధికారి పి.పార్వతి ఒక కేంద్రంలో తనిఖీలు చేశారు.

26లోగా సీనియార్టీ జాబితాపై అభ్యంతరాలు తెలియజేయాలి

గుంటూరు(విద్య), మార్చి 21(ఆంధ్రజ్యోతి): ఉమ్మడి జిల్లాలో ప్రభుత్వ, జడ్పీ, మున్సిపల్ కార్పొరేషన్ పాఠశాలల్లో పనిచేస్తున్న గ్రేడ్ -2 హెచ్ఎం, స్కూల్ అసిస్టెంట్స్, లాంగ్వేజ్ పండింట్స్, పీఈటీ, పీఎస్ హెచ్ఎంలు, ఎస్జీటీలకు సంబంధించి సీనియార్టీ జాబితాపై ఈనెల 26లోగా అభ్యంతరాలు తెలియజేయాలని డీఈవో రేణుక శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. సీనియార్టీ జాబితా www.deognt.blogspot.in అనే వెబ్‌సైట్‌లో ఉంచినట్లు తెలిపారు.

కంప్యూటర్ బేస్డ్ టెస్టు హాల్‌టిక్కెట్లు వెబ్‌సైట్‌లో....

గుంటూరు(విద్య),మార్చి 21(ఆంధ్రజ్యోతి): పల్నాడు జిల్లా చల్లగుండ్ల మండలం నకిరికల్లులో ఉన్న రాజీవ్‌గాంధీ మెమోరియల్ ఎయిడెడ్ హైస్కూల్ (ఫిజికల్లీ హ్యాండీక్యాప్) లో టీచర్ పోస్టుల భర్తీం కోసం ఈనెల 24న కంప్యూటర్ బేస్డ్ పరీక్ష నిర్వహిస్తున్నట్లు డిఇవో సివి రేణుక శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. పరీక్షకు సంబంధించి హాల్‌టిక్కెట్లు www.deoguntur-blogspot.com,https://cse.ap.gov.in అనే వెబ్‌సైట్ నుంచి డౌన్‌లోడు చేసుకోవాలని సూచించారు. వివరాలకు 95733 82616లో సంప్రదించాలని సూచించారు.

జీర్ణకోశ వ్యాధులపై రేపు ఆరోగ్యసభ

గుంటూరు, మార్చి 21 (ఆంధ్రజ్యోతి): అరండల్‌పేట 15/1వ లైనులోని అవగాహన సంస్థ కార్యాలయంలో ఆదివారం ఉదయం 11 గంటలకు జీర్ణకోశ వ్యాధులపై ఆరోగ్యసభ నిర్వహించనున్నట్లు సంస్థ కార్యదర్శి కొండా శివరామిరెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు.

బహిరంగ ప్రకటన

నా క్లయింటు, గుంటూరు జిల్లా, తెనాలి పట్టణం, ఐస్లాంపేట, హిందూ ముస్లిం రోడ్డు కాపురస్తుడు **జల్లూరి బాబూరావు** గారి కుమారుడు **జల్లూరి శ్రీనివాస గుప్తా** గారి వలన సంజాయిషీ పొంది తెలియజేయునది ఏమనగా ఈ దిగువ షెడ్యూల్ దాఖలా ఆస్తిని నా క్లయింటు గుంటూరు జిల్లా, తెనాలి పట్టణం, సాలిపేట నివాసి లేటు చక్కా భాస్కరరావు గారికి చట్టబద్ధ వారసులైన 1) చక్కా జగదీశ్వరీదేవి వైఫ్ ఆఫ్ భాస్కరరావు 2) చక్కా బాలనాగవీరపావని సౌమ్య డాటర్ ఆఫ్ భాస్కరరావు 3) చక్కా బాలనాగవెంకట సూర్యబ్రహ్మం సన్ ఆఫ్ భాస్కరరావు గార్ల వద్ద నుండి క్రయము ఖరారు చేసుకుని అందులకు గాను దీ.26-12-2024వ తేదీన నా క్లయింటు పేర ఒక విక్రయ ఖరారు అగ్రిమెంటుపై తెలిపిన 1) చక్కా జగదీశ్వరిదేవి వైఫ్ ఆఫ్ భాస్కరరావు 2) చక్కా బాలనాగవీరపావని సౌమ్య డాటర్ ఆఫ్ భాస్కరరావు 3) చక్కా బాలనాగవెంకట సూర్యబ్రహ్మం గార్ల వద్ద నుండి పొందియున్నారు. సదరు ఆస్తిని గురించి ఎవరికైనా ఎటువంటి అభ్యంతరములు గాని, ఆటంకములు గాని, లావాదేవీలు గాని ఉన్న యెడల ఈ ప్రకటన వెలువడిన ఏడు రోజుల లోపు ఈ క్రింది అడ్రసు వారికి తెలియజేయవలసినదిగా కోరడమైనది. **ఆస్తి షెడ్యూలు:** గుంటూరు డి, తెనాలి సబ్ డి, యిలాకా, తెనాలి మున్సిపల్ టౌన్ సర్వే దాఖలా 7వ వార్డు, 5వ బ్లాకు, టీయస్.నెం.179/2కు య.0-53ట్లు నిండుమలి విక్రయాస్తికి హద్దులు. **తూర్పు** : మునగాల వెంకటసుబ్బయ్య గారి గోడే హద్దు అ.50-0లు, **దక్షిణం** : ఇందలి ప్రహరీ గోడ వెంబడి అన్నం రత్తయ్య వగైరాల స్థలం హద్దు అ.30-0లు, **పడమర** : ఈ విక్రయాస్తి ప్రహరీ వెలుపల వాస్తు రీత్యా అనుకూలముగా వున్నందున మేము వదలిన ముక్కోణాకారముగా వున్న మా తాలూకా స్వంత స్థలం వెంబడి గాజుల ఉషాకుమారి గారి ఆస్తి హద్దు అ.59-0లు, **ఉత్తరం** : మునిసిపల్ బజారు హద్దు అ.32.0లు, సదరు నాలుగు హద్దుల మధ్యస్థమయిన **చ.గ.187-6-72**లు అనగా **చ.మీ.157-19**లు ఖాళీ స్థలము అందలి బిల్డింగ్.

అన్నం పిన్నారావు, బి.ఎ. బి.ఎల్
న్యాయవాది, తెనాలి, సెల్ : 93911 10646



జీఎంసీ-జీజీహెచ్ మధ్య ..సొరంగ మార్గం!

● నగర పాలక సంస్థను కోరిన జీఎంసీ ప్రిన్సిపాల్

గుంటూరు మెడికల్, మార్చి 21 (ఆంధ్రజ్యోతి): గుంటూరు వైద్య కళాశాల నుంచి ప్రభుత్వ సమగ్రాస్పత్రి వరకు భూగర్భంలో సొరంగ మార్గం ఏర్పాటు చేయాలని జీఎంసీ ప్రిన్సిపాల్ డాక్టర్ ఎన్‌వీ సుందరాచారి శుక్రవారం గుంటూరు నగర పాలక సంస్థ కమిషనర్ పులి శ్రీనివాసులుకు నగర పాలక సంస్థ కమిషనర్‌కు లిఖితపూర్వకంగా విజ్ఞప్తి చేశారు. త్వరలో రూ.98 కోట్లతో నూతనంగా నిర్మించనున్న శంకర్ విలాస్ ఓవర్ బ్రిడ్జ్ వల్ల మూడేళ్ల పాటు జీఎంసీ, జీజీహెచ్ మధ్యరోడ్డులో రాకపోకలు పూర్తిగా నిలిచిపోతాయని వారు కమిషనర్‌కు వివరించారు. ప్రతి రోజూ వెయ్యి మంది వైద్య విద్యార్థులు, (ఫస్ట్ ఇయర్ నుంచి ఫోర్త్ ఇయర్ వరకు), 511 మంది మెడికల్ పీజీ విద్యార్థులు, 45 మంది సూపర్ స్పెషాలిటీ విద్యార్థులు, 150 మంది పారా మెడికల్ విద్యార్థులు, మరో 230 మంది పారా మెడికల్ డిప్లమో విద్యార్థులు క్లినికల్ శిక్షణ కోసం జీఎంసీ నుంచి జీజీహెచ్‌కు రావాల్సి ఉంటుందన్నారు. 1936 మంది వైద్య విద్యార్థులు, పారా మెడికల్ విద్యార్థులలతో పాటు 500 మంది రోగులు వైద్యపరీక్షల కోసం జీజీహెచ్ నుంచి జీఎంసీ పెథాలజీ, మైక్రోబయాలజీ విభాగాలకు వస్తుంటారు.

శాశ్వత ప్రాతిపదికన నిర్మాణం...

ప్రస్తుతం నిర్మించే నూతన బ్రిడ్జి వల్ల మూడేళ్ల పాటు జీఎంసీ, జీజీహెచ్ మధ్య రహదారి మూసుకుపోతుందని, దీని వల్ల ప్రతి రోజూ వేలాది మంది మెడికోలు, పీజీలు, రోగులు ఇబ్బందులు పడతారని ప్రిన్సిపాల్ వివరించారు. దీనిని దృష్టిలో ఉంచుకొని వైద్య కళాశాల నుంచి ప్రభుత్వాస్పత్రి వరకు భూగర్భంలో సొరంగ మార్గం ఏర్పాటు చేయాలని ఆయన సూచించారు. మెడికల్ కాలేజీ నుంచి పోలీస్ ఇన్‌స్పెక్షన్ బంగ్లా వరకు దారి ఉందని, కేవలం పోలీసు ఐబీ నుంచి సుమారు 50 గజాల దూరం వరకు ప్రభుత్వాస్పత్రి పీజీ క్వార్టర్స్ వరకు సొరంగ మార్గం ఏర్పాటు చేస్తే సరిపోతుందని డాక్టర్ సుందరాచారీ వివరించారు. ఈ మార్గం శాశ్వత ప్రాతిపదికన నిర్మిస్తే భవిష్యత్తులో బ్రిడ్జి నిర్మాణం పూర్తి అయిన తర్వాత కూడా సొరంగ మార్గం వినియోగించుకుంటారని ఆయన తెలిపారు. అంతకు ముందు గురువారం డాక్టర్ సుందరాచారీ, కలెక్టర్ నాగలక్ష్మిని కలిసి ఈ ప్రతిపాదన తెలిపారు. ఆయన వెంట జీఎంసీ వైస్ ప్రిన్సిపాళ్లు డాక్టర్ శ్రీధర్, డాక్టర్ ప్రభాకర్ ఉన్నారు.

పత్తికి ప్రాణం పోద్దాం

● అఖిల భారత కాటన్ వార్షిక సమావేశంలో శాస్త్రవేత్తలు
● గులాబీ పురుగు విజృంభణ, దిగుబడి తగ్గుదల పై ఆందోళన
● ఆంధ్రాలో పూర్తిగా పడిపోయిన సాగు విస్తీర్ణం



ఆచార్య ఎన్ జీ రంగా వ్యవసాయ విశ్వవిద్యాలయంలో జరిగిన భారత పత్తి వార్షిక సమావేశం-2025లో పాల్గొన్న డాక్టర్ సీడీ మాయీ, వీసీ డాక్టర్ ఆర్ శారదా జయలక్ష్మీ, నాగ్‌పూర్ ఐసీఏఆర్ - సీఐసీఆర్ డైరెక్టర్ డాక్టర్ జి. ప్రసాద్, డాక్టర్ ఎస్.కె. శుక్లా, డాక్టర్ పీవీ సత్యనారాయణ తదితరులు

గుంటూరు సిటీ, మార్చి 21 (ఆంధ్రజ్యోతి): దేశవ్యాప్తంగా సంభవించిన వాతావరణ మార్పులతో జీవచ్ఛవంలా మారిన పత్తికి ప్రాణం పోయాల్సిన తరుణం ఆసన్నమైందని శాస్త్రవేత్తలు అభిప్రాయపడ్డారు. గుంటూరు సమీపంలోని లాం ఫామ్‌లోని ఆచార్య ఎన్‌జీ రంగా వ్యవసాయ విశ్వవిద్యాలయంలో అఖిల భారత పత్తి వార్షిక సమావేశం-2025 శుక్రవారం ఆరంభమయింది. మూడు రోజుల పాటు జరగనున్న ఈ సమావేశంలో జాతీయ స్థాయికి చెందిన 160 మంది శాస్త్రవేత్తలు పాల్గొన్నారు. సమావేశాలకు ముఖ్యఅతిథిగా హాజరైన భారతదేశ పత్తి మనిషిగా పిలువబడే డాక్టర్ సీడీ మాయీ మాట్లాడుతూ దివంగత ప్రధాని అటల్ బిహారీ వాజ్ పేయి ప్రారంభించిన మొదటి 'టెక్నాలజీ మిషన్ ఆఫ్ కాటన్' దేశంలో సాగు రూపురేఖలు మార్చిందన్నారు. అప్పుడు ప్రవేశపెట్టిన మొదటి మిషన్‌లోనే బీటీ పత్తి వంగడం రూపుదిద్దుకున్నది చెప్పారు. దాని ఫలితంగా పత్తి పంటలో ఉత్పత్తి, ఉత్పాదకత, లాభదాయకత పెరిగాయన్నారు. కొన్ని దశాబ్దాల తర్వాత గులాబీరంగు పురుగు తిరిగి రావడం ఆందోళనకరమన్నారు. దాన్ని తట్టుకొని, వాతావరణ పరిస్థితులను ఎదిరించే నూతన వంగడాల సృష్టి ద్వారానే దేశ భవిష్యత్ వస్త్ర అవసరాలు తీర్చగలమని పేర్కొన్నారు. నూతనంగా ఆరంభం కానున్న రెండవ మిషన్ లో 'మిషన్ ఫర్ కాటన్ ప్రొడక్టివిటీ' నినాదాన్ని ముందుకు తీసుకుపోవాలని అన్నారు. ఈ మిషన్ ఉత్పాదకత, సుస్థిరతను పెంపొందించడం, అతి పొడవైన స్టేపుల్ పత్తి రకాల సాగును (పొడవు పింజ పత్తి) ప్రోత్సహించడం లక్ష్యంగా పెట్టుకుందన్నారు. యూనివర్సిటీ రీసెర్చ్ డైరెక్టర్ డాక్టర్ పీవీ సత్యనారాయణ మాట్లాడుతూ ముఖ్యంగా పత్తి దిగుమ తులపై భారతదేశం ఆధారపడటాన్ని దృష్టిలో ఉంచుకొని వార్షిక దిగుమతులు 3 మిలియన్ బేళ్లను మించడం ఆందోళన కలిగిస్తుందన్నారు. స్వదేశీ ఉత్పత్తిని పెంచడానికి తక్షణ విధి విధానాలు అవసరమని చెప్పారు. విశ్వవిద్యాలయం వీసీ డాక్టర్ ఆర్ శారదా జయలక్ష్మీ మాట్లాడుతూ భారతదేశంలో పత్తి కాయతొలిచే పురుగును సమర్థవం తంగా నియంత్రించడం ద్వారా పురుగుమందుల వినియోగాన్ని తగ్గించడంలో బీటీ వంగడాలు సమర్థవంతంగా పనిచేశాయని అన్నారు. ఎన్ జీ రంగా విశ్వవిద్యాలయం అభివృద్ధి చేసి విడుదల చేసిన పత్తి రకం 'నరసింహ (ఎన్ ఏ-1325)' గణనీయమైన విజయాన్ని సాధించినదని అన్నారు. నాగ్‌పూర్ ఐసీఏఆర్ - సీఐసీఆర్ డైరెక్టర్ డాక్టర్ జి. ప్రసాద్ మాట్లాడుతూ పత్తి ఉత్పత్తి 15 సంవత్సరాల కనిష్ట స్థాయికి చేరుకుందని, ఒకప్పుడు రెండవ అతిపెద్ద పత్తి ఉత్పత్తిదారుగా ఉన్న ఏకీకృత ఆంధ్రప్రదేశ్ ప్రాంతం ఇప్పుడు వాతావరణ మార్పుల కారణంగా సాగు విస్తీర్ణం తగ్గుతుందని పేర్కొన్నారు. డాక్టర్ ఎస్.కె. శుక్లా మాట్లాడుతూ భారతీయ పత్తిలో అధిక కలుషిత స్థాయిలపై ఆందోళన వ్యక్తం చేశారు. డాక్టర్ ప్రశాంత కుమార్ దాస్ మాట్లాడుతూ ప్రతికూల పరిస్థితులలో పత్తి నిరోధకతను, ఉత్పాదకతను పెంచడానికి జన్యుమార్పిడి సాంకేతికత చాలా అవసరమని అభిప్రాయ పడ్డారు.

రాష్ట్రంలో పాతాళానికి పడిపోయిన పత్తి సాగు..

ఆంధ్రప్రదేశ్‌లో పత్తి సాగు విస్తీర్ణం పాతాళానికి పడిపోయింది. 2001-2002 సంవత్సరంలో ఆంధ్రప్రదేశ్‌లో 10.02 లక్షల హెక్టార్లలో పత్తి సాగుచేయగా, 2023-2024 సంవత్సరంలో సాగు విస్తీర్ణం 4.27 లక్షలకు పడిపోయింది. రాష్ట్ర విభజన తర్వాత రెండు తెలుగు రాష్ట్రాల్లో పత్తి విస్తీర్ణం, దిగుబడి పూర్తిగా పడిపోయినట్లు వార్షిక సమావేశం-2025 నివేదిక స్పష్టం చేసున్నది. పత్తి ధరల పతనం, గులాబీ రంగు పురుగు వల్ల రైతాంగం ప్రత్యామ్నాయ పంటల వైపు దృష్టి సారించినట్లు శాస్త్రవేత్తలు వెల్లడించారు.

అభివృద్ధికి ఇసుక గ్రహణం

● ప్రభుత్వ పనులకు ఇసుక కొరత.. ● ప్రారంభంకాని ఇసుక రీచ్‌లు





నరసరావుపేట మునిసిపాల్టీలో ఇసుక కొరతతో నిలిచిపోయిన రహదారి నిర్మాణం, నరసరావుపేటలో నిలిచిపోయిన ఇళ్ల నిర్మాణాలు

(నరసరావుపేట, ఆంధ్రజ్యోతి)

ప్రగతిపై ఇసుక ప్రభావం పడింది. పంచాయతీలు, మునిసిపాలిటీలలో చేపట్టిన అభివృద్ధి పనులకు ఇసుక గ్రహణం పట్టింది. జిల్లాలో ఇసుక రీచ్‌లను మైనింగ్ శాఖ మూసివేసింది. ప్రభుత్వం పల్లె పండుగలో బాగంగా సిమెంట్ రోడ్లు.. మురుగు కాలవుల నిర్మాణాలు చేపట్టారు. మునిసిపాల్టీలో పలు అభివృద్ధి పనులు జరుగుతున్నాయి. వీటిపై ఇసుక ప్రభావం పడింది. దీంతో ఎక్కడికక్కడ పనులు నిలిచిపోతున్నాయి. నెల రోజులగా ఇసుక కొరత ఉందని సదరు అధికారులు చెబుతున్నారు. పొల్యూషన్ అనుమతులు లేకపోవడంతో గత నెల 6న ఇసుక రీచ్‌లు నిలిపివేసినట్లు మైనింగ్ శాఖ అధికారులు తెలిపారు. పేదల ఇళ్ల నిర్మాణంపై కూడా ఇసుక ప్రభావం పడింది.

ఇసుక సరఫరా కాకపోతుండటంతో ఇళ్ల నిర్మాణాలు కూడా నిలిచిపోతుండటంతో లబ్ధిదారులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. జిల్లాలో ఆరు రీచ్‌లను మైనింగ్ శాఖ నిర్వహించింది. వీటిలో పొందుగ రీచ్‌లో లక్ష్యాల మేర ఇసుక తవ్వకాలు జరిగాయి. మిగతా రీచ్‌లలో పూర్తి స్థాయిలో ఇసుక తవ్వకాలు జరగలేదు. ఐదు రీచ్‌ల నిర్వహణకు పొల్యూషన్ అనుమతులు లేదు. దీంతో మైనింగ్ శాఖ రీచ్‌లను మూసివేసింది. అనుమతులు వచ్చే వరకు అధికారికంగా ఇసుక రీచ్‌లను నిర్వహించే పరిస్థితులు లేవని సదరు అధికారులు తెలిపారు.

నరసరావుపేట మునిసిపాల్టీలో 10 ప్రగతి పనులు చేపట్టినట్టు ఇంజనీరింగ్ విభాగం అధికారి తెలిపారు. నెల రోజులుగా ఇసుక సరఫరా కాకపోవడంతో పనులు నిలిచిపోయాయన్నారు. చేపట్టిన పనులకు సూమారు మూడు వేల టన్నుల ఇసుక అవసరం ఉందని సదరు అధికారులు మైనింగ్ శాఖకు లేఖ రాశారు. దీనిపై నేటి వరకు స్పందించిన దాఖలాలు లేవు. అలాగే పేదలకు ప్రభుత్వం నిర్మిస్తున్న ఇళ్లు ఇసుక లేక నిలిచిపోతున్నాయి.

గృహనిర్మాణ శాఖ కూడా దాదాపు 8,500 టన్నుల ఇసుక అవసరం ఉందని మైనింగ్ శాఖకు ప్రతిపాదనలు పింపింది. పల్లెల్లో చేపట్టిన ప్రగతి పనులు కూడా నిలిచిపోతున్నట్లు అధికారులు చెబుతున్నారు. ఇప్పటికైనా పొల్యూషన్ అనుమతులు పొంది ఇసుక రీచ్‌లు ప్రారంభిస్తేనే ప్రగతి పనులు మందుగు సాగే పరిస్థితి. ఈ దిశగా సంబంధిత అధికారులు చర్యలు చేపట్టాలి.

విద్యుత్ సౌధ బృందానికి ఓవరాల్ ఛాంపియన్‌షిప్

ముగిసిన విద్యుత్‌శాఖ మహిళా ఉద్యోగుల క్రీడా పోటీలు



ఓవరాల్ ఛాంపియన్ ట్రోఫి అందుకున్న మహిళా ఉద్యోగులు

గుంటూరు, మార్చి 21(ఆంధ్రజ్యోతి): మూడు రోజులుగా ఉత్సాహంగా సాగుతున్న విద్యుత్‌శాఖ ఇంటర్ సర్కిల్ మహిళా ఉద్యోగుల క్రీడా, సాంస్కృతిక పోటీలు శుక్రవారంతో ముగిశాయి. ఆంధ్రప్రదేశ్ ఎలక్ట్రిసిటీ కార్పొరేషన్స్ స్పోర్ట్స్ కౌన్సిల్, విజయవాడ వారి ఆధ్వర్యంలో మూడు రోజులుగా పోటీలు ఉత్సాహభరితంగా సాగాయి. క్రీడా పోటీలు ఎన్‌టీఆర్ స్టేడియంలో, పాటలు, నాటికలు వంటి సాంస్కృతిక కార్యక్రమాలు సంగడిగుంట విద్యుత్ భవన్ ఆవరణలో సందడి వాతావరణంలో జరిగాయి. కాగా టోర్నమెంట్ ఓవరాల్ ఛాంపియన్‌షిప్ విజయవాడలోని విద్యుత్ సౌధ మహిళా ఉద్యోగులు సాధించినట్లు అధికారులు తెలిపారు. అనంతరం సంగడిగుంటలోని విద్యుత్ భవన్‌లో జరిగిన ముగింపు సభలో విజేతలకు బహుమతులు అందజేశారు. సీపీడీసీఎల్ డైరెక్టర్స్ జీవీటీఎస్ ప్రసాద్ (టెక్నికల్), ఎ రామ్‌దాస్ (ఫైనాన్స్), ఆపరేషన్స్ సర్కిల్స్ ఎస్‌ఈలు కేవీఎల్‌ఎన్ ప్రసాద్ (గుంటూరు), ఆంజనేయులు (బాపట్ల), విజయ్‌కుమార్ (పల్నాడు), ఇంధనశాఖ మంత్రి ఓఎస్‌డి ఏవీ సాంబశివరావు, ఈఈలు తిరుమలశెట్టి శ్రీనివాసబాబు, జె హరిబాబు, నాగేశ్వరరావు పలువురు అధికారులు హాజరయ్యారు.

మత్తులో ఎస్కార్ట్ పోలీసులు.. రిమాండ్ ఖైదీ పరారీ

గుంటూరు, మార్చి 21 (ఆంధ్రజ్యోతి): చేతులు తడిపితే మందు, మగువతో రిమాండ్ ఖైదీలు రాజభోగాలు అనుభవించవచ్చని ఎస్కార్ట్ పోలీసులు నిరూపించారు. ఓ చోరీ కేసులో బాపట్ల జైల్లో ఉన్న ఇద్దరు రిమాండ్ ఖైదీలను బాపట్లకు చెందిన ఏఆర్ పోలీసులు ఎస్కార్టుగా గురువారం గుంటూరు జిల్లా కోర్టుకు తీసుకువచ్చారు. కోర్టులో వాయిదా అనంతరం తిరిగి వారిని బాపట్ల జైలుకు తరలించేందుకు గుంటూరు బస్టాండ్‌కు తీసుకెళ్లారు. అయితే బస్టాండ్ ఎదురుగా ఉన్న లాడ్జిలో రిమాండ్ ఖైదీలు ఇద్దరు మహిళలతో ఎంజాయ్ చేశారు. ఆ సమయంలో పోలీసులు పక్కనే ఉన్న బార్‌లో మద్యం మత్తులో మునిగి తేలుతున్నారు. ఇదే అదునుగా భావించిన ఓ రిమాండ్ ఖైదీ పారిపోయాడు. ఆలస్యంగా విషయం గ్రహించిన ఎస్కార్ట్ పోలీసులు పరారైన నిందితుడ్ని పట్టుకునేందుకు శుక్రవారం వరకు ప్రయత్నించి విఫలమయ్యారు. దీంతో చేసేదేమీ లేక శుక్రవారం కొత్తపేట పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు.

భలే చౌక బేరం

(5వ పేజీ తరువాయి)

పాలిష్‌పట్టి తరలిస్తుండగా గతంలో పట్టుబడిన సంఘటనలు ఉన్నాయి. తెనాలి ప్రాంతంలో సేకరించిన బియ్యాన్ని ఎక్కువగా పల్నాడు, గోదావరి జిల్లాలలోని వ్యాపారులకు రూ.20 వరకు అమ్ముతు న్నారు. వేమూరు, అమృతలూరు, చుండూ రు మండలాల్లోని రైస్ మిల్లులను లీజుకు తీసుకుని అక్రమ వ్యాపారానికి అడ్డాగా మారుస్తున్నారు. పల్నాడు జిల్లాలో డీలర్లు దళారుల అవతారం ఎత్తి లబ్ధిదారుల నుంచి రేషన్ బియ్యాన్ని సేకరించి అక్రమార్కులకు అందజేస్తున్నారు. జిల్లాలో బియ్యం అక్రమ వ్యాపారం రూ.11 కోట్లు సాగుతుండగా మామూళ్లు కూడా అదే స్థాయిలో చేతులు మారుతున్నాయి. గుంటూరు, పల్నాడు జిల్లాల్లో గతంలో పౌర సరఫరాల మంత్రి మనోహర్ తనిఖీలు చేసినప్పటికీ మాఫియా దోపిడీలో ఎలాంటి మార్పూ లేదు. బియ్యం మాఫియా అక్రమాలపై ప్రజల నుంచి ఫిర్యాదులు వెల్లువెత్తుతున్నా, మీడియాలో కథనాలు వస్తున్నా అధికారులు కనీసం కూడా పట్టించుకోకపోవడం విమర్శలకు దారితీస్తోంది. బాపట్ల జిల్లాలో గడచిన ఆరు నెలల వ్యవధిలో బియ్యం దొంగలపై 103 వరకు 6ఏ కేసులు నమోదు చేయగా 4180 క్వింటాళ్ల బియ్యాన్ని సీజ్ చేశారు. అయినా ఈ కేసులేవీ వారి దందాను అడ్డుకోలేకపోతున్నాయి. తూతూ మంత్రంగా దాడులు.. మొక్కుబడి కేసులు తప్పితే బియ్యం మాఫియా మూలాలను అరికట్టడంపై అధికారులు దృష్టి సారించడం లేదన్న విమర్శలున్నాయి. అధికారులు ఎవరిపై దాడులు చేయాలో కూడా నేతలే నిర్దేశించే స్థాయికి బియ్యం మాఫియా వేళ్లూనుకోవడం ఆందోళన కలిగిస్తోంది.

బియ్యం బ్లాక్ మార్కెట్ ఇలా..

ఎక్కడికక్కడ కార్డుదారులకు ఎండీయూ వాహనదారులు, డీలర్లు రూ.12 వరకు నగదు ఇచ్చి బియ్యాన్ని సేకరిస్తున్నారు. వీరి నుంచి మండల, నియోజకవర్గ స్థాయి అక్రమార్కులు కిలో రూ.14 నుంచి రూ.16 వరకు కొనుగోలు చేస్తున్నారు. స్టాక్ పాయింట్లు ఏర్పాటు చేసుకుని బియ్యం తరలిస్తున్నారు. కొన్ని చోట్ల మిల్లులను లీజుకు తీసుకుని సేకరించిన బియ్యానికి ఒక పట్టు పాలీష్ వేసి గోతాలు మారుస్తున్నారు. దీనిని టోకు వ్యాపారి కిలోకు రూ.28 ఇచ్చి అక్రమార్కుల నుంచి కొనుగోలు చేస్తున్నాడు. మండల, నియోజకవర్గ స్థాయి అక్రమార్కుల నుంచి కొనుగోలు చేసిన బియ్యం నిల్వలను రాష్ట్ర సరిహద్దులు దాటిస్తున్నారు. గతంలో కాకినాడ పోర్టుకు తరలించేవారు. కాకినాడ పోర్టులో తనిఖీల నేపథ్యంలో బియ్యం బ్లాక్ మార్కెట్ రూటు మారింది. ప్రస్తుతం గుజరాత్‌కు తరలిస్తున్నట్లు అక్రమార్కులు బహిరంగంగానే చెబుతున్నారు.

ఆర్టీసీ..డోర్ డెలివరీ

● డోర్ డెలివరీ చేయలేమంటూ చేతులెత్తేసిన యాజమాన్యం
● నెల రోజుల పాటు ప్రచారానికే పరిమితం



గుంటూరు ఎన్‌టీఆర్ బస్టాండ్‌లోని కార్గో పార్శిల్ కార్యాలయం

గుంటూరు, ఏప్రిల్ 21(ఆంధ్రజ్యోతి): ఆర్టీసీ కార్గో పార్శిల్ సంస్థ డోర్ డెలివరీలో వెనుకంజ వేసింది. పార్శిల్ ఉత్పత్తులను డోర్ డెలివరీ చేస్తామంటూ ఆర్భాటంగా ప్రకటనలు చేసిన ఆ సంస్థ అమల్లో మాత్రం విఫలమైంది. డోర్ డెలివరీకి అనుగుణంగా మానవ వనరులు సమకూర్చటంలో సరైన ప్రణాళికలు లేకపోవటంతోనే యాజమాన్యం చేతులెత్తేసిందన్న విమర్శలు వినిపిసున్నాయి. రాష్ట్ర విభజన అనంతరం ఆర్టీసీ సొంతంగా 2016 నుంచి కార్గో పార్శిల్ సంస్థకు శ్రీకారం చుట్టింది. వస్తువులు ఎక్కడి నుంచి ఎక్కడికైనా 24 గంటల్లో చేరేలా ప్రణాళికలు రూపొందించింది. వస్తు రవాణా గ్యారంటీ, నమ్మకంతో కూడిన వ్యాపారం కార్గో నిర్వహిస్తోంది. సరుకు రవాణాపై కిలో మీటర్ల దూరం, వస్తువు బరువును బట్టి ఛార్జీ నిర్ణయిస్తున్నారు. ఉమ్మడి గుంటూరు జిల్లా కేంద్రం గుంటూరు ఎన్‌టీఆర్ బస్టాండ్‌లో కార్గో పార్శిల్ రవాణా సంస్థకు నిత్యం ప్రజల నుంచి ఆదరణ పెరుగుతోంది. ఇక్కడ నుంచి నిత్యం జిల్లాలోని పట్టణ ప్రాంతాలతో పాటు ప్రధానంగా హైదరాబాద్, విజయవాడ, విశాఖపట్నం, కాకినాడ, రాజమండ్రి, అనంతపూర్ ప్రాంతాలకు పెద్ద ఎత్తున సరుకు రవాణా జరుగుతుందని అధికారులు తెలిపారు. ఆర్టీసీ డిపోలతో పాటు జిల్లా వ్యాప్తంగా 20 మందికి పైగా ఆథరైజ్డ డీలరతో కమీషన్ ప్రాతిపదికన కార్గో పార్శిల్ ఏజంట్ల ద్వారా సరుకు రవాణా చేస్తున్నారు. ఇత గత ఏడాది ఆర్థిక సంవత్సరంలో రూ.12.21 కోట్లతో రాష్ట్రంలోనే మూడో స్థానంలో ఉమ్మడి జిల్లా ఉండగా ప్రస్తుతం గత డిసెంబరు నాటికి దాదాపు రూ. 9 కోట్ల ఆదాయంతో వ్యాపార లావాదేవీలు జరిగాయి. ఇదే సమయంలో కార్గో డోర్ డెలి వరీకి కూడా శ్రీకారం చుట్టింది. అయితే అమలుకు సంబంధించి ప్రణాళికలు రూపొం దించటంలో విఫలమైందన్న విమర్శలు ఉన్నాయి. ఒకే రూట్‌లో వివిధ ప్రాంతాల్లో డోర్ డెలివరీ ఆర్డర్లు ఉంటే కలిసి వస్తుందని, ఎక్కడో ఒక ప్రాంతంలో డోర్ డెలివరీ ఆర్డర్ పడితే పింపంచటం కష్ట తరంగా మారుతుందని ఆ సంస్థలో ఓ అధికారి తెలిపారు. డోర్ డెలివరీకి వేసే ఛార్జీ, అక్కడకు చేరే నాటికి అయ్యే ఖర్చు డబుల్ అవుతుందని అందుకే డోర్ డెలివరీ వెనుకాడాల్సి వస్తుందని అభిప్రాయం వ్యక్తం చేశారు.

డోర్ డెలివరీపై ప్రచారానికే పరిమితం....

ఆర్టీసీ కార్గో డోర్ డెలివరీపై ఈ ఏడాది జనవరిలో నెల రోజుల పాటు విస్తృత ప్రచారాలు చేపట్టారు. కార్గోలో పార్శిల్‌తో పాటు డోర్ డెలివరీ కూడా ఉందంటూ ఫ్లెక్సీలతో ప్రచారాలు చేపట్టారు. ఇందు కోసం నెల రోజుల పాటు ప్రచార కార్యక్రమం చేపట్టారు. ఆ నెల రోజుల పాటు డోర్ డెలివరీ చేసిన అధికారులు తరువాత మాత్రం నిలిపివేశారు. ప్రస్తుతం డోర్ డెలివరీ అడిగితే లేదంటూ సమాదానం చెప్పటంతో అనేక మంది వెనుది రిగిపోతున్నారు. అయితే డోర్ డెలివరీకి అవసరమైన మానవ వనరులను సమకూర్చుకోవటంలో విఫలమైందన్న విమర్శలు వినిపిస్తున్నాయి.



సత్తెనపల్లిలోని సచివాలయాలకు చేరిన ఎల్-1 స్కానర్లు

పించను పక్కా.. అవినీతి ఉండదిక

● సచివాలయాలకు చేరిన ఎల్-1 స్కానర్ల
● ఏప్రిల్ నుంచి వాటి ద్వారానే పంపిణీ

సత్తెనపల్లి, మార్చి 21 (ఆంధ్రజ్యోతి) : ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన సామాజిక పింఛన్ల పంపిణీలో అవకతవకలకు ఆస్కారం లేకుండా ఉండేందుకు కీలక నిర్ణయం తీసుకుంది. ముందుగా అక్రమాలను నియంత్రించేందుకు ఆధునీకరించిన ఎల్-1 స్కానర్లను జిల్లా వ్యాప్తంగా గ్రామ వార్డు, సచివాలయాలకు పంపిణీ చేసింది. ఏప్రిల్ నెల నుంచి వీటి సాయంతో పింఛన్‌లు పంపిణీ చేయనున్నారు. రాష్ట్ర వ్యాప్తంగా పింఛన్‌లకు సంబంధించి వేలి ముద్రలు పడని లబ్ధిదారులకు ఈ నెల వరకు ఎల్ జీరో ఆర్‌డీ పరికరాల సహాయంతో పంపిణీ చేస్తారు. ఇది పూర్తి స్థాయిలో ఫలితాన్ని ఇచ్చేది కాదు. లబ్ధిదారుల వేలి ముద్రలు వేస్తున్నా ఇబ్బందులు తలెత్తేవి. దీనికి తోడు కొన్ని రాష్ట్రాల్లో నకిలీ వేలి ముద్రలు రూపొందించి పింఛన్‌లు పక్కదోవ పట్టిస్తున్నారన్న ఫిర్యాదులు ఉన్నాయి. దీంతో అక్రమాలకు చెక్ పెట్టేందుకు ఆధునిక ఎల్-1 ఆర్‌డీ పరికరాలు కొనుగోలు చేయాలని రాష్ట్ర ప్రభుత్వాలకు కేంద్రం సూచించింది. ఈ మేరకు కూటమి ప్రభుత్వం సచివాలయాలకు వాటిని అందజేసింది.

ఏప్రిల్ నుంచి వినియోగం

తాజాగా అందజేసిన ఎల్-1 ఆర్‌డీ పరికరాలతోనే ఏప్రిల్ నుంచి పింఛన్ అందించనున్నారు. ఈ మేరకు యూడీఏఐ ఆధార్ సాఫ్ట్‌వేర్‌ను ఆధునీకరించింది. దీంతో పాత పరికరాలు పని చేయవని ఆ సంస్థ ఇప్పటికే స్పష్టం చేసింది. ఏ సచివాలయంలోనైనా పరికరం పని చేయకుంటే వాటి స్థానంలో కొత్తవి ఇచ్చేలా ప్రణాళిక రూపొందించారు.

ఇప్పటికే ఏర్పాట్లు

కొత్తగా వచ్చిన పరికరాల ద్వారానే ఏప్రిల్ నెల నుంచి పింఛన్‌లు పంపిణీ చేయనున్నాము. ఈ ప్రక్రియ కోసం అన్ని ఏర్పాట్లు ఇప్పటికే పూర్తి చేశాం. ఎక్కడైనా పరికరం పని చేయకుంటే వెంటనే కొత్తవి సమకూరుస్తాం.

- ఎన్ ఆనంద్ కుమార్, మునిసిపల్ కమిషనర్, సత్తెనపల్లి



నిదానంపాటి శ్రీలక్ష్మి అమ్మవారి ఆలయం

ఆహ్లాదం.. ఆధ్యాత్మికం..

నిదానంపాటి అమ్మవారి సన్నిధి

దుర్గి, మార్చి 21 (ఆంధ్రజ్యోతి): ఆధ్యాత్మికత, ఆహ్లాదం కలబోతగా నిదానంపాటి అమ్మవారి దేవాలయ ప్రాంగణం విరాజిల్లుతోంది. పల్నాడు జిల్లా దుర్గి మండలం అడిగొప్పల గ్రామ సమీపంలో అటవీ ప్రదేశాన వెలసిన నిదానంపాటి శ్రీలక్ష్మి అమ్మవారు.. భక్తులు కోరిన కోర్కెలు తీర్చే చల్లని తల్లిగా ప్రతి ఇంటా కొంగుబంగారమై విరాజిల్లుతోంది.. నిదానంపాటి శ్రీలక్ష్మీ అమ్మవారి కీర్తి రాష్ట్ర వ్యాప్తంగా విస్తరించింది. ప్రతి సంవత్సరం అమ్మవారి తిరునాళ్ల అంగరంగ వైభవంగా నిర్వహిస్తుంటారు. ఇరుగుపొరుగు జిల్లాల నుంచి భక్తులు ఇక్కడికి చేరుకొని అమ్మవారిని భక్తిశ్రద్ధలతో పూజించి మొక్కుబడులు తీర్చుకొని వెళ్తుంటారు. ప్రతి ఆదివారం వేలాది మంది భక్తులు తరలిరావడం విశేషం.

అమ్మవారి తిరునాళ్ళకు విస్తృత ఏర్పాట్లు

రేపు అమ్మవారి తిరునాళ్లను అత్యంత వైభవోపేతంగా నిర్వహించనున్నారు. దీనికి దేవాదాయ శాఖ అధికారులు విస్తృత ఏర్పాట్లు చేశారు. తలనీలాలు సమర్పించేందుకు కేశఖండన శాల, తాగునీరు, వాహనాలు నిలుపుకునేందుకు పార్కింగ్ సదుపాయం ఏర్పాటు చేశారు. మొక్కులు తీర్చుకునే భక్తులు పొంగళ్లు వండుకునేందుకు షెడ్లు , భక్తులు అధిక సంఖ్యలో వస్తే వారికోసం మామిడితోటలో వంట చేసుకోవడానికి ఏర్పాట్లు చేశారు. దానికి కావాల్సిన వంట సామగ్రి కూడా అందుబాటులో ఉంటాయి. కుటుంబసభ్యులు, స్నేహితులు, బంధుమిత్రులతో కలిసి భోజనం చేసేందుకు కూడా అన్ని సౌకర్యాలు కల్పించారు. ఆలయానికి వచ్చిన భక్తులు ఆలయం చుట్టూ ప్రదక్షణలు చేసి అమ్మవారిని దర్శించుకుంటే కోరిన కోర్కెలు తీరుతాయని నమ్మకం. పల్నాటి ప్రాంత ప్రజలు తాము కొత్తగా కొనుగోలు చేసిన వాహనాలకు మొదటగా ఇక్కడ పూజ చేయించడం అధికంగా కనిపిస్తుంది.



ఆంధ్రజ్యోతి
దినపత్రికలో అన్ని రకముల ప్రకటనలు (అడ్వర్టైజ్‌మెంట్స్) కొరకు
సంప్రదించండి 98484 11050 99854 03281


విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతున్న డాక్టర్ మదన్‌కుమార్ శ్రీనివాసన్

దీర్ఘకాలిక లక్ష్యాలను ఎంచుకోవాలి

తాడికొండ(మోతడక), మార్చి 21(ఆంధ్రజ్యోతి): విద్యార్థులు దీర్ఘకాలిక లక్ష్యాలను ఎంచుకోవటం వలన భవిష్యత్తు బంగారుమయంగా ఉంటుందని వైజ్‌వర్క్ కంపెనీ సీఈవో డాక్టర్ మదన్‌కుమార్ శ్రీనివాసన్ పేర్కొన్నారు. చలపతి విద్యాసంస్థలు స్థాపించి 30 సంవత్సరాలు అవ్వటంతో నాలుగు రోజులపాటు చలపతి మహోత్సవ్ నిర్వహించారు. మోతడక చలపతి ఇంజనీరింగ్ కళాశాలలో శుక్రవారం క్రీడా, సాంస్కృతిక పోటీలు వైభవంగా ప్రారంభమయ్యాయి. కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా మదన్‌కుమార్ శ్రీనివాసన్ మాట్లాడుతూ అంతర్గత ప్రేరణ, డిజైన్ థింకింగ్ వంటి వాటిని ఎంచుకోవటం ద్వారా జీవితంలో అనుకున్న లక్ష్యం సాధించవచ్చన్నారు. అమృత హాస్పటల్ వైద్యులు, కార్డియాలజిస్ట్ డాక్టర్ అంజిత్ ఉప్పుటూరి మాట్లాడుతూ విద్యార్థులు మానసిక వికాసం కోసం ఆరోగ్యం కలిగి ఉండాలన్నారు. కళాశాల సెక్రటరీ వై.సుజిత్‌కుమార్ మాట్లాడుతూ చలపతి మహోత్సవ్‌కి వివిధ కళాశాలల నుంచి 2500మంది పాల్గొన్నారని తెలిపారు. కార్యక్రమంలో విద్యాసంస్థల చైర్మన్ వై.వీ.అంజనేయులు, ప్రిన్సిపాల్ డాక్టర్ కొల్లా నాగ శ్రీనివాసరావు, డైరెక్టర్ డీ.వినయ్‌కుమార్, డాక్టర్ ఫణికుమార్, డాక్టర్ వీ.వీ. సుబ్బారావు, డాక్టర్ బాలమురళీకృష్ణ, డాక్టర్ తులసీరాణి, రాము, రాజు తదితరులు పాల్గొన్నారు.

పశ్చిమడెల్టాకాల్వకు సాగునీటి విడుదల నిలిపివేత

దుగ్గిరాల, మార్చి 21 (ఆంధ్రజ్యోతి): విజయవాడ ప్రకాశం బ్యారేజి నుంచి పశ్చిమడెల్టాకాల్వకు సాగునీటి విడుదల శుక్రవారం నిలిపివేసినట్లు నీటిపారుదలశాఖ అధికారులు తెలిపారు. బ్యారేజివద్ద 12.0 అడుగుల నీటిమట్టం ఉంది.

పశ్చిమడెల్టా కాల్వలో తౌడుబస్తాల లారీ బోల్తా

తెనాలి-విజయవాడ రోడ్‌లో మోరంపూడి వద్ద తౌడుబస్తాల లోడు లారీ పశ్చిమడెల్టా కాల్వలోకి పడిపోయింది. కృష్ణాజిల్లా ఉయ్యూరు నుంచి తౌడుబస్తాలతో యడ్లపాడు వెళుతున్న లారీ శుక్రవారం తెల్లవారుజామున మోరంపూడి వద్ద అదుపుతప్పి పక్కనేవున్న పశ్చిమడెల్టాకాల్వలోకి బోల్తాకొట్టి నీటిలో పడిపోయింది. నీటిప్రవాహం తక్కువగా ఉండటంతో డ్రైవర్ సత్యనారాయణ స్వల్పగాయాలతో బయటపడ్డాడు.

జాబ్‌మేళాలో 256మంది ఎంపిక

చింతలపూడిలోని ప్రియదర్శిని ఇంజనీరింగ్ కళాశాలలో జరిగిన జాబ్‌మేళాలో 256మంది ఎంపికైనట్లు ప్రిన్సిపాల్ డాక్టర్ ఎన్.లక్ష్మీనారాయణ తెలిపారు. బెంగుళూరు, చెన్నై, హైద్రాబాద్, వైజాగ్ తదితర ప్రాంతాలకు 24 సంస్థలు నిర్వహించిన ఇంటర్వ్యూలకు కళాశాల విద్యార్థులతోపాటు, పరిసర పట్టణాల్లో చదివే మొత్తం 532మంది హాజరయ్యారు. కళాశాల చైర్మన్ చందు రామారావు, కరస్పాండెంట్ విజయలక్ష్మి పర్యవేక్షించారు. ఎంపికైనవారికి మూడునెలల శిక్షణ ఇస్తామని కంపెనీ ప్రతినిధులు తెలిపారు. మహిళా కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ రాఘవేంద్రవిష్ణు, వైస్‌ప్రిన్సిపాల్ డాక్టర్ అన్నదాసు శ్రీకాంత్ పాల్గొన్నారు.

మట్టిని అక్రమంగా తరలిస్తున్న టిప్పర్ల యజమానులకు జరిమానా

మట్టిని అక్రమంగా తరలిస్తున్న టిప్పర్లపై కేసునమోదు చేసి జరిమానా విధించినట్లు తహసీల్దార్ ఐ.సునీత శుక్రవారం తెలిపారు. రెండ్రోజుల క్రితం మంగళగిరి వైపునుంచి మట్టిలోడుతో వస్తున్న మూడు టిప్పర్లను దుగ్గిరాల పోలీసులు పట్టుకుని కేసునమోదు చేశారు. అనుమతులు లేకుండా మట్టిని తరలిస్తున్న ఈ టిప్పర్ల యజమానులకు రూ.5,500 చొప్పున జరిమానా విధించినట్లు తహసీల్దార్ తెలిపారు.

పరిసరాల పరిశుభ్రతపై ప్రజలకు అవగాహన

మంగళగిరి సిటీ, మార్చి 21(ఆంధ్రజ్యోతి): స్వచ్ఛ మంగళగిరి కార్యక్రమంలో భాగంగా పరిసరాల పరిశుభ్రతపై ఎంటీఎంసీ అధికారులు, సిబ్బంది ప్రజలకు అవగాహన కల్పించారు. ఐదో రోజైన శుక్రవారం మంగళగిరి పట్టణంలోని 8, 9 వార్డుల్లోను, తాడేపల్లి పట్టణంలోని 5వ వార్డులో ప్రత్యేక పారిశుధ్య పనులు నిర్వహించారు. కార్యక్రమంలో ఎంటీఎంసీ డిప్యూటీ కమిషనర్ శ్రీకాంత్, అడిషనల్ కమిషనర్ కే.శకుంతల, అసిస్టెంట్ సిటీ ప్లానర్ అంజనాజేమ్స్, డీఈ రాము, ఏఈ అనూష, కార్యదర్శి ఎం.దివ్యకుమారి, టీడీపీ నేతలు పాల్గొన్నారు.

భూసేకరణపై తహసీల్దార్ సమావేశం

ఫిరంగిపురం, మార్చి 21(ఆంధ్రజ్యోతి): మండలంలోని ఏడు గ్రామాల్లో జాతీయ రహదారి నెంబరు 544డీలో వినుకొండ-గుంటూరు నాలుగు లైన్‌ల విస్తరణలో భాగంగా శుక్రవారం మండల రెవెన్యూ కార్యాలయంలో తహసీల్దార్ జే ప్రసాదరావు అవగాహన కల్పించారు. భూసేకరణ జరిగే విధానాన్ని ఆయన రైతులకు వివరించారు. కార్యక్రమంలో మండల టీడీపీ అధ్యక్షులు మండవ నరసింహారావు, జిల్లా టీడీపీ కార్యవర్గ కార్యదర్శి కొత్తపల్లి కోటేశ్వరరావు, రైతులు, రెవెన్యూ అధికారులు పాల్గొన్నారు.

పంట పొలాలకు సాగునీరందించింది టీడీపీనే

ప్రత్తిపాడు, మార్చి 21 (ఆంధ్రజ్యోతి): ఐదేళ్లలో చుక్కనీరు కూడా వైసీపీ ప్రభుత్వం ఇవ్వలేక పోయిందని, కానీ ఈ ఏడాది చివరి భూముల వరకు నీరు అందించిన ఘనత తమ ప్రభుత్వానిదేనని పెదనందిపాడు బ్రాంచ్ కెనాల్ డీసీ చైర్మన్ కల్లూరి కుసుమ, వంకాయలపాడు మేజర్ డీసీ కమిటీ చైర్మన్ అయినంపూడి నాగేశ్వరరావు తెలిపారు. కార్యక్రమంలో జిల్లా సర్పంచ్‌ల సంఘం అధ్యక్షులు కల్లూరి శ్రీనివాసరావు, కుర్రి సుబ్బారెడ్డి, వంగిపురం ఎంపీటీసీ సాంబశివరావు, వెంకటేశ్వరరావు, తిక్కిరెడ్డిపాలెం సర్పంచ్ మాకినేని జగన్, కోయవారిపాలెం సర్పంచ్ మల్లేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

● రంజాన్ మాసం సందర్భంగా ప్రత్తిపాడులోని పెద్దమసీదులో ఎమ్మెల్యే బూర్ల రామాంజనేయులు ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు.కార్యక్రమంలో రాష్ట్ర తెలుగు రైతు మీడియా కోఆర్డినేటర్ జి.వెంకటేశ్వరరావు, శివరామప్రసాద్ పాల్గొన్నారు.

తాడేపల్లిలో కార్డెన్ సెర్చ్

● తనిఖీల్లో పాల్గొన్న జిల్లా ఎస్పీ సతీష్‌కుమార్


స్థానిక మహిళల సమస్యలు వింటున్న ఎస్పీ సతీష్‌కుమార్

తాడేపల్లి టౌన్, మార్చి 21(ఆంధ్రజ్యోతి): తాడేపల్లి పట్టణ పరిధిలోని నులకపేటలో చాలా ఇబ్బందులు పడుతున్నామని శాంతిభద్రతల పర్యవేక్షణ లోపించిందని స్థానిక మహిళలు ఎస్పీ సతీష్‌కుమార్ దృష్టికి తెచ్చారు. నులకపేటలో ఎస్పీ ఆధ్వర్యంలో శుక్రవారం కార్డెన్ సెర్చ్ నిర్వహించారు. ఈ ప్రాంతంలో యువత గంజాయి ఎక్కువగా వినియోగిస్తున్నారని మహిళలు ఎస్పీకి చెప్పారు. ఈ సందర్భంగా ఎస్పీ మీడియాతో మాట్లాడుతూ గంజాయి, మాదకద్రవ్యాల వినియోగంపై నిఘా ఏర్పాటుచేస్తామన్నారు. అలాగే రౌడీషీటర్లకు కౌన్సిలింగ్ నిర్వహిస్తామని చెప్పారు. తెల్లవారుజామునుండే నిర్వహించిన తనిఖీల్లో సరైన పత్రాలులేని 83 ద్విచక్రవాహనాలు, ఒక కారును సీజ్ చేశామన్నారు. గంజాయి రహిత జిల్లాగా చేయాల్సిన బాధ్యత అందరిపై ఉందన్నారు. తనిఖీల్లో అడిషనల్ ఎస్పీ రవికుమార్, డీఎస్పీ మురళీకృష్ణ, సీఐ కళ్యాణరాజు, ఎస్‌ఐలు జె శ్రీనివాసరావు, ఖాజావలి, 200 మంది పోలీసులు పాల్గొన్నారు.

విద్యార్థులు ఆధునిక టెక్నాలజీని అందిపుచ్చుకోవాలి

● కమ్యూనికేషన్స్ డీఐజీ ఎన్‌ఎస్‌జే లక్ష్మి

తాడేపల్లి(వడ్డేశ్వరం), మార్చి 21(ఆంధ్రజ్యోతి): విద్యార్థులు సాంకేతికతను అందిపుచ్చుకుని భవిష్యత్తుకు బంగారు బాట వేసుకోవాలని ప్రభుత్వ కమ్యునికేషన్స్ డీఐజీ ఎన్‌ఎస్‌జే లక్ష్మి అన్నారు. తాడేపల్లి మండలం వడ్డేశ్వరం కేఈఎస్ పాలిటెక్నిక్ కళాశాల వార్షికోత్సవంలో ముఖ్య అతిథిగా ప్రసంగించారు. ప్రతి ఇంటి నుండి ఒకరు పరిశ్రమ ఏర్పాటుచేసి పదిమందికి ఉద్యోగ అవకాశాలు కల్పించాలన్నదే సీఎం చంద్రబాబు లక్ష్యమని చెప్పారు. విద్యార్థులకు లక్ష్యం ఉండాలని తదనుగుణంగా ముందుకు సాగాలన్నారు. డిప్లమో అయిన వెంటనే ఉద్యోగంలో స్థిరపడి ప్రైవేటుగా బీటెక్ చదువుకునే వెసులుబాటు కల్పించేలా ప్రభుత్వం ఆలోచన చేస్తుందన్నారు. కృష్ణ ఇండస్ట్రియల్ అండ్ అగ్రికల్చర్ ఎగ్జిబిషన్ సొసైటీ కార్యదర్శి జీవీ రామారావు మాట్లాడుతూ కమ్యూనికేషన్ రంగంలో అభివృద్ధి సాధించాలన్నారు. అనంతరం విద్యార్థులకు పోటీలలో విజేతలకు బహుమతులు అందించారు. విద్యార్థుల సాంస్కృతిక కార్యక్రమాలు అలరించాయి. కార్యక్రమంలో కేఈఎస్ సభ్యులు డాక్టర్ రాం ప్రసాద్, జాయింట్ సెక్రటరీ పార్థసారధి, ప్రిన్సిపాల్ శ్రీనివాసరావు పాల్గొన్నారు.


ప్రసంగిస్తున్న కమ్యునికేషన్స్ డీఐజీ ఎన్‌ఎస్‌జే లక్ష్మి

నాణ్యమైన విత్తనాలు అందించడమే లక్ష్యం

పెదనందిపాడు, మార్చి 21(ఆంధ్రజ్యోతి): నాణ్యమై విత్తనాలు అందించడమే నూజివీడు సీడ్స్ లక్ష్యమని ఆ సంస్థ ఆర్ఎం సీహెచ్ భాస్కరరావు అన్నారు. మండల పరిధిలోని అన్నవరంలో రైతులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రతినిధి మాట్లాడుతూ అధిక ఉష్ణోగ్రతకి కూడా తట్టుకుని అధిక దిగుబడులు అందించే విత్తనాలను నూజివీడు సీడ్స్ తయారు చేస్తుందని తెలిపారు. ఈ ఏడాది విన్నర్ నూనత వంగడం మంచి ఫలితాలు ఇస్తుందని రైతులకు తెలిపారు. కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ వెంకట్రావు తదితరులు పాల్గొన్నారు.

హత్య కేసులో ఇద్దరు నిందితుల అరెస్టు

వట్టిచెరుకూరు, మార్చి 21(ఆంధ్రజ్యోతి):వట్టిచెరుకూరు గ్రామ పంచాయతీ పరిధిలోని నెహ్రూనగర్ ఎస్సీ కాలనీలో కాకుమాను థామస్‌పై తీవ్రంగా దాడిచేసి అతని మృతికి కారణమైన అదే కాలనీకి చెందిన ఇరువురు నిందితులను శుక్రవారం అరెస్టు చేసి కోర్టులో హాజరుపరచగా రిమాండ్ విధించినట్లు సీఐ రమానాయక్ తెలిపారు. మైనర్ బాలికపై దారుణ సంఘటనకు కారకుడని ఆగ్రహించిన బాలిక కుటుంబసభ్యులు నిందితుడిగా గుర్తించిన కాకుమాను థామస్‌పై దాడిచేయగా తీవ్రగాయాలతో జీజీహెచ్‌లో చికిత్స పొందుతూ మృతిచెందాడు. హత్య కేసుగా నమోదుచేసి నిందితులైన కాకుమాను నాగేశ్వరరావు, కాకుమాను జీవన్‌లను అరెస్టుచేసి కోర్టు హాజరుపరచగా రిమాండ్ విధించినట్లు తెలిపారు. నిందితులనుఅరెస్టుచేసిన కానిస్టేబుళ్ళను ఎస్పీ సతీష్‌కుమార్, డీఎస్పీ భానోదయ ప్రత్యేకంగా అభినందించినట్లు ఆయన తెలిపారు.

చిన్న తరహా పరిశ్రమల స్థాపనపై శిక్షణ

తాడికొండ, మార్చి 21(ఆంధ్రజ్యోతి): చిన్న తరహా పరిశ్రమలు స్థాపించటం వలన ఆర్థికంగా వృద్ధి చెందుతారని ఇండస్ట్రియల్ డిప్యూటీ డైరెక్టర్ డీ.విజయ్‌కుమార్ అన్నారు. శుక్రవారం తాడికొండ మండల పరిషత్ కార్యాలయంలో ఉద్యమ్ సర్టిఫికెట్ రిజిస్ట్రేషన్, చిన్న తరహా పరిశ్రమల స్థాపన వల్ల ప్రయోజనాలపై ఒక రోజు శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈసందర్భంగా విజయ్‌కుమార్ మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు చిన్న తరహా పరిశ్రమల నిర్వాహకులకు సబ్సిడీపై లోన్లు మంజూరు చేస్తుందన్నారు. అనంతరం ఉద్యమ్ సర్టిఫికెట్స్ పొందేందుకు అవగాహన కల్పించారు. కార్యక్రమంలో ఎంపీడీవో సమతావాణి, ఇండస్ట్రియల్ ప్రమోషన్ ఆఫీసర్ ఎం.శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

ఉప్పుటూరి సేవా కార్యక్రమాలు అందర్శనీయం సీఐ రమానాయక్


విద్యార్థులకు మజ్జిగ ప్యాకెట్లను పంపిణీ చేస్తున్న ఉప్పుటూరి చిన రాములు, సీఐ రమానాయక్

వట్టిచెరుకూరు, మార్చి 21(ఆంధ్రజ్యోతి): మండలంలోని పుల్లడిగుంట గ్రామానికి చెందిన ఎన్‌ఆర్‌ఐ ఉప్పుటూరి రామ్ చౌదరి తన తండ్రి పేర నిర్వహిస్తున్న ఉప్పుటూరి చినరాములు చారిటబుల్ ట్రస్ట్ నిరంతర సేవా కార్యక్రమాలు హర్షణీయమని సీఐ రమా నాయక్ అన్నారు. రైతులకు, విద్యార్థుల కోసం పరీక్షా కిట్లు అందించిన ఉప్పుటూరి చిన రాములు సేవా ట్రస్ట్ ఆధ్వర్యంలో ఈనెల 17వ తేదీ నుంచి ప్రత్తిపాడు నియోజక వర్గంలోని కాకుమాను, పెదనందిపాడు మండలాల్లో 10వ తరగతి విద్యార్థులకు వేసవిని దృష్టిలో పెట్టుకొని మజ్జిగ ప్యాకెట్లు అందించే కార్యక్రమాన్ని కొనసాగించగా శనివారం వట్టిచెరుకూరులోని జిల్లా పరిషత్ హైస్కూల్‌లో 10వ తరగతి విద్యార్థినీ విద్యార్థులకు మజ్జిగ ప్యాకెట్లను అందజేశారు. కార్యక్రమంలో సీఐ రమా నాయక్, సదాశివరావు, పరీక్ష నిర్వాహకులు పాల్గొన్నారు.

ఘనంగా దేవాన్ష్ జన్మదిన వేడుకలు


మంగళగిరి టీడీపీ కార్యాలయంలో కేకు కట్ చేసిన నాయకులు

మంగళగిరి, మార్చి 21(ఆంధ్రజ్యోతి): రాష్ట్ర మంత్రి లోకేశ్ తనయుడు నారా దేవాన్ష్ పుట్టినరోజు వేడుకలను మంగళగిరి టీడీపీ కార్యాలయంలో శుక్రవారం ఘనంగా నిర్వహించారు. నేతలు కేకు కట్ చేసి దేవాన్ష్‌కు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏపీ పద్మశాలి కార్పొరేషన్ చైర్మన్ నందం అబద్దయ్య, టీటీడీ ధర్మకర్తల మండలి సభ్యురాలు తమ్మిశెట్టి జానకీదేవి, సివిల్ సప్లయిస్ కార్పొరేషన్ డైరెక్టర్ తోట పార్థసారధి, టీడీపీ పట్టణ ఉపాధ్యక్షుడు గోవాడ దుర్గారావు, ప్రధాన కార్యదర్శి షేక్ రియాజ్, నేతలు కారంపూడి అంకమ్మరావు, మాజేటి సూర్యవేణుగోపాలకృష్ణ, మన్నెం రమేష్‌బాబు, షేక్ సుభానీ, వాకా మాధవరావు పాల్గొన్నారు.

ఎర్రబాలెంలో...

మంగళగిరి, మార్చి 21 (ఆంధ్రజ్యోతి): మంత్రి లోకేశ్ తనయుడు దేవాన్ష్ పుట్టినరోజు వేడుకలను మంగళగిరి మండలం ఎర్రబాలెం గ్రామంలో శుక్రవారం ఘనంగా నిర్వహించారు. శ్రీనగర్ కాలనీ స్పెన్సర్ సెంటరులో నియోజకవర్గ తెలుగు మహిళ అధికార ప్రతినిధి యలమంచిలి పద్మజ ఆధ్వర్యంలో కేకును కట్ చేసి దేవాన్ష్‌కు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో టీడీపీ నేతలు ఆకుల ఉమామహేశ్వరరావు, నీలం అంకారావు, ఆకుల పానకాలరావు, పలగాని ప్రసాద్, తోట సురేష్, ఆకుల అజయ్‌బాబు, నాయుడు శ్రీనివాసరావు, మేరిగ మేరీ, బొందలపాటి రాజ్యలక్ష్మీ, బుర్రి ఈశ్వరీ తదితరులు పాల్గొన్నారు.

బహిరంగ ప్రకటన

మా క్లయింట్ శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్, గుంటూరు-1 బ్రాంచ్ వారి సూచనలు పొంది యావన్మందికి తెలియచేయునది ఏమనగా... దగ్గుమల్లి లక్ష్మీనారాయణ గారి కుమారుడు సాంబశివరావు గారి ఆస్తిని తనఖా పెట్టుకొని దగ్గుమల్లి వెంకటేశ్వరరావు గారు ఋణము పొందుటకు సంప్రదించినారు. కావున ఈ దిగువ షెడ్యూలు ఆస్తికి సంబంధించి ఎవరికైనా అభ్యంతరములు, క్లెయిములు ఉన్నచో 7 రోజులలోపు తెలియచేయవలెను. ఎట్టి అభ్యంతరములు, క్లెయిములు రానిచో మా క్లయింట్ సదరు దగ్గుమల్లి వెంకటేశ్వరరావు గారికి ఋణం మంజూరు చేయును. షెడ్యూలు : నరసరావుపేట రి.డి. చిలకలూరిపేట సబ్.డి. ఇలాకా చిలకలూరిపేట మున్సిపల్ పరిధిలోని 37వ భాగమునకు చెందిన పురుషోత్తమపట్నం గ్రామ డి.నెం. 365/8పై ఉన్న చిలకలూరిపేట మున్సిపాలిటీ డోర్ నెం. 37-102 ... [illegible] ... స్థలము వివరము 1వ అంశము : తూర్పు : షేక్ ... గారి భూమి హద్దు, దక్షిణము : రోడ్డు హద్దు, పడమర : ... స్థలం హద్దు, ఉత్తరము : 2వ అంశము స్థలం హద్దు ఈ హద్దుల మధ్య చ.గ. 436.5... 2వ అంశము : తూర్పు : షేక్ ... గారి భూమి హద్దు, దక్షిణము : 1వ అంశము స్థలం హద్దు, పడమర : ... స్థలం హద్దు, ఉత్తరము : వాకాలకు (దగ్గుమల్లి సాంబశివరావు) నివేశన స్థలం హద్దు. ఈ హద్దుల మధ్య చ.గ. 411.4... రెండు అంశముల కలిపి చ.గ. 847... సరియగు చ.మీ. 708.09... గల ఖాళీ నివేశన స్థలము హక్కులు. DOC NO : 2514/2007, S.R.O. చిలకలూరిపేట.
లంకా విజయ్‌కుమార్, లంకా వంశీకృష్ణ, న్యాయవాదులు, 2వ లైను, రవీంద్ర నగర్, గుంటూరు. సెల్ నెం.9030595227, 9848052914

చలివేంద్రాల ఏర్పాటు అభినందనీయం

● ఎమ్మెల్యే తెనాలి శ్రావణ్‌కుమార్


చలివేంద్రాన్ని ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే శ్రావణ్ కుమార్

తుళ్లూరు, మార్చి 21(ఆంధ్రజ్యోతి): చలివేంద్రాలు ఏర్పాటు చేయటం అభినందనీయమని ఎమ్మెల్యే తెనాలి శ్రావణ్‌కుమార్ అన్నారు. శుక్రవారం తుళ్లూరులో చలివేంద్రాలను ఆయన ప్రారంభించారు. తెలుగు యువత మండల అధ్యక్షుడు మూల్పూరు నరేష్, తాడికొండ ఆర్టీఎస్ కోఆర్డినేటర్ నెలకుదిటి చందు, దళిత టీడీపీ యువనేత బేతు అంబేద్కర్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన చలివేంద్రాలను ఎమ్మెల్యే శ్రావణ్‌కుమార్ ప్రారంభించారు. ఈ కార్యక్రమాలలో టీడీపీ రాష్ట్ర కార్యదర్శి దామినేని శ్రీనివాసరావు, తుళ్లూరు గ్రామపార్టీ అధ్యక్షుడు కాటా అప్పారావు, బండ్ల పట్టాభిరామయ్య. మండల అధ్యక్షుడు ధనేకుల సుబ్బారావు, కిరణ్, సాంబశివరావు, జమ్ముల అనిల్ పాల్గొన్నారు.


లబ్ధిదారులకు చెక్కులు అందజేస్తున్న జానకీదేవి, టీడీపీ నేతలు

సీఎం సహాయనిధి చెక్కుల పంపిణీ

మంగళగిరి సిటీ, మార్చి 21(ఆంధ్రజ్యోతి): మంగళగిరికి చెందిన పలువురికి సీఎం సహాయనిధి చెక్కులను స్థానిక నేతలు శుక్రవారం పంపిణీ చేశారు. కార్యక్రమంలో టీటీడీ పాలక మండలి సభ్యురాలు తమ్మిశెట్టి జానకీదేవి, సివిల్ సప్లయిస్ కార్పొరేషన్ డైరెక్టర్ తోట పార్థసారధి, టీడీపీ పట్టణ ఉపాధ్యక్షుడు గోవాడ దుర్గారావు, ప్రధానకార్యదర్శి షేక్ రియాజ్, నేతలు కే.సుకుమార్, బి.కోటేశ్వరరావు, తాటి వెంకట్రావు, హనుమాన్, ఉడతా లావణ్య, బిట్రా నాగరాజు, గోరంట్ల లావణ్య, బట్టు చిదానందశాస్త్రి, కోటయ్య, గోలి పూర్ణచంద్ర, బట్టు మోహన్, అడిగోపుల రాము తదితరులు పాల్గొన్నారు.

తాడేపల్లిలో...

తాడేపల్లి టౌన్, మార్చి 21(ఆంధ్రజ్యోతి): మంత్రి లోకేశ్ ఆదేశాలతో సీఎం సహాయనిధి నుండి మంజూరైన 13 చెక్కులను టీడీపీ పట్టణ అధ్యక్షులు వల్లభనేని వెంకట్రావు ఆధ్వర్యంలో కూటమి నేతలు శుక్రవారం ఇళ్లకు వెళ్లి అందజేశారు. కార్యక్రమంలో టీడీపీ పట్టణ అధ్యక్షుడు వల్లభనేని వెంకట్రావు, పార్టీ నేతలు తాడిబోయిన బాస్కర్, ఇట్టా భాస్కర్, ఇట్టా పెంచలయ్య, కేళి వెంకటేశ్వరరావు, కొర్రపాటి రమణ; బెజ్జం రామకృష్ణ, బూదాల రవికుమార్, అద్దంకి మురళి, శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

మెల్లెంపూడిలో...

తాడేపల్లి (మెల్లెంపూడి), మార్చి 21(ఆంధ్రజ్యోతి): తాడేపల్లి మండలం మెల్లెంపూడిలో సీఎంఆర్‌ఎఫ్ చెక్కులను టీడీపీ నేతలు లబ్ధిదారులకు అందజేశారు. కార్యక్రమంలో షేక్ నాగుల్, బొమ్మారెడ్డి కోటిరెడ్డి, పఠాన్ ఖాసింఖాన్, బొర్రా కృష్ణవందన, షేక్ ఖాసింబాబు, శౌంతి రామ్మోహనరావు, దొంతిరెడ్డి సంజీవరెడ్డి, ఆరుమళ్ల ప్రభాకర్‌రెడ్డి, అన్నపరెడ్డి సాంబిరెడ్డి, చీడిపూడి నాగిరెడ్డి, నూరుద్దీన్, ఈదులమూడి సందీప్ పాల్గొన్నారు.

సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కుల అందజేత


లబ్ధిదారులతో ఎమ్మెల్యే రామాంజనేయులు

గుంటూరు(తూర్పు), మార్చి 21(ఆంధ్రజ్యోతి): స్థానిక అరండల్‌పేట, టీ డీ పీ జిల్లా కార్యాలయంలో శుక్రవారం ప్రత్తిపాడు నియోజకవర్గానికి చెందిన అర్హులైన 40 మంది లబ్ధిదారులకు రూ 28 లక్షల విలువచేసే ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులను ప్రత్తిపాడు ఎమ్మెల్యే బూర్ల రామాంజనేయులు చేతుల మీదగా అందజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ప్రజలకు ముఖ్యమంత్రి సహాయనిధి ఒక వరం లాంటిదని అన్నారు. కార్యక్రమంలో కూటమి నాయకులు కొర్రపాటి నాగేశ్వరరావు, వందనాదేవి, గింజుపల్లి వెంకటేశ్వరరావు, జంపని హనుమంతరావు, కల్లూరి శ్రీనివాసరావు, బొబ్బిలి రామారావు, నువ్వుల సునీల్, గింజుపల్లి శివరామప్రసాద్, మన్నవ పూర్ణచంద్రరావు, ఇమ్మడి మల్లికార్జునరావు, పంచుమర్తి శేషు, బుర్రి సురేష్ తదితరులు పాల్గొన్నారు.

పెండింగ్ గృహాల నిర్మాణాలను పూర్తి చేయాలి

ప్రత్తిపాడు నియోజకవర్గంలో పెండింగ్ గృహాలను వెంటనే పూర్తి చేయాలని ప్రత్తిపాడు ఎమ్మెల్యే బూర్ల రామాంజనేయులు సూచించారు. శుక్రవారం మండల పరిషత్ కార్యాలయంలో గృహ నిర్మాణాలపై ఎమ్మెల్యే నియోజకవర్గ, మండల స్థాయి అధికారులతో సమీక్ష నిర్వహించారు. సమావేశంలో హౌసింగ్ పీడీ ప్రసాద్, ఈఈ శంకర్రావు, డీఈ సత్యనారాయణ, జనసేన నాయకుడు కే నాగేశ్వరరావు, ఐదు మండలాల తహసీల్దార్లు, ఎంపీడీవోలు, హౌసింగ్ అధికారులు పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న కేసన శంకరరావు

చలో ఢిల్లీని విజయవంతం చేయాలి: కేసన

మంగళగిరి, మార్చి 21(ఆంధ్రజ్యోతి): ఓబీసీల సమస్యలపై ఈ నెల 24, 25, 26 తేదీల్లో దేశ రాజధాని ఢిల్లీలో నిర్వహించతలపెట్టిన చలో ఢిల్లీ నిరసన కార్యక్రమాలను విజయవంతం చేయాలని బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు కేసన శంకరరావు పిలుపునిచ్చారు. మంగళగిరిలోని బీసీ సంక్షేమసంఘం రాష్ట్ర కార్యాలయంలో శుక్రవారం మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. కులగణనపై అలసత్వం, జాప్యం ప్రదర్శిస్తున్న బీజేపీ ప్రభుత్వ వైఖరికి నిరసనగా 25న జంతర్‌మంతర్ వద్ద ధర్నా, ఓబీసీలకు చట్టసభల్లో రిజర్వేషన్లు కేటాయించడంతోపాటు చట్టసభల్లో మహిళలకు ఇచ్చిన 33 శాతం రిజర్వేషన్లలో ఓబీసీ మహిళలకు సబ్‌కోటానిస్తూ చట్ట సవరణ చేయాలని 26న నిరసన తెలియజేస్తామన్నారు. సమావేశంలో సంఘం జాతీయ ప్రధాన కార్యదర్శి కుమ్మర క్రాంతికుమార్, బీసీ సంక్షేమ సంఘం మహిళా విభాగం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఉప్పాల శివలక్ష్మీ, శాలివాహన సంఘం రాష్ట్ర అధ్యక్షుడు ఎంవీవీఎస్ మూర్తి తదితరులు పాల్గొన్నారు.

అమృతమూర్తికి అశ్రునివాళి



కీ॥శే॥ జమ్ముల మధుసూధనరావు గారు
మరణం : 08-03-2025

ప్రేమ, ఆప్యాయత అనురాగాలను మాకు పంచి, మా శ్రేయస్సు కోసం నిరంతరం కృషిచేసిన శ్రీ జమ్ముల మధుసూధనరావు గారి మరణం మాకు తీరని లోటు.
దివికేగిన మీ పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతుని ప్రార్థిస్తూ...
అశ్రునయనాలతో...
భార్య : జమ్ముల వెంకట సుశీల

కుమారుడు - కోడలు : జమ్ముల సతీష్ - కిరణ్మయి
మనుమరాలు : చంద్రహాసిని, మనుమడు : గణేష్
వియ్యంకుడు - వియ్యపురాలు : కొల్లా శంకరరావు - ఉమామహేశ్వరి
కుమార్తె - అల్లుడు : బండి సుధేష్ణ - సాంబశివరావు
మనుమరాలు : శాన్విత, మనుమడు : హేమంత్

వియ్యంకుడు - వియ్యపురాలు : బండి శ్రీహరిరావు - అన్నపూర్ణ
బావ- చెల్లి : PRK ప్రసాద్ - రత్నకుమారి
తమ్ముడు - మరదలు : జమ్ముల పూర్ణచంద్రరావు - లక్ష్మి
బావమరిది : పొన్నెకంటి సుబ్బారావు - సుజాత
తోడల్లుడు : సజ్జా సాంబశివరావు - లక్ష్మి
మరియు బంధుమిత్రులు

పెద్దకర్మ : ఈ రోజు (22-3-2025) గుంటూరు జిల్లా, తుళ్ళూరు మండలము, తుళ్ళూరు గ్రామములో మా స్వగృహము నందు జరుగును. కావున తెలియపర్చడమైనది.

తెనాలి వార్తలు

◆ తెనాలి ◆ పొన్నూరు

రోడ్డు ప్రమాదంలో ముగ్గురికి తీవ్ర గాయాలు

పొన్నూరు టౌన్ (చేబ్రోలు) మార్చి 21 (ఆంధ్రజ్యోతి): రోడ్డు ప్రమాదంలో ముగ్గురికి తీవ్ర గాయాలు అయిన సంఘటన శుక్రవారం ఉదయం మండల పరిధిలోని నారాకోడూరు గ్రామంలో జరిగింది. స్థానికుల కథనం ప్రకారం నారాకోడూరు రైస్‌మిల్ వద్ద ఎదురెదురుగా వస్తున్న రెండు ద్విచక్ర వాహనాలు వేగంగా ఢీకొన్నాయి. ఈ ప్రమాదంలో వేజెండ్ల గ్రామానికి చెందిన షేక్ సుభాని, షేక్ రఫీలకు తీవ్ర గాయాలయ్యాయి. అలాగే ఎ.రాజా అనే వ్యక్తికి కూడా తీవ్ర గాయాలయ్యాయి. స్థానికులు క్షతగాత్రులను 108వాహనంలో గుంటూరు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. ప్రమాదంపై చేబ్రోలు పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.

సిబ్బంది సమయపాలన పాటించాలి: ఎంపీడీవో

కొల్లిపర, మార్చి 21 (ఆంధ్రజ్యోతి): సచివాలయంలో పనిచేస్తున్న సిబ్బంది సమయ పాలనను పాటించాలని ఎంపీడీవో విజయలక్ష్మి ఆదేశించారు. శుక్రవారం మండల పరిధిలోని మున్నంగి, వల్లభాపురం, కొల్లిపర సచివాలయాలను ఈవోపీఆర్‌డీ భార్గవ్‌తో కలిసి ఆమె తనిఖీ చేశారు. సచివాయంలోని రికార్డులను పరిశీలించి సిబ్బందికి తగిన సూచనలు, సలహాలు ఇచ్చారు. ఈ సందర్భంగా విజయలక్ష్మి మాట్లాడుతూ సచివాలయానికి వచ్చిన ప్రతి దరఖాస్తును పరిశీలించారన్నారు. సచివాలయం సిబ్బంది బాధ్యతగా పని చేయాలన్నారు. సచివాలయంలో ఏమైనా సమస్యలు ఉంటే అధికారుల దృష్టికి తీసుకురావాలన్నారు. కార్యక్రమంలో కార్యదర్శులు అలకనంద, మృత్యుంజయరావు తదితరులు పాల్గొన్నారు.

నిత్యావసరాల పంపిణీలో అవకతవకలు జరిగితే చర్యలు

● తహసీల్దార్ సిద్దార్థ

కొల్లిపర, మార్చి 21 (ఆంధ్రజ్యోతి): ప్రభుత్వం అందజేస్తున్న నిత్యావసర సరుకుల పంపిణీలో అవకతవకలు జరిగితే తగిన చర్యలు తీసుకోనున్నట్లు తహసీల్దార్ సిద్దార్థ అన్నారు. శుక్రవారం స్థానిక తహసీల్దార్ కార్యాలయంలో ఎండీయూ వాహనదారులతో ఆయన సమీక్ష నిర్వహించారు. నిత్యావసర సరుకుల పంపిణీపై తగిన సూచనలు, సలహాలు ఇచ్చారు. ఈ సందర్భంగా సిద్దార్థ మాట్లాడుతూ రేషన్‌కార్డు దారులకు ప్రతి ఒక్కరికీ నిత్యావసర సరుకులను తప్పని సరిగా పంపిణీ చేయాలన్నారు. రేషన్ కార్డు దారుల నుంచి ఎటువంటి సమస్యలు రాకుండా చూచుకోవాలన్నారు. అదే విధంగా రేషన్ డీలర్లు తగిన సమయంలో డీడీలు అందజేయాలన్నారు. ఏమైనా సమస్యలు ఉంటే తన దృష్టికి తీసుకువస్తే వాటిని పరిష్కరించనున్నట్లు తెలియజేశారు. సమావేశంలో ఆర్ఐ జాన్, ఏఎస్‌వో మనోహర్‌రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

23న కంటి వైద్య శిబిరం: వెంకయ్యనాయుడు

కొల్లిపర, మార్చి 21 (ఆంధ్రజ్యోతి): మండల కేంద్రం కొల్లిపర పాల ఉత్పత్తిదారుల కల్యాణ మండపంలో ఈ నెల 23వ తేదీన ఆదివారం ఉదయం 9గంటలకు ఫినిక్స్ ఫౌండేషన్, శంకర కంటి ఆసుపత్రి ఆధ్వర్యంలో కంటి వైద్య శిబిరాన్ని నిర్వహించనున్నట్లు జనసేన మండల అధ్యక్షుడు యర్రు వెంకయ్యనాయుడు తెలిపారు. శుక్రవారం మండల కేంద్రం కొల్లిపరలో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ కంటి వైద్య శిబిరాన్ని రాష్ట్ర పౌరసరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ ప్రారంభించనున్నట్లు తెలిపారు. మండలంలోని గ్రామాల ప్రజలు ఉచిత కంటి వైద్య శిబిరాన్ని సద్వినియోగించుకోవాలన్నారు. సమావేశంలో జనసేన నాయకులు భీమవరపు కిశోర్‌రెడ్డి, అడపా నారాయణరెడ్డి, కట్టా శ్రీహరిరెడ్డి, దంటూ వెంకటరెడ్డి, అద్దంకి వేణుగోపాల్, శివయ్య, బాజీ, తదితరులు పాల్గొన్నారు.

23న అంజుమన్ నూతన కమిటీ ప్రమాణ స్వీకారం

పొన్నూరు టౌన్, మార్చి 21: ముస్లింల సంక్షేమం కోసం అంజుమన్ కమిటీ నిరంతరం పాటు పడుతుందని కమిటీ నూతన అధ్యక్షుడు మగ్బుల్‌బేగ్ అన్నారు. శుక్రవారం పొన్నూరులో జరిగిన విలేకరుల సమావేశంలో కమిటీ నాయకులు మాట్లాడుతూ ఈ నెల 23న నూతన కమిటీ ప్రమాణ స్వీకారం జరుగనున్నట్లు చెప్పారు. కార్యక్రమానికి కేంద్ర మంత్రి పెమ్మసాని చంద్రశేఖర్, ఎమ్మెల్యేలు ధూళిపాళ్ల నరేంద్రకుమార్, మహ్మద్ నజీర్, తదితరులు హాజరు కానున్నట్లు చెప్పారు. కార్యక్రమంలో అంజుమన్ కమిటీ సభ్యులు, ముస్లిం మైనార్టీ నాయకులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

ప్లాస్టిక్ ఉత్పత్తులను వినియోగించొద్దు: మునిసిపల్ అసిస్టెంట్ కమిషనర్

తెనాలి, మారీసుపేట, మార్చి 21 (ఆంధ్రజ్యోతి): ప్లాస్టిక్ ఉత్పత్తుల వినియోగాన్ని నిషేధించామని మునిసిపల్ అసిస్టెంట్ కమిషనర్ లక్ష్మీపతిరావు అన్నారు. నాజరుపేట 10వ వార్డులో జరుగుతున్న పారిశుధ్య పనులను మునిసిపల్ అసిస్టెంట్ కమిషనర్ లక్ష్మీపతిరావు క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్లాస్టిక్ క్యారీ బ్యాగులు, గ్లాసులు, బాటిల్స్‌ను నిషేధించామన్నారు. క్యారీ బ్యాగులను వ్యాపారులు అమ్మకాలు జరిపినా వినియోగించిన మునిసిపల్ చట్టం ప్రకారం నేరమన్నారు. ఈ సందర్భంగా క్లాత్ సంచులను వినియోగిస్తున్న పలువురిని అభినందించారు. కార్యక్రమంలో మునిసిపల్, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

సదరం రీ వెరిఫికేషన్‌కు వంద మంది హాజరు

తెనాలి రూరల్, మార్చి 21 (ఆంధ్రజ్యోతి): పట్టణంలోని జిల్లా ప్రభుత్వ వైద్యశాల్లో వారంలో మూడు రోజులు నిర్వహిస్తున్న సదరం రీ వెరిఫికేషన్‌కు చివరిరోజు శుక్రవారం దాదాపుగా వందమంది హాజరయ్యారు. వారిని వివిధ విభాగాల వైద్యులు పరీక్షలు నిర్వహించి వైకల్యశాతాన్ని నమోదు చేసుకున్నారు. తిరిగి వచ్చేవారం బుధ, గురు, శుక్రవారాల్లో సదరం రీ వెరిఫికేషన్ శిబిరం నిర్వహించనున్నట్లు వైద్యశాల వర్గాలు తెలిపారు.

నత్తనడకన సబ్ జైలు నిర్మాణ పనులు

● నాలుగేళ్ల క్రితం ఒకసారి, ఏడాది క్రితం శంకుస్థాపనలు
● ప్రారంభించి రెండు నెలలైనా ఇంకా పునాది దశలోనే
● త్వరితగతిన పనులు పూర్తిచేస్తేనే ప్రయోజనం



కొనసాగుతున్న సబ్‌జైలు నిర్మాణ పనులు

తెనాలి క్రైం, మార్చి 21 (ఆంధ్రజ్యోతి: పట్టణంలో సబ్ జైలు నిర్మాణపు పనులు నత్తనడకన సాగుతున్నాయి. బ్రిటీష్ వాళ్ల వంద సంవత్సరాల క్రితం నిర్మించిన సబ్‌జైలు శిథిలావస్థకు చేరడంతో దాని స్థానంలో నూతన భవనాల నిర్మాణాలకు నాలుగు సంవత్సరాల క్రితం శంకుస్థాపన చేశారు. అనేక కారణాలతో నిర్మాణాలు ప్రారంభించకుండానే అది ఆగిపోయింది. ఏడాది క్రితం రూ.4కోట్ల వ్యయంతో తిరిగి సబ్‌జైలు నిర్మాణాలకు శంకుస్థాపన జరిగింది. అయితే రెండు నెలలు నుంచే ఈ పనులు ప్రారంభానికి నోచుకున్నాయి. ఇప్పటికి ఇంకా పునాది దశలోనే ఉన్నాయి. బ్రిటీషు వారు నిర్మించిన సబ్‌జైలు 38మంది ఖైదీలు ఉంచడానికి మాత్రమే వసతులు ఉన్నాయి. అది సెల్ టైపు నిర్మాణం ఖైదీలను తగిన వసతులు ఉండేవి కాదు. ప్రస్తుతం నిర్మాణంలో ఉన్న సబ్ జైలును బ్యారక్ విధానంలో ఆధునిక వసతులతో 100 మంది పైగా ఖైదీలు ఉంచడానికి వసతులు ఉంటాయి. సెక్యూరిటీ పరంగా కూడా డబుల్ గేటు సిస్టమ్‌ను ఏర్పాటు చేస్తున్నారు. ఖైదీల ఆరోగ్య పరీక్షలు నిర్వహించే వైద్య సిబ్బంది, సెక్యూరిటీ అధికారులు, సిబ్బందికి ఆధునిక వసతులతో కూడిన భవనాలు కూడా ఏర్పాటు కానున్నాయి. గతంలో ఇక్కడ ఉన్న 70-80 మంది ఖైదీలను రేపల్లె, బాపట్ల సబ్‌జైలుకి తరలించారు. దీంతో ఈ జైళ్లలో పరిమితికి మించి ఖైదీల ఒత్తిడి పెరిగింది. తెనాలి సబ్ జైలు నిర్మాణం పనులు వేగవంతం అయితే పూర్తిస్థాయి ప్రయోజనం ఉంటుంది. వంద మంది ఖైదీలు ఉంచగలిగిన ఆధునిక జైలు తెనాలిలో అందుబాటులోకి వస్తుంది.

ముఖ్యమంత్రి సహాయనిధి పేదలకు వరం

ఎమ్మెల్యే ధూళిపాళ్ల నరేంద్ర కుమార్



సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే నరేంద్ర కుమార్

పెదకాకాని, మార్చి 21 (ఆంధ్రజ్యోతి): ముఖ్యమంత్రి సహాయనిధి పేదలకు వరం అని పొన్నూరు ఎమ్మెల్యే ధూళిపాళ్ల నరేంద్ర కుమార్ తెలిపారు. శుక్రవారం గుంటూరులోని తన కార్యాలయం వద్ద ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులను లబ్ధిదారులకు పంపిణీ చేశారు. పెదకాకాని మండలం వెనిగండ్ల గ్రామానికి చెందిన షేక్ రేష్మకు రూ.1,78,000, షేక్ మున్నాకు 40,000, రాచమంతి పాములుకు 42,000, కంకిపాటి సోమేశ్వరరావుకు 50,900, రావి మోహన్‌బాబుకు 1,21,656, రామచంద్రపాలెంకు చెందిన మోపర్తి రంగారావుకు రూ.1,05,343, ఉప్పలపాడు గ్రామానికి చెందిన పెద్ది రమాదేవికి రూ.41,200, నంబూరు గ్రామానికి చెందిన మహమ్మద్ అబ్దుల్ సత్తార్‌కు రూ.55,065, నంబూరు యజరయ్యకు రూ.37,836 మొత్తం చెక్కులను నరేంద్ర కుమార్ అందజేశారు.

● పొన్నూరు టౌన్ (చేబ్రోలు): చేబ్రోలు మండలానికి చెందిన పలువురి లబ్ధిదారులకు శుక్రవారం సీఎం సహాయ నిధి చెక్కులను ఎమ్మెల్యే నరేంద్రకుమార్ అందజేశారు. శలపాడు గ్రామానికి చెందిన బెజ్జంకి బాల కామేశ్వరరావుకు రూ.15వేలు, గొడవర్రు గ్రామానికి చెందిన కాకాని స్వప్నకు రూ.30328, సుద్దపల్లి గ్రామానికి చెందిన వేముల వెంకట్రావుకు రూ.2,34,272, వేముల నాగమణికి 41,441, వేజెండ్ల గ్రామానికి చెందిన షేక్ యూసాబ్‌కు 45,492, నారాకోడూరు గ్రామానికి వెలగా శివశంకర్‌కు రూ.37,205, మంచాల గ్రామానికి చెందిన మైలా శ్రీలక్ష్మికి 36,843 నగదు చెక్కులను ఎమ్మెల్యే నరేంద్రకుమార్ అందజేశారు. కార్యక్రమంలో మండల టీడీపీ అధ్యక్షుడు మైలా వెంకట రామరాజు, కూటమి పార్టీల నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

వర్క్ ఫ్రమ్ హోం సర్వేను పూర్తిచేయండి: కమిషనర్ శేషన్న

తెనాలి, మారీసుపేట, మార్చి 21 (ఆంధ్రజ్యోతి): పట్టణంలో చేపట్టిన వర్క్ ఫ్రమ్ హోం సర్వేను పూర్తిచేయాలని మునిసిపల్ కమిషనర్ బండి శేషన్న సచివాలయ సిబ్బందికి సూచించారు. శుక్రవారం స్థానిక ఈటీ కాలనీలోని మూడో వార్డులో సచివాలయ సిబ్బంది నిర్వహిస్తున్న వర్క్ ఫ్రమ్ హోం సర్వేను మునిసిపల్ కమిషనర్ బండి శేషన్న ఆకస్మిక తనిఖీచేశారు. ఈ సందర్భంగా అయన సచివాలయంలోని సర్వే రికార్డులను పరిశీలించి సిబ్బందికి పలు సూచనలు చేశారు. కమిషనర్ శేషన్న మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాలమేరకు సర్వేను నిర్వహిస్తున్నామన్నారు. నిర్ణీత గడువులోపు పూర్తిచేసేలా సిబ్బందికి ఆదేశాలిచ్చామన్నారు.



పెదకాకాని తహసీల్దార్ కృష్ణకాంత్‌కు వినతి పత్రం అందజేస్తున్న సీపీఐ నాయకులు

పేదలకు 3 సెంట్లు ఇళ్ల స్థలం కేటాయించాలి

● పెదకాకానిలో సీపీఐ భారీ ర్యాలీ

పెదకాకాని, మార్చి 21 (ఆంధ్రజ్యోతి): పెదకాకాని మండలంలో ఉన్న అరు లైన పేద ప్రజలందరికీ మూడు సెంట్ల స్థలం ఇచ్చి, ఇంటి నిర్మాణానికి ఐదు లక్షల రూపాయలు ఇవ్వాలని డిమాండ్ చేస్తూ సీపీఐ పెదకాకాని మండల సమితి ఆధ్వర్యంలో పెదకాకాని సెంటర్ నుంచి తహసీల్దార్ కార్యాలయం వరకు శుక్రవారం ప్రదర్శన నిర్వహించి, ధర్నా చేశారు. అనంతరం తహసీల్దార్ కృష్ణకాంత్‌కు అర్జీలు సమర్పించినట్లు సీపీఐ జిల్లా కార్యదర్శి జంగాల అజయ్‌కుమార్ తెలిపారు. కార్యక్రమంలో పొన్నూరు నియోజకవర్గ సీపీఐ కార్యదర్శి పుప్పాల సత్యనారాయణ బుజ్జి, జిల్లా మహిళా సమాఖ్య కార్యదర్శి రెంటాల కుమారి, జిల్లా ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షుడు ఆకిటి అరుణ్ కుమార్, ఏఐవైఎఫ్ జిల్లా అధ్యక్షుడు జంగాల చైతన్య, అగ్రిగోల్డ్ బాధితుల సంఘం జిల్లా కార్యదర్శి కేతినేని అగస్టీన్, జిల్లా రైతు సంఘం అధ్యక్షుడు కొల్లి రంగారెడ్డి, పెదకాకాని గ్రామ సీపీఐ కార్యదర్శి పాటిబండ్ల దేవిద్రాజు, వెనిగండ్ల కార్యదర్శి బుల్ల బాబురావు, నంబూరు కార్యదర్శి కె.నాగిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ప్రకృతి వ్యవసాయ విధానం అవలంబించాలి: ఏడీఏ

పొన్నూరు టౌన్ (చేబ్రోలు), మార్చి 21 (ఆంధ్రజ్యోతి): ఆరోగ్యకరమైన పంటల దిగుబడులు సాధించడానికి రైతులు ప్రకృతి వ్యవసాయ విధానాలను అవలంబించాలని వ్యవసాయ శాఖ సబ్ డివిజన్ ఏడీఏ రామకోటేశ్వరి అన్నారు. శుక్రవారం ఖరీఫ్ కార్యాచరణ ప్రణాళికపై మండల స్థాయి అవగాహన సదస్సు చేబ్రోలులో జరిగింది. ఈ సందర్భంగా ఏడీఏ రామకోటేశ్వరి మాట్లాడుతూ ప్రకృతి విధానంలో పంటల సాగు చేయడం ద్వారా ఖర్చు తక్కువతో ఆరోగ్యకరమైన పంట దిగుబడులు పొందవచ్చని సూచించారు. కార్యక్రమంలో ఏపీఎం శ్రీలక్ష్మి, మండల సమాఖ్య అధ్యక్షురాలు, జిల్లా కార్యదర్శి మైలా గిరిజ, మండల టీడీపీ అధ్యక్షుడు మైలా వెంకట రామరాజు, ప్రకృతి వ్యవసాయ విభాగం సిబ్బంది వీరలక్ష్మి, శ్యాంబాబు, అభిలాష్, శ్యామల, ఆదూషా, తదితరులు పాల్గొన్నారు.

సంస్కృతాంధ్ర నాటక సాహిత్యంపై జాతీయ సదస్సు

పెదకాకాని, మార్చి 21 (ఆంధ్రజ్యోతి): ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయంలోని తెలుగు, ప్రాచ్యభాషా విభాగం సంస్కృతాంధ్ర నాటక సాహిత్యం అనే రెండు రోజుల యూజీసీ జాతీయ సదస్సు శుక్రవారం ప్రారంభమైంది. ఈ ప్రారంభ సదస్సుకు విభాగాధిపతి ఆచార్య ఎస్ .వెంకట కృష్ణారావు అధ్యక్షత వహించారు. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా వర్సిటీ ఇన్చార్జి రిజిస్ట్రార్ ఆచార్య జి.సింహాచలం పాల్గొన్నారు. కార్యక్రమంలో అజో విభో కందాళం ఫౌండేషన్ నిర్వాహకులు, ఆచార్య అప్పాజోస్యుల సత్యనారాయణ, విశిష్ట అతిథిగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర దూరదర్శన్ వార్తా విభాగాధిపతి డాక్టర్ జి.కొండలరావు, పూర్వ రెక్టార్ ఆచార్య పి.వరప్రసాదమూర్తి, ఆచార్య ఇ.మాధవి, అతిథి అధ్యాపకులు డాక్టర్ కే. బలరామ్, డాక్టర్ పి.వాసు, డాక్టర్ యస్వంత్, దూర విద్యా కేంద్ర పరీక్షల సమన్వయకర్త ఆచార్య డి రామచంద్రన్, టూరిజం శాఖాధిపతి ఆచార్య పి.పూర్ణచంద్రరావు, డాక్టర్ బాలమురళి అతిథులుగా పాల్గొన్నారు.

ఫైలేరియా కిట్లు పంపిణీ

తెనాలి, మారీసుపేట, మార్చి 21 (ఆంధ్రజ్యోతి): స్థానిక కొత్తపేటలోని పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో శుక్రవారం బోద వ్యాధిగ్రస్థులకు ఫైలేరియా కిట్లను అందజేశారు. కార్యక్రమంలో జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ కొర్రా విజయలక్ష్మి పాల్గొని బోదవ్యాధి సోకిన వారికి అనారోగ్య నివారణ, వైకల్య నివారణ కోసం కిట్లను 30మందికి అందించారు. అనంతరం పట్టణంలోని పలు ఆరోగ్య కేంద్రాలలో 252 కిట్లను పంపిణీ చేశారు. కార్యక్రమంలో జిల్లా మలేరియా అధికారి తలాటం మురళీకృష్ణ సుబ్బరాయణం, నందులపేట యూపీఎచ్‌సీ వైద్యాధికారి డాక్టర్ వేముల ప్రియాంక, ఆరోగ్య విస్తరణాధికారి అందె బాలచంద్రమౌళి, మలేరియా సబ్ యూనిట్ అధికారులు గణేష్, పున్నారెడ్డి, ఉమాకాంత్, ఫైలేరియా, మలేరియా సిబ్బంది, ఆశా కార్యకర్తలు, ఆరోగ్య సిబ్బంది పాల్గొన్నారు.

ఫ్రైడే డ్రైడేపై అవగాహన

తెనాలి, మారీసుపేట, మార్చి 21 (ఆంధ్రజ్యోతి): స్థానిక నందులపేట నరేంద్రదేవ్ కాలనీలో శుక్రవారం ఫ్రైడే డ్రైడేపై అవగాహన కార్యక్రమం జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ విజయలక్ష్మి, జిల్లా మలేరియా అధికారి తలాటం మురళీకృష్ణ సుబ్బరాయణంతో కలసి నిర్వహించారు. అనంతరం పట్టణంలో ఫ్రైడే డ్రైడేపై అవగాహన ర్యాలీని అధికారులతో కలసి నిర్వహించారు. కార్యక్రమంలో మలేరియా అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.



మంత్రి మనోహర్ సమక్షంలో
వైసీపీని వీడి జనసేనలో చేరిన ఎంపీటీసీలు, నాయకులు

మంత్రి మనోహర్ సమక్షంలో...

జనసేనలో చేరిన ఆరుగురు వైసీపీ ఎంపీటీసీలు

తెనాలి రూరల్, మార్చి 21 (ఆంధ్రజ్యోతి): తెనాలి జనసేన పార్టీ కార్యాలయంలో కాకినాడ రూరల్ గ్రామాలకు చెందిన ఆరుగురు వైసీపీ ఎంపీటీసీలు, పలువురు నాయకులు మంత్రి మనోహర్ సమక్షంలో శుక్రవారం జనసేనలో చేరారు. ఈ సందర్భంగా రాష్ట్ర పౌరసరఫరాలశాఖ మంత్రి జనసేన పీఏసీ ఛైర్మన్ నాదెండ్ల మనోహర్ మాట్లాడుతూ రాష్ట్రాభివృద్ధికి ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్‌కల్యాణ్‌లు, నరేంద్రమోదీ సహకారంతో నిరంతరం శ్రమిస్తున్నారని ఆ నాయకత్వాన్ని బలపరుస్తూ ముందుకు సాగాలన్నారు. పార్టీలో చేరిన వారిలో గంగనపల్లి ఎంపీటీసీ వాసంశెట్టి సత్యవతి, సర్పవరం ఎంపీటీసీ గుత్తుల శ్రీను, రేవూరు ఎంపీటీసీ మామిడాల నాగచక్రం, తిమ్మాపురం ఎంపీటీసీ బందెలి వీరేష (వైస్ ఎంపీపీ), మరో ఇరువురు ఎంపీటీసీలు కేత సూర్యచంద్ర, గుత్తుల సత్తిబాబు ఉన్నారు. వారికి మంత్రి మనోహర్ పార్టీ కండువాలు కప్పి ఆహ్వానించారు.

అక్కపై దాడి కేసులో తమ్ముళ్ల అరెస్టు

తెనాలి, మారీసుపేట, మార్చి 21 (ఆంధ్రజ్యోతి): ఆస్తి విషయంలో అక్కపై దాడి చేసి గాయపర్చిన కేసులో ఇద్దరు తమ్ముళ్లను అరెస్టు చేసినట్లు టూ టౌన్ పోలీసులు తెలిపారు. పోలీసుల తెలిపిన వివరాల మేరకు స్థానిక నందులపేటకు చెందిన షేక్ ఖాజావలికి ఇద్దరు కుమారులు షేక్ జానీ, మీరావలి, ఒక కుమార్తె ఫరిదా ఉన్నారు. అయితే ఖాజావలి అనారోగ్య సమస్యలతో మరణించేటపుడు తన ఇంటిని కుమార్తె పేరున రాసి ఇచ్చాడు. ఆ ఇంటి విషయంలో అక్క తమ్ముళ్ల మధ్య వివాదం చోటుచేసుకుంది. ఈ నెల 13వ తేదీన ఇద్దరు సోదరులు జానీ, మీరావలిలు అక్క ఫరీదాతో ఇంటి విషయంలో గొడవపడి ఆమెపై దాడిచేసి గాయపర్చారు. బాధితురాలి పిర్యాదు మేరకు కేసు నమోదు చేశారు. ఈ క్రమంలో శుక్రవారం నిందితులు జానీ, మీరావలిని అదుపులోకి తీసుకొని రిమాండ్ చేసినట్లు పోలీసులు తెలిపారు.

కృపాచారికి పరిశోధక గురు పురస్కారం



కృపాచారిని సన్మానిస్తున్న ఆచార్య ఇనాక్

తెనాలి అర్బన్, మార్చి 21 (ఆంధ్రజ్యోతి): దళిత సార్వత్రిక విశ్వ విద్యాలయం ఉపకులపతిగా సేవలు అందించిన గుజ్జర్లమూడి కృపాచారికి పరిశోధక గురు పురస్కారం ప్రదానం చేశారు. ఈ పురస్కారాన్ని శ్రీవెంకటేశ్వర విశ్వ విద్యాలయ ఉప కులపతి ఆచార్య కొలకలూరి ఇనాక్ ఆయనకు ప్రకటించారు. ఈ పురస్కారాన్ని హైదరాబాద్‌లో జరిగిన పురస్కార ప్రదానోత్సవ సభలో పాల్గొని అందుకోలేకపోయారు. దీంతో తెనాలి వచ్చిన పద్మశ్రీ ఇనాక్ శుక్రవారం పురస్కారంతో కృపాచారిని సత్కరించారు. విశ్వ విద్యాలయాలకు 45 పాఠ్య గ్రంథాలు అందించడం, విద్యారంగ పరీక్షలకు పరీక్షకులుగా వ్యవహరించడం, 150 మంది పరిశోధనలకు మార్గదర్శకం ఇవ్వడం అభినందనీయమన్నారు.

విలువైన మానవ వనరులతో దేశాభివృద్ధి

● వర్సిటీ ఇన్చార్జి వీసీ ఆచార్య గంగాధరరావు

పెదకాకాని, మార్చి 21 (ఆంధ్రజ్యోతి): విలువైన, సమర్థవంతమైన మానవ వనరుల వినియోగంతోనే దేశాభివృద్ధి సాధ్యపడుతుందని ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయ ఇన్చార్జి వీసీ ఆచార్య కె. గంగాధరరావు పేర్కొన్నారు. విశ్వవిద్యాలయంలోని ఎంబీఏ మానవ వనరుల విభాగం ఆధ్వర్యంలో ఇండియా 2047, హ్యూమన్ క్యాపిటల్ ఫర్ డెవలప్డ్ ఇండియా అనే రెండు రోజుల యూజీసీ జాతీయ సదస్సు శుక్రవారం ప్రారంభమైంది. ప్రారంభ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పాల్గొన్న వీసీ గంగాధరరావు జ్యోతి వెలిగించి సదస్సును ప్రారంభించారు. సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం వికసిత్ భారత్ 2047 లక్ష్యాలకు అనుగుణంగా దేశం అభివృద్ధి చెందుతుందని అన్నారు. అలాగే రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు విజన్ స్వర్ణాంధ్ర 2047 అనే లక్ష్యాలతో రాష్ట్రాన్ని అభివృద్ధి చెందిన రాష్ట్రంగా రూపాంతరం చెందించుటకు అహర్నిశలు కృషి చేస్తున్నట్లు పేర్కొన్నారు. ఎన్ఐపీఎం గోదావరి చాప్టర్ ఛైర్‌పర్సన్ డాక్టర్ వై.నాగేంద్ర కుమార్, ఫార్మసీ కంపెనీ చీఫ్ జనరల్ మేనేజర్ డాక్టర్ సాంబశివరావు, డాక్టర్ మధుబాబు, ఇండియా ఎక్స్ వన్ సర్వీసెస్ ప్రైవేట్ లిమిటెడ్ సీఈవో సాయి సంపత్ తదితరులు ప్రసంగించారు. కార్యక్రమంలో ఇన్చార్జి రెక్టర్ ఆచార్య కే.రత్న షీలామణి, ఆర్ట్స్ కళాశాల ప్రిన్సిపాల్ ఆచార్య యం.సురేష్ కుమార్, ఉస్మానియా యూనివర్సిటీ మేనేజ్‌మెంట్ సీనియర్ ప్రొఫెసర్ సూర్యనారాయణ, హెచ్ఆర్ఎం విభాగం అధ్యాపకులు ఆచార్య వి.తులసీదాస్, డాక్టర్ రమా సత్యనారాయణ, డాక్టర్ నాగనిర్మల, డాక్టర్ వేణుగోపాల్, డాక్టర్ మధుబాబు, పరిశోధకులు పాల్గొన్నారు.

ఆంధ్రజ్యోతి
దినపత్రికలో అన్ని రకముల ప్రకటనలు (అడ్వర్టైజ్‌మెంట్స్) కొరకు
సంప్రదించండి 99854 11227 99854 02292



బాలికలకు సైకిళ్లు పంపిణీ చేస్తున్న ఎస్‌బీఐ జీఎం శైలేష్‌కుమార్

సామాజిక సేవలోనూ ముందుంటాం

● ఎస్‌బీఐ జీఎం శైలేష్‌కుమార్

తెనాలి అర్బన్, మార్చి 21 (ఆంధ్రజ్యోతి): బ్యాంకింగ్ కార్యకలాపాలతో పాటు సామాజిక సేవలో కూడా ఎస్‌బీఐ ముందుంటుందని ఆ బ్యాంకు జనరల్ మేనేజర్ శైలేష్‌కుమార్ పేర్కొన్నారు. కొత్తపేటలోని బాలికల ఉన్నత పాఠశాలలో రూ.5లక్షలు విలువైన కంప్యూటర్లు, ప్రింటర్లు, టేబుళ్లు, కుర్చీలు, బీరువాలు శుక్రవారం ఉపాధ్యాయులకు అందజేశారు. కేంద్రీయ విద్యాలయం, అంగలకుదురు హైస్కూల్, మునిసిపల్ బాలుర ఉన్నత పాఠశాలలో చదువుతున్న 10మంది బాలికలకు సైకిళ్లు అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, విద్యార్థులు క్రమశిక్షణతో చదువుకుని ఉన్నత స్థానం చేరుకుని, పది మందికి సాయం అందించే స్థితికి రావాలన్నారు. ఎస్‌బీఐ ఖాతాదారులు 50కోట్ల మంది అయ్యారని, ప్రతి ఏటా ఎస్‌బీఐ అన్ని శాఖల్లో సమాజానికి ఉపయోగపడే పలు కార్యకలాపాలు నిర్వహిస్తుందన్నారు. రీజనల్ మేనేజర్ జగదీష్‌కుమార్, తిరుమలరావు, వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.



బహూకరించిన చర్నాకోలతో ఆలపాటి రాజేంద్రప్రసాద్

ఆలపాటికి 42 ఏళ్లనాటి చర్నాకోల బహూకరణ

తెనాలి రూరల్, మార్చి 21 (ఆంధ్రజ్యోతి): ఈ నెల 29 నుంచి తెనాలి వ్యవసాయ మార్కెట్లో జరగనున్న ఎడ్ల బలప్రదర్శన పోటీలకు జరుగుతున్న ఏర్పాట్ల పనులు పర్యవేక్షించేందుకు వచ్చిన ఎమ్మెల్సీ ఆలపాటి రాజేంద్రప్రసాద్‌కు ఆ పార్టీ నాయకులు 1983 నాటి చర్నాకోలను బహుమతిగా అందించారు. శుక్రవారం మార్కెట్ యార్డు ప్రాంగణంలో యడ్లపాడు గ్రామానికి చెందిన టీడీపీ నాయకుడు ఆలపాటి నారాయణ చౌదరి 42 సంవత్సరాల నాటి చర్నాకోలను ఆలపాటి రాజేంద్రప్రసాద్‌కు అందజేశారు.

ఇఫ్తార్‌లో పాల్గొన్న ఆలపాటి

తెనాలి రూరల్, మార్చి 21 (ఆంధ్రజ్యోతి): పవిత్ర రంజాన్‌మాసంలో ఉపవాసదీక్షల్లో ఉన్న ముస్లింకు ఇఫ్తార్ అందించడం ఆనందంగా ఉందని ఎమ్మెల్సీ ఆలపాటి రాజేంద్రప్రసాద్ అన్నారు. శుక్రవారం పట్టణంలోని నందులపేట తెలుగు యువత కార్యాలయం వద్ద కొల్లూరు శ్రీధర్, పాలడుగు ప్రణీత్ మిత్రబృందాల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఇఫ్తార్‌కు ఎమ్మెల్సీ ఆలపాటి రాజేంద్రప్రసాద్ ముఖ్య అతిథిగా హాజరై ముస్లింలకు వడ్డించారు. విందును ఏర్పాట్లు చేసిన పార్టీ నాయకులు కొల్లూరు శ్రీధర్, పాలడుగు ప్రణీత్ వారి మిత్రబృందాన్ని ఆలపాటి అభినందించారు. కార్యక్రమంలో గవిని దినేష్, కొసరాజు సన్నీ, రావి కార్తీక్, గోపి, అన్వేష్, షేక్ భారీ, రెహమాన్, బాపు, రవి, షేక్ బాజీ పలువురు ముస్లిం మైనార్టీ నాయకులు, కూటమి శ్రేణులు తదితరులు పాల్గొన్నారు.

మాజీ ఎమ్మెల్యే చిట్టినేనికి ఘన నివాళి



చిట్టినేని వెంకట్రావు స్మృతి వనం వద్ద నివాళులు అర్పిస్తున్న అభిమానులు

పొన్నూరు టౌన్, మార్చి 21 (ఆంధ్రజ్యోతి): పొన్నూరు మాజీ ఎమ్మెల్యే చిట్టినేని వెంకట్రావు చెరగని ముద్ర వేశారని కాంగ్రెస్ ఇన్‌చార్జి జక్కా రవీంద్ర నాథ్ అన్నారు. శుక్రవారం మాజీ ఎమ్మెల్యే చిట్టినేని వెంకట్రావు 24వ వర్ధంతి కార్యక్రమాలు నిడుబ్రోలులో జరిగాయి. చిట్టినేని స్మృతి వనం వద్ద నాయకులు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అలాగే పార్కులో చిట్టినేని విగ్రహానికి నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా పలువురు నాయకులు మాట్లాడుతూ ఎమ్మెల్యేగా చిట్టినేని వెంకట్రావు పొన్నూరు అభివృద్ధికి చేసిన కృషిని గుర్తు చేసుకున్నారు. అనంతరం నిడుబ్రోలు ప్రభుత్వ ఆసుపత్రి, షాలోమ్ ఆశ్రమం, అమ్మా సేవా నిలయాలలో పండ్లు పంపిణీ చేశారు.

కార్యక్రమంలో చిట్టినేని అభిమానులు, ఆకుల శివయ్య, ఆలపాటి దేవేంద్ర నాథ్, ఆకుల వెంకటేశ్వరరావు, యామిని శ్రీహరి, దిలీప్, నూతలపాటి శ్రీను, అమేష్, ఊక శ్రీను, బుడ్డయ్య, నాగేశ్వరరావు, బొందలపాటి శ్రీను, యరసాని మునలయ్య, కొసరాజు దేవేంద్ర, తదితరులు పాల్గొన్నారు.

స్వచ్ఛ గ్రామాలుగా తీర్చిదిద్దడమే లక్ష్యం

● డీఎల్‌పీవో స్వరూపారాణి

తెనాలి రూరల్, మార్చి 21 (ఆంధ్రజ్యోతి): ప్రతి గ్రామాన్ని స్వచ్ఛ గ్రామాలుగా తీర్చిదిద్దడమే లక్ష్యంగా పెట్టుకుని పంచాయతీ ఉద్యోగులు, సిబ్బంది కలిసికట్టుగా పనిచేద్దామని డీఎల్‌పీవో స్వరూపారాణి అన్నారు. శుక్రవారం మండలంలోని అంగలకుదురులో ఘన వ్యర్థాల నిర్వహణపై ఎస్‌డబ్ల్యూపీసీ షెడ్ వద్ద కఠెవరం, నందివెలుగు, సంగంజాగర్లమూడి, సోమసుందరపాలెం, తేలప్రోలు, బుర్రిపాలెం, ఎరుకలపూడి, కంచర్లపాలెం, కొలకలూరు గ్రామాల వారికి ఘనవ్యర్థాల నిర్వహణపై ఒక్కరోజు శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా డీఎల్‌పీవో స్వరూపారాణి మాట్లాడుతూ ప్రభుత్వం ప్రతి గ్రామాన్ని స్వచ్ఛ గ్రామంగా తీర్చిదిద్దాలన్న సంకల్పంతో పనిచేస్తుందన్నారు. అందుకు అనుగుణంగా ప్రతి గ్రామంలో పంచాయతీ అధికారులు సిబ్బంది గ్రామస్థులకు అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలన్నారు. ఈవోపీఆర్డీ వైవీడీ ప్రసాద్ మాట్లాడుతూ గ్రామాల్లో మూడు బుట్టల విధానాన్ని పక్కాగా అమలు చేసేలా ప్రణాళికతో ముందుకు సాగాలన్నారు. వచ్చిన వ్యర్థాలను గ్రామంలోని చెత్త నుంచి సంపద సృష్టి కేంద్రాలకు తరలించి కంపోస్ట్ ఎరువు తయారు చేసేలా బాధ్యతగా మెలగాలన్నారు. కంపోస్టు తయారీపై ప్రతి ఒక్కరికీ ఒక్క రోజు శిక్షణతో అవగాహన కల్పించడం జరిగిందని దీనిని ప్రతి గ్రామంలో అమలు చేయాలని సూచించారు. ఎంపీవో దానయ్య పర్యవేక్షణలో జరిగిన కార్యక్రమంలో ఆయా గ్రామ పంచాయతీల కార్యదర్శులు, గ్రీన్ అంబాసిడర్‌లు, ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

బహిరంగ ప్రకటన

నా క్లయింటు, గుంటూరు జిల్లా, తెనాలి పట్టణం, ఇస్లాంపేట, హిందూ ముస్లిం రోడ్డు కాపురస్తుడు జల్లూరి బాబూరావు గారి కుమారుడు జల్లూరి శ్రీనివాస గుప్తా గారి వలన సంజాయిషీ పొంది తెలియజేయునది ఏమనగా ఈ దిగువ షెడ్యూల్ దాఖలా ఆస్తిని నా క్లయింటు గుంటూరు జిల్లా, తెనాలి పట్టణం, సాలిపేట నివాసి లేటు చక్కా భాస్కరరావు గారికి చట్టబద్ధ వారసులైన 1) చక్కా జగదీశ్వరీదేవి వైఫ్ ఆఫ్ భాస్కరరావు 2) చక్కా బాలనాగవీరపావని సౌమ్య డాటర్ ఆఫ్ భాస్కరరావు 3) చక్కా బాలనాగవెంకట సూర్యబ్రహ్మం సన్ ఆఫ్ భాస్కరరావు గార్ల వద్ద నుండి క్రయము ఖరారు చేసుకుని అందులకు గాను దీ.26-12-2024వ తేదీన నా క్లయింటు పేర ఒక విక్రయ ఖరారు అగ్రిమెంటును పై తెలిపిన 1) చక్కా జగదీశ్వరిదేవి వైఫ్ ఆఫ్ భాస్కరరావు 2) చక్కా బాలనాగవీరపావని సౌమ్య డాటర్ ఆఫ్ భాస్కరరావు 3) చక్కా బాలనాగవెంకట సూర్యబ్రహ్మం గార్ల వద్ద నుండి పొందియున్నారు. సదరు ఆస్తిని గురించి ఎవరికైనా ఎటువంటి అభ్యంతరములు గాని, ఆటంకములు గాని, లావాదేవీలు గాని ఉన్న యెడల ఈ ప్రకటన వెలువడిన ఏడు రోజుల లోపు ఈ క్రింది అడ్రసు వారికి తెలియజేయవలసినదిగా కోరడమైనది. ఆస్తి షెడ్యూలు: గుంటూరు డి., తెనాలి సబ్ డి., యిలాకా, తెనాలి మున్సిపల్ టౌన్ సర్వే దాఖలా 7వ వార్డు, 5వ బ్లాకు, టీయస్.నెం.179/2కు య.0-53సెంట్లు మింజుమలె విక్రయాస్తికి హద్దులు. తూర్పు : మునగాల వెంకటసుబ్బయ్య గారి గోడ హద్దు అ.50-0లు, దక్షిణం : ఇందలి ప్రహరీ గోడ వెంబడి అన్నం రత్తయ్య వగైరాల స్థలం హద్దు అ.30-0లు, పడమర : ఈ విక్రయాస్తి ప్రహరీ వెలుపల వాస్తు రీత్యా అనుకూలముగా ఛేద్యమ్మీన మేము వదలిన ముక్కోణాకారముగా వున్న మా ఖాళా స్వంత స్థలం వెంబడి గాజుల ఉషాకుమారి గారి ఆస్తి హద్దు అ.59-0లు, ఉత్తరం : మునిసిపల్ బజారు హద్దు అ.32.0లు, సదరు నాలుగు హద్దుల మధ్యనుండు చ.గ.187-6-72లు అనగా చ.మీ.157-19లు విశాల స్థలము అందలి బిల్డింగ్.

అన్నం పెన్నారావు, బి.ఎ. బి.ఎల్
న్యాయవాది, తెనాలి, సెల్ : 93911 10646